Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 88 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం 29-3-2025 పేజీలు : 12 వెల : 2/-

## మయన్మార్, థాయిలాండ్‌లలో

# భూప్రళయం

**-7.7 తీవ్రతతో ప్రళయం సృష్టించిన భూకంపాలు**
**-మయన్మార్‌లో 186 మంది మృతి, 800 మందికిగాయాలు**
**-నేపిడాలో కుప్పకూలిన 1000 పడకల ఆస్పత్రి థాయిలాండ్‌లో ముగ్గురు మృతి,**
**-బ్యాంకాక్‌లో ఒకే భవనం కింద 90 మంది**
**-కొనసాగుతున్న సహాయక చర్యలు**
**- అంతర్జాతీయసాయం కోరిన మయన్మార్ సైనిక ప్రభుత్వం**
**-మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం**
**ప్రాచీన-కట్టడాలు నేలమట్టం, రహదారులు ధ్వంసం**



మయన్మార్, థాయిలాండ్ దేశాలు శుక్రవారం భారీ భూకంపం తాకిడికి విలవిలలాడాయి. రిక్టర్ స్కేల్‌పై భూకంపం తీవ్రత 7.7గా నమోదైంది. భూకంపం ధాటికి మయన్మార్‌లో 167 మంది మరణించారు. 300 మందికిపైగా గాయపడ్డారు. భారీ భవనాలు నేలమట్టం కాగా, శిథిలాల కింద వందలాది మంది చిక్కుకున్నట్లు వార్త కథనాలు వెలువడతున్నాయి. జనం వీధుల్లో, రోడ్లపైనే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఒక ఎత్తైన భవనం కుప్పకూలినప్పుడు కనీసం ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందగా, 90 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు ఆ దేశ ప్రభుత్వం ప్రకటించింది. సహాయక సిబ్బంది ఇప్పటి వరకు ఏడుగురిని కాపాడారు. మయన్మార్‌లోనే నిమిషాల వ్యవధిలో ఆరు భూకంపాలు సంభవించాయి. ఈ భూకంపం ప్రభావంతో భారత్, చైనా, వియత్నాం, బంగ్లాదేశ్‌లలో కూడా భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అయితే ఆయా దేశాల్లో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4వరకు పరిమితం కావడంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. మయన్మార్ రాజధాని నేపిడా, మాండలే సహా ఆరు ప్రాంతాలు, రాష్ట్రాల్లో ఎమర్జన్సీ ప్రకటించారు. భూప్రకంపల ప్రభావంతో రెండవ పెద్ద నగరం మాండలేలో ఐకానిక్ వంతెన కుప్ప కూలిపోయింది. నగరంలో భూప్రకంపన తీవ్రత 6.4గా నమోదైంది. దేశంలో పలు చోట్ల ఎత్తైన ప్రార్థనా మందిరాలు, గోపురాలు కూలిపోయాయి. భూకంపం నేపథ్యంలో మయన్మార్ సైనిక ప్రభుత్వం అంతర్జాతీయ సాయం కోరింది. మానవతా దృక్పథంతో సాయం అందజేయాలని ప్రపంచ దేశాలకు ప్రభుత్వం విజప్తి చేసింది. అయితే, దేశం సుదీర్ఘ కాలంగా రక్తసిక్తమైన అంతర్యుద్ధంలో నిమగ్నమైన నేపథ్యంలో పలు ప్రాంతాలకు ఏవిధంగా సాయం అందుతుందో స్పష్టంగా తెలియరావడం లేదు. భూకంపం ప్రధాన కేంద్రం వాయవ్య నగరం సగాయింగ్‌లో 10 నుంచి 30 కిమీ లోతులో ఉన్నట్లు యుఎస్‌జిఎస్ తెలియజేసింది. రాజధాని నేపితాలో ఒక ఆసుపత్రి 20 మరణాలను ధ్రువీకరించింది. మరోవైపు ఇదే నగరంలో 1000 పడకలున్న ఆస్పత్రి కూడా కూలిపోయింది. దీంతో పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇక్కడ భారీ ఎత్తున మరణాలు సంభవించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. నేపితాలోని ప్రధాన రహదారుపై భారీగా చీలకలు ఏర్పడ్డాయి. మాండలే, సగాయింగ్‌లను, దక్షిణ షన్ రాష్ట్రాన్ని చేరుకోవడానికి ప్రయత్నిస్తున్న తమ బృందాలకు విద్యుత్ సరఫరా అంతరాయం సవాల్‌గా పరిణమించిందని రెడ్ క్రాస్ వెల్లడించింది.'ప్రాథమిక సమాచారం ప్రకారం భూకంపం వల్ల గణనీయ స్థాయిలో నష్టం సంభవించింది' అని రెడ్ క్రాస్ తెలియజేసింది. 'మానవతావాద సాయం

మిగతా 2లో



# రేషన్ షాపుల్లో ఉప్పు పప్పులు

**-త్వరలో పంపిణీకి ఏర్పాటు**
**-90లక్షలరేషన్‌కార్డులు**
**-కుటుంబాలకు మూడురంగుల కార్డులు ఎపిఎల్ వారికి గ్రీన్‌కార్డులు**
**-పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి**

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా ఉగాది పండుగ నుంచి రేషన్‌కార్డులు కలిగిన పేదలందరికీ సన్నబియ్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈనెల 30వ తేదీ ఉగాది పండుగ రోజునన హుజూర్‌నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హుజూర్‌నగర్‌లో పేదలకు సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తారని వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలో పౌరసరఫరాల శాఖ స్పెషల్ కమిషనర్ డిఎస్ చౌహాన్ తో కలిసి మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం 90 లక్షల రేషన్ కార్డులు, 2.85 కోట్ల మంది లబ్దిదారులు ఉన్నారని, వీరి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10,665 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నాయని చెప్పారు. త్వరలోనే సన్నబియ్యంతో పాటు పప్పు, ఉప్పు లాంటి ఇతర నిత్యవసర వస్తువులు కూడా అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రేషన్ షాపుల్లో పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న దొడ్డు బియ్యం వినియోగించకపోవడం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది, అక్రమ వ్యాపారానికి పునాది అవుతుంది, డీలర్ల నుంచి బ్లాక్‌లో అక్కడక్కడా అమ్ముకుంటున్న ఉదంతాలు తమ దృష్టికి వచ్చాయని

మిగతా 2లో

# బిఏసి మీట్ నుంచి రాజ్యసభ ఛైర్మన్ వాకౌట్



'ఔచిత్యం కొరవడిన' కారణంగా శుక్రవారం రాజ్యసభ ఛైర్మన్ జగ్దీప్ ధన్‌ఖడ్ సభా కార్యక్రమాల సలహా కమిటీ (బిఎసి) సమావేశంలో నుంచి వాకౌట్ చేసినట్లు సభ వర్గాలు వెల్లడించాయి. అయితే, 'డూప్లికేట్' వోటర్ ఐడి (ఎపిక్) సంఖ్యలు, పార్లమెంటరీ కమిటీల పరిశీలనకు బిల్లులు పంపడం సమస్యలపై చర్చ జరపాలన్న డిమాండ్‌పూ అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర విభేదాలు ఉన్నందున ఛైర్మన్ వాకౌట్ చేశారని ప్రతికూల పార్టీ ప్రతినిధి ఒకరు తెలిపారు. సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి) నేత రామ్‌జీ లాల్ సుమన్ చేసిన వ్యాఖ్యలపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య ఎగువ సభలో తీవ్ర స్థాయిలో వాగ్వాదాలు చోటు చేసుకున్న రోజు బిఎసి సమావేశం ఏర్పాటు చేశారు.రామ్‌జీ లాల్ సుమన్ ఇటీవల రాజ్యసభలో మాట్లాడుతూ, సంగను ఒక 'దేశద్రోహి'గా అభివర్ణించారు. ఇందుకు నిరసనగా కర్ణీ సేన కార్యకర్తలు బుధవారం ఆగ్రాలో సుమన్ నివాసంలో విధ్వంసం సృష్టించారు.

# బెట్టింగ్ యాప్స్‌పై యుద్ధం.. సజ్జనార్‌కు కీలక బాధ్యతలు?



హైదరాబాద్: బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కొందరు సెలబ్రిటీలను పోలీసులు విచారించారు. అయితే ఇలా చేయడం ద్వారా బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిర్మూలించ లేమని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్)ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఈ క్రమంలో ఆర్టిసి ఎండి సజ్జనార్‌కు కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే టాక్ వినిపిస్తోంది.బుధవారం సిట్ గురించి అసెంబ్లీలో ప్రకటన చేసే ముందు సిఎం ఓ సమావేశం నిర్వహించారు. శాసనసభలోని ఆయన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిజిపి జితేందర్, డిజి శివధర్ రెడ్డి, హైదరాబాద్ కమీషనర్ సివి ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్‌తో పాటు సజ్జనార్ కూడా పాల్గొన్నారు.



# థాయిలాండ్, శ్రీలంక వెళ్లనున్న ప్రధాని మోడీ

భారత్ కొత్తగా ప్రకటించిన 'మహాసాగర్ విధానం' కింద ప్రాంతీయ సహకారం పెంపుదల, సుస్థిర, సౌభాగ్య ఇండో పసిఫిక్ ప్రాంతం లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ వచ్చే వారం అంటే ఏప్రిల్ 3 నుంచి 6 వరకు థాయిలాండ్, శ్రీలంక దేశాల్లో పర్యటించనున్నారు. పర్యటన మొదటి ఘట్టలో ప్రధాని మోడీ థాయిలాండ్ ఆతిథ్యం వహిస్తున్న ఆరవ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఏప్రిల్ 3, 4 తేదీల్లో బ్యాంకాక్‌ను సందర్శిస్తారని, అది థాయిలాండ్‌కు ప్రధాని మూడవ పర్యటన అని విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఇఎ)శుక్రవారం వెల్లడించింది. ప్రధాని మోడీ థాయిలాండ్ నుంచి శ్రీలంక అగ్ర నాయకత్వంతో చర్చల నిమిత్తం మూడు రోజుల పర్యటనపై ఆ దేశానికి వెళతారు.

# వానాకాలం పంటలకు అందుబాటులో విత్తనాలు

వానాకాలం -2025 పంటకాలానికి రైతాంగానికి కావల్సిన విత్తనాలు అందుబాటులో ఉంచే విధంగా కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని వ్యవసాయశాఖ మంత్రి తు మ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వానాకాలం పంటలకు విత్తనాల అవసరం, లభ్యత, వాటి సరఫరాపై రాష్ట్రస్థాయి వ్యవసాయాధికారులు, విత్తన కం పెనీల ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. విత్తనోత్పత్తి రైతుల ప్రయోజనాలు కాపాడేవిధంగా అధికారులు చ ర్య లు తీసుకోవాలని సూచించారు. అన్ని పంటల విత్తనాలను ముందస్తుగానే రైతులకు అందుబాటులో

2





# ఇందిరమ్మ ఇళ్ల వేగం పెరగాలి

**బేస్‌మెంట్ పూర్తయిన ఇళ్లకుతక్షణమే చెల్లింపులు చేయాలి**
**ఇళ్ల స్థలాలు లేని వారికి డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి**
**ఏ గ్రామంలోనూ తాగునీటిసమస్య రానీయొద్దు**
**జూన్ చివరినాటికి వరంగల్‌సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌పనులు పూర్తికావాలి**
**రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

మిగతా 2లో

# 400 ఎకరాల భూమిని అమ్మడాన్ని వ్యతిరేకిస్తున్నా:



కంచే-గచ్చిబౌలిలో 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్మేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీనిని తాను వ్యతిరేకిస్తున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన నిరసనను వ్యక్తం చేశారు. ఈ భూమిని అమ్మడం ద్వారా పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటనను కేటీఆర్ తప్పుబట్టారు. ఆ భూమిలో ఎటువంటి జంతువులు లేవని సీఎం చేసిన ప్రకటన వాస్తవం కాదని ఆయన అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయూ) ప్రాంగణంలో 700లకు పైగా పుష్ప వృక్ష జాతులు, అనేక రకాల ప్రాణులు, సరీసృపాలు, ఇంకా 200లకు పైగా పక్షి జాతులు నివసిస్తున్నాయన్నారు.

సత్యమేవ జయతే



# మయన్మార్, థాయిలాండ్‌లలో భూప్రళయం

అవసరాలపై సమాచారం ఇంకా సమీకరిస్తున్నాం' అని సంస్థ తెలిపింది. బ్యాంకాక్‌లో కుప్పకూలిన భవనం ప్రదేశం నుంచి శిథిలాలు తన ట్రక్కును బలంగా తాకినప్పుడు ఒక నిర్మాణ కార్మికుడు దుర్మరణం చెందగా, శిథిలాల కింద మరొకరు నలిగిపోయినట్లు సహాయ కార్మికుడు సోంగ్‌వుత్ వాంగ్‌పాన్ విలేకరులతో చెప్పాడు. మొత్తం ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు, 90 మంది గల్లంతైనట్లు థాయిలాండ్ రక్షణ శాఖ మంత్రి ఫుంథామ వెచయచాయి తెలిపారు. ప్రస్తుతం సాగుతున్న రక్షణ, సహాయ కార్యక్రమాల గురించి ఆయన ఇతర వివరాలు తెలియజేయలేదు. కానీ, కూలిపోయిన భవనం వెలుపల నుంచి ఇప్పటి వరకు ఏడుగురిని రక్షించినట్లు సహాయక సిబ్బంది తెలిపారు. బ్యాంకాక్‌కు ప్రముఖ చతుచాక్ మార్కెట్ సమీపంలో భవనం కూలిపోయినప్పటి వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, టాప్‌లో ఒక క్రేన్ ఉన్న బహుళ అంతస్తుల భవనం కుప్పకూలినప్పుడు దుమ్ము ధూళి వ్యాపించగా, జనం భయంతో కేకలు వేస్తూ పరుగులు తీయడం కనిపించింది. భూకంపం ధాటికి భవనాలు అటూఇటూ ఊగిపోవడంతో జనం రోడ్లపైకి పరుగులు పెట్టారు. భారీ భవంతులపైన ఉన్న స్విమ్మింగ్ పూల్స్ నుంచి జలధారలు కిందికి రావడం కనిపించింది. పలు చోట్ల శిథిలాల నుంచి రక్షించమని ఆర్తనాదాలు వినిపించాయి. బ్యాంకాక్‌లో ఇతర ప్రదేశాల్లో తమ భవనాల్లో నుంచి ఖాళీ చేయించిన ప్రజలను దూరంగా ఉండవలసిందని హెచ్చరించారు. మధ్య బ్యాంకాక్ ప్రాంతం అంబులెన్స్‌ల సైరన్ మోతలతో ప్రతిధ్వనించింది. భూకంపం ప్రభావాన్ని మదింపు వేయడానికి ప్రధాని పేతాంగ్‌తార్న్ షినావత్రా అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.

పురాతన కట్టడాలకు దెబ్బ%ౌ

%మయన్మార్‌లో రెండవ పెద్ద నగరమైన మాండలేలో భూకంపం పూర్వపు రాజ ప్రాసాదంలో కొంత భాగాన్ని, ఇతర భవనాలను దెబ్బ తీసింది. ఆ ప్రాంతం భూకంపాలకు లోనయ్యేదిగా ఉండగా, నగరంలో చాలా ఇళ్లు తక్కువ ఎత్తైనవి. మాండలేకు నైరుతి దిశలోని సగాయింగ్ ప్రాంతంలో 90 ఏళ్ల నాటి ఒక వంతెన కూలిపోయింది. మాండలే, మయన్మార్‌లోని అతిపెద్ద నగరం యాంగాన్‌ను అనుసంధానించే రహదారిలో కొన్ని భాగాలు కూడా దెబ్బ తిన్నాయి. యాంగాన్‌లో భూకంపం సంభవించినప్పుడు జనం తమ ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, మరణాలు, క్షతగాత్రుల గురించి వార్తలు వెంటనే రాలేదు. మయన్మార్‌కు ఈశాన్యంగా చైనాలోని యునాన్, సిచువాన్ ప్రావిన్స్‌లలో భూకంపం ప్రభావం కానవచ్చింది. మయన్మార్ సరిహద్దులోని రుయిలి నగరంలో ఇళ్లు దెబ్బ తిన్నట్లు, కొందరు గాయపడినట్లు చైనీస్ మీడియా తెలియజేసింది. థాయిలాండ్‌లో భారతీయుల సహాయార్థం ఎమర్జన్సీ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు. భూకంపం ప్రభావానికి గురైన భారతీయులు ఈ హెల్ప్‌లైన్ సేవలు ఉపయోగించుకోవాలని థాయిలాండ్‌లోని భారత ఎంబసీ సూచించింది. థాయిలాండ్‌లోని భారత ఎంబసీ ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్ o66 618819218.

మయన్మార్, థాయిలాండ్‌లలో సంభవించిన బీభత్సకర భూకంపం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఆ రెండు దేశాలకు సాధ్యమైన సకల విధ సాయం అందజేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని మోడీ ప్రకటించారు. భూకంపం థాయిలాండ్‌లో రాజధాని బ్యాంకాక్ సహా అనేక ప్రాంతాలను కుదిపివేసింది. వచ్చే వారం బ్యాంకాక్‌లోనే బిమ్‌స్టెక్ ప్రాంతీయ కూటమి శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని మోడీ ఇతర దేశాల నేతలతో పాటు హాజరు కానున్నారు. 'మయన్మార్, థాయిలాండ్‌లలో భూకంపం నేపథ్యంలో నెలకొన్న పరిస్థితి పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రతి ఒక్కరి భద్రత, సంక్షేమం కోసం ప్రార్థిస్తున్నాం' అని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. 'సాధ్యమైన సకల విధ సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉన్నది. ఈ విషయంలో సంసిద్ధంగా ఉండవలసిందిగా మా అధికారులను కోరడమైంది. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపవలసిందిగా ఎంఇఎను కూడా కోరడమైంది' అని మోడీ తెలియజేశారు.

# రేషన్ షాపుల్లో ఉప్పు పప్పులు

తెలిపారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టించని వారిపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. దీనిని మార్చడానికి రాష్ట్రంలో పేదలు, నిరుపేదలకు నిజమైన ఆహార భద్రత కల్పించాలనే గొప్ప ఆలోచనతో రాష్ట్ర మంత్రివర్గం చర్చించి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. దీంతో రేషన్ కార్డులు కలిగిఉన్న 80 నుంచి 84 శాతం జనాభాకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీకి ఉగాది రోజున శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ ఏర్పాటు నాటికి రాష్ట్రంలో 89 లక్షల 73వేల 708 కార్డులు కలిగిన 2.85కోట్ల మంది లబ్దిదారులు ఉన్నారని, గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో కేవలం 49వేల 479 కొత్త కార్డులు మాత్రమే మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం గత పది నెలల కాలంలో దానికి పదిరెట్లు కొత్త రేషన్ కార్డులు ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను తాము పరిశీలించి విచారణ చేసి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు కావాలన్నా వారి అర్హతను బట్టి సాచ్యురేషన్ మోడ్‌లో ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని, కొత్త రేషన్ కార్డు మంజూరి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని వివరించారు. కొత్త కార్డుల జారీ వల్ల అదనంగా 15 శాతం వరకు సన్నబియ్యం సరఫరా పెరుగుదల ఉండే అవకాశం ఉంటుందని దాంతో ప్రస్తుతం ఏడాదికి 24లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం డిమాండ్ కాస్తా 28 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగే అవకాశం ఉంటుందాని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఫిజికల్ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కొత్త ఫిజికల్ కార్డులు రెండు రకాలుగా ఉంటాయని, దారిద్ర్యరేఖకు దిగువన(బిపిఎల్) కుటుంబాలకు మూడు రంగులతో కూడిన ఫిజికల్ రేషన్ కార్డు, దారిద్ర్యరేఖకు ఎగువన(ఏపిఎల్) కుటుంబాలకు గ్రీన్ కార్డులు రూపొందించామని, వాటిని త్వరలో ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. ఫిజికల్ రేషన్ కార్డులలో చిప్ అంటూ ఏదీ ఉండదని, ఫిజికల్ రేషన్ కార్డుపై ప్రధాని నరేంద్రమోదీ బొమ్మ విషయంపై ఆలోచన చేద్దాం అని ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడి నుంచేనా రేషన్ సరుకులు తీసుకోవడానికి వీలుగా డ్రా సిస్టం అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. కార్డు ఉన్నా, లేకున్నా లబ్ధిదారుల వివరాలు జాబితాలో ఉంటే సన్న బియ్యం ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి తీసుకోవచ్చునని మంత్రి వివరించారు. పేదలకలు ఆహారభద్రత కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్న అదనపు భారాన్ని కేంద్రం భరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాను స్వయంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కోరామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల కేంద్రం సంతృప్తివ్యక్తం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని అంగీకరించి పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. ప్రభుత్వం రూ.500ల బోనస్ ఇచ్చి రైతుల నుంచి సన్నబియ్యం సేకరించి రేషన్ షాపుల ద్వారా పేదలకు పంపిణీ చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌సిఐ)కి ఎప్పటిలాగా దొడ్డురకం బియ్యం సరఫరా కొనసాగుతుందని కమిషన్ చౌహాన్ వివరించారు.

# వానాకాలం పంటలకు అందుబాటులో విత్తనాలు

ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక విషయంలో, విత్తనాలకొనుగోళ్ళలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వమించాలని సూచించారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి మాట్లాడుతు వానాకాలం -2025 లో 66.80 లక్షల ఎకరాలలో వరి, 6 లక్షల ఎకరాలలో మొక్కజొన్న, 50 లక్షల ఎకరాలలో పత్తి, 9 లక్షల ఎకరాలలో సోయా చిక్కుడు సాగు చేసే అవకాశాలు ఉన్నట్లు ఇప్పటికే అంచనా వేసినట్లు తెలిపారు. అందుకు తగ్గట్లుగా 16.70 లక్షల క్వింటాళ్ళ వరి విత్తనాలు, 0.48 లక్షల మొక్కజొన్న, 89 లక్షల ప్రత్తి ప్యాకేట్లు, 1.35 లక్షల క్వింటాళ్ళ సోయాచిక్కుడు విత్తనాలు అవసరమవుతాయన్నారు. వరిలో సన్న బియ్యం సాగు ఈ సారి ఇంకా పెరిగే అవకాశం ఉన్నందున సన్నరకాల విత్తనాలను అధికమొత్తంలో అందుబాటులో ఉంచడానికి ఏర్పాట్లు చేశామని డైరెక్టర్ గోపి చెప్పారు. ప్రత్తికి సంబంధించి 2.4 కోట్ల పత్తి విత్తన ప్యాకేట్లు ఇప్పటికే అందుబాటులో ఉంచామని, జిల్లాల వారీగా, ప్రాంతాల వారిగా డిమాండ్ ఉన్న పత్తి రకాలను అవసరం కంటే అధికమొత్తంలో తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచాలని సంబందిత కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశామని వివరించారు. పచ్చిరొట్టే విత్తనాలకు సంబంధించి ఈ వానాకాలం పంటకాలం కంటే ముందుగా ఎప్రిల్ నెలలోనే విత్తనాలు తెప్పించి అందుబాటులో ఉంచడానికి వీలుగా ఇప్పటికే తెలంగాణ సీడ్స్ సంస్థకు 1.94 లక్షల క్వింటాళ్ల పచ్చిరొట్టే విత్తనాల సరఫరాకు ప్రతిపాదనలు పంపించామన్నారు. పచ్చిరొట్టే సరఫరాలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీంతో మంత్రి తుమ్మల అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ గత అనుభవాల దృష్ట్యా డిమాండ్ ఉన్న రకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వరిపంట సాగుచేస్తున్న రైతుల నుంచి బెరుకులు ఎక్కువగా రావడం, తొందరగా కంకి వెయ్యడం లాంటి ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిని సరిదిద్ధి, నాణ్యమైన విత్తనాన్ని రైతులకు అందుబాటులో ఉంచేందుకు కావాల్సిన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా విత్తనోత్పత్తి చేస్తున్న రైతులు నష్టపోయిన సందర్భాలు ప్రభుత్వం దృష్టికి వస్తున్నాయని మంత్రి తుమ్మల అధికారులను హెచ్చించారు. విత్తన కంపెనీలకు రైతులకు మధ్య వారధిగా ఉన్న ఆర్గనైజర్లలో కొంతమంది రైతులకు దక్కాల్సిన ధరను కానీ, చెల్లించాల్సిన డబ్బుల విషయంలో కానీ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వెంటనే సీడ్ మెన్ అసోసియేషన్, కంపెనీ ప్రతినిధులు సమావేశమై విత్తనోత్పత్తి ఒప్పందాలు కంపెనీలకు, రైతులకు మధ్య కుదిరేలా, పండించిన విత్తనానికి చెల్లించే మొత్తం కానీ, సరిగ్గా పంటరాని సందర్భంలో చెల్లించే పరిహారం కానీ రైతులకే చెల్లించే విధంగా చూడాలని నిర్దేశించారు. ఇకముందు ఎక్కడైనా ఇటువంటి ఫిర్యాదులు వస్తే ప్రభుత్వం ఆయా కంపెనీల పట్ల కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి హెచ్చరించారు. అదేవిధంగా వ్యవసాయాధికారులు వారివారి పరిధిలో ఉన్న విత్తన కంపెనీలను తరుచూ పర్యవేక్షించి తనిఖీలు చేయాలని మంత్రి అధికారులను కోరారు. రైతులకు నాణ్యమైన విత్తనం అందేలా చూడాలని, అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. రైతులకు విత్తన ఎంపికలో, కొనుగోళ్లలో పాటించాల్సిన విషయాలపై అవగాహన కార్యక్రమాలు రైతు వేదికలలో చేపట్టాల్సిందిగా, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటు గ్రామాలలో లేబుల్ లేకుండా విత్తనాలు అమ్మే వారిని నియంత్రించే విధంగా చూడాలని కోరారు. ఇదే సందర్భంలో రాష్ట్రంలో కూరగాయల విత్తనాల లభ్యతపై, దిగుబడులపై కూడా కంపెనీ ప్రతినిధులతో ఆరా తీసి, కూరగాయల విస్తీర్ణాన్ని పెంచడానికి కృషిచేయాలని మంత్రి తుమ్మల సూచించారు. సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరి రఘునందన్ రావు, టి.జి సీడ్స్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, వ్యవసాయశాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి, సీడ్స్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, సీడ్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల వేగం పెరగాలి

: ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్‌ను వేగవంతం చేయాలని, బేస్‌మెంట్ పూర్తయిన ఇళ్లకు తక్షణమే చెల్లింపులు చేయాలని, ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య రానీయొద్దని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్‌లకు సూచించారు. జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తికావాలని, మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన సూచించారు. శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు , వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇళ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు,కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం నాలుగు విడతల్లో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇళ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్‌మెంట్ పూర్తయిన ఇళ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఇళ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇళ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇళ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్ధిదారులే ఆ ఇళ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆయన తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను కేటాయించాలని మంత్రి పొంగులేటి సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో, పట్టణంలో త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి కలెక్టర్‌లకు సూచించారు. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని మంత్రి సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలని మంత్రి ఆదేశించారు. నీటికొరత ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్‌పంప్‌లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని మంత్రి పొంగులేటి సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆయన ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను మంత్రి పొంగులేటి ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తి చేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వాణిజ్య సంస్థకు ట్రంప్ షాక్

ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్లుటీవో)కు అమెరికా నుంచి వెళ్లే నిధులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కత్తర వేశారు. ఈ విషయాన్ని ఓ ఆంగ్లవార్తా సంస్థ వెల్లడించింది. ట్రంప్ కార్యవర్గం అనుసరిస్తున్న వ్యాపార రక్షణాత్మక వైఖరిని మరింత బలోపేతం చేసుకోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకొన్నారు. ట్రంప్ అధికారం లోకి వచ్చింది మొదలు ప్రపంచ స్థాయి వేదికల నుంచి అమెరికాను పక్కకు తప్పిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఇప్పటికే ప్రపంచ ఆరోగ్యసంస్థ నుంచి అమెరికా వైదొలిగినట్టు ప్రకటించారు. తాజాగా డబ్లుటీవోకు నిధులను నిలిపివేశారు. దీంతోపాటు అనేక దేశాలకు అందించే విదేశీ సాయాన్ని కూడా నిలిపివేశారు. వాస్తవానికి 2019 లోనే ట్రంప్ డబ్లుటీవోను బలహీనపర్చారు. నాడు ఆ సంస్థలో న్యాయమూర్తుల నియామకాలను ఆయన నిలిపివేశారు. దీంతో ఆ సంస్థ వివాద పరిష్కార వేదిక విభాగం బలహీనపడిపోయింది. ఇది తరచూ తన పరిధిని దాటి మరీ తీర్పులు ఇస్తోందని ఎప్పటినుంచో వాషింగ్టన్ ఆరోపిస్తోంది.

2024లో డబ్లుటివో నిర్వహణకు 232 మిలియన్ డాలర్లు ఖర్చయ్యాయి. ప్రపంచ వాణిజ్యం ప్రతిదేశం వాటా ఆధారంగా ఈ సంస్థకు నిధులు సమకూరుస్తారు. ఇక అమెరికా నుంచి దీనికి దాదాపు 11 శాతం అందుతాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన అదనపు సుంకాలు ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానున్నాయి. మరోవైపు ఈ వారమే అమెరికా దిగుమతి చేసుకునే కార్లపై 25 శాతం సుంకాలను ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయన అమెరికాను డబ్లుటీవో నుంచి పక్కకు తెస్తారనే ప్రచారం జోరందుకొంది. అక్టోబర్ 2 నుంచి ట్రంప్ లిబరేషన్ డే అని అభివర్ణిస్తున్నారు. కొత్త పన్నుల నుంచి అమెరికా ప్రభుత్వానికి 100 బిలియన్ డాలర్ల ఆదాయం రానుందని శ్వేతసౌధం వర్గాలు అంచనా వేశాయి. కాకపోతే ఈ నిర్ణయాలు ప్రపంచ పంపిణీ వ్యవస్థలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే అమెరికా నిర్ణయాలను డబ్లుటీవోలో సవాలు చేస్తామని చైనా వెల్లడించింది.

# అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మ బదిలీ



ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అధికార నివాసంలో భారీ స్థాయిలో నగదు కట్టలు బహిర్గతమైనట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆయనను పూర్వపు అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేసినట్లు ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. న్యాయమూర్తి బదలీని ప్రకటిస్తూ కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. సుప్రీం కోర్టు కొలీజియం సోమవారం ఆయన బదలీకి సిఫార్సు చేస్తూ, ఈ నెల 14న హెూలీ రోజు రాత్రి జస్టిస్ వర్మ నివాసంలో అగ్ని ప్రమాదం తరువాత నగదు బయటపడినట్లు ఆరోపణ వచ్చిన దృష్టా అంతర్గత దర్యాప్తునకు సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశంతో ఆయన బదలీకి సంబంధం లేదని స్పష్టం చేసింది. సోమవారం ఎస్‌సి తీర్మానం ప్రకారం, 'ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేయాలని సుప్రీం కోర్టు ఈ నెల 20. 24 తేదీల్లో నిర్వహించిన సమావేశాల్లో సిఫార్సు చేసింది'. జస్టిస్ వర్మపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డికె ఉపాధ్యాయ అంతర్గత దర్యాప్తు ప్రారంభించారని, ఆయన బదలీకి విడిగా ఒక ప్రతిపాదన ఉందని సుప్రీం కోర్టు 21న తెలియజేసింది. 20న సర్వోన్నత న్యాయస్థానం కొలీజియం సమావేశానికి ముందు జస్టిస్ ఉపాధ్యాయ దర్యాప్తును ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా, తన నివాసంలోని స్టోర్ రూమ్‌లో ఎటువంటి నగదూ ఉంచలేదని జస్టిస్ వర్మ 'నిర్దంద్వంగా' ఖండించారు

# నటి విష్ణుప్రియకు హైకోర్టులో ఎదురుదెబ్బ

బెట్టింగ్ యాప్స్ కేసులో నటి విష్ణుప్రియకు ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని నటి విష్ణుప్రియను హైకోర్టు ఆదేశించింది. చట్టప్రకారం దర్యాప్తు నిర్వహించాలని నిందితులకు నోటీసులు ఇచ్చి విచారణ చేయాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. మియాపూర్ పోలీసుస్టేషన్‌లో నమోదైన బెట్టింగ్ యాప్స్ ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేయాలని విష్ణుప్రియ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ తుకారాంజీ విచారణ చేపట్టారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వ్యక్తికి బెట్టింగ్ యాప్స్‌లో పెట్టుబడి పెట్టాలని విష్ణుప్రియ ప్రోత్సహించలేదని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరారు. బెట్టింగ్ యాప్స్ వల్ల ఎంతో యువకులు ప్రాణాలు కోల్పోయారని చాలా మంది అప్పులపాలయ్యారని మియాపూర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఫణీంద్ర అనే వ్యక్తి తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. బెట్టింగ్ యాప్స్‌పైన రాష్ట్రంలో నిషేధం ఉందని, బెట్టింగ్ యాప్స్‌లో బెట్టింగ్ పెట్టినా వాటి తరఫున ప్రచారం చేసినా చట్ట ప్రకారం నేరమని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు చట్టప్రకారం పోలీసులు దర్యాప్తు నిర్వహించారని నిందితులను నోటీసులిచ్చి విచారించాలని ఆదేశిస్తూ విష్ణుప్రియ పిటీషన్‌పై విచారణను ముగించింది. మరోవైపు బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో నిందితులుగా ఉన్న పలువురు సెలబ్రిటీలు ఇప్పటికే హైకోర్టును వ్యక్తిగతంగా ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని ఇటీవల వైసిపి అధికార ప్రతినిధి శ్యామల పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన హైకోర్టు ఆమెను అరెస్టు చేయవద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. విచారణ కు సహకరించాలని ఆమెకు సూచించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న విష్ణుప్రియ, రీతూచౌదరిలను పంజాగుట్ట పోలీసులు ఈ నెల 20న సుదీర్ఘంగా విచారించారు. విష్ణుప్రియను 11 గంటల పాటు విచారించారు. రీతూచౌదరి విచారణ ఐదున్నర గంటలకు పైగా కొనసాగింది. తొలుత ఇద్దరినీ వేరువేరుగా అనంతరం కలిపి ప్రశ్నించారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేయాలని ఎవరు సంప్రదించారు? ఎంత పారితోషికం ఇచ్చారు? ప్రచారానికి ఒప్పందం ఎప్పుడు ఎలా జరిగింది.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ పెంపు

**రెండు శాతం పెంచుతూ కేంద్ర**

**కేబినెట్ నిర్ణయం 53 నుంచి**

**55శాతానికి చేరిన డిఏ కేంద్రంపై**

**రూ.6,614కోట్ల అదనపు భారం**



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కరువు భత్యాన్ని (డిఎ) 2 శాతం మేర పెంచింది. అలాగే పెన్షనర్లకు డియర్‌నెస్ రిలీఫ్ ( డీఆర్) ను పెంచింది. ఈ మేరకు ప్రధాని మోడీ నేతృత్వం లో శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం కేంద్ర మంత్రి అశ్వనీ వై ష్ణవ్ కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. జనవరి 1 నుంచి పెరిగిన డీఎ వర్తిస్తుంద ని తెలిపారు. డీఎ సవరణ తరువాత డీఏ మొత్తం బేసిక్ శాలరీలో 53 శాతం నుంచి 55 శాతానికి పెరగనుంది. దీంతో ఆ మేర ఉద్యోగుల వేతనం పెరగనుంది. డీఏ పెంపుతో 48.66 లక్షల మం ది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 66.55 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం కలగనుంది. చివరగా గత ఏడాది జులైలో డీఏను 50 శాతం నుంచి 53 శాతానికి పెంచారు.

ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ ను సవరిస్తూ ఉంటారు. పెరుగుతున్న ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ అందజేస్తారు. ఇది జనవరి, జులై నెలల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి అక్టోబరులో కేంద్రం ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా, బకాయిలతో కలిపి జనవరి, జులై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకోవడం పరిపాటిగా వస్తోంది. కేంద్రం డీఏను పెంచిన నేపథ్యంలో రాష్ట్రాలు కూడా తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది. డిఏ, డీఆర్ పెంపువల్ల ఏటా ప్రభుత్వ ఖజానాపై రూ. 6614.04 కోట్లవరకు భారం పడుతోంది. ఏడో వేతన సంఘం సిఫార్సుల మేరకు ఈ పెంపు.

నాన్ సెమీ కండక్టర్ ఎలక్ట్రానిక్ విడిభాగాల తయారీని కేంద్రం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల (పిఎల్ఐ) పథకం కిందకు తీసుకొచ్చింది. దీనికోసం ఆరేళ్లకు గాను రూ. 22,919 కోట్లు చెల్లించనున్నట్టు మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దీనివల్ల సుమారు రూ. 59,350 కోట్ల పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. దీంతోపాటు ప్రత్యక్షంగా 91 వేల మందికి, పరోక్షంగా మరికొంతమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అనేక రంగాల అవసరాలతో ముఖ్యంగా టెలికం, కన్స్యూమర్ ఎలెక్ట్రానిక్స్, ఆటోమొబైల్, మెడికల్ పరికరాలు తదితర వాటితో ఈ విభాగం ముడిపడి ఉందన్నారు. ఈ పథకం వల్ల రూ. 4.56 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులు జరుగుతాయని భావిస్తున్నట్టు పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి (ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వరకు ) పొటాష్, ఫాస్ఫేట్ ఎరువులకు రూ. 37,216 కోట్లు సబ్సిడీ కింద చెల్లించడానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఖరీఫ్ సీజన్ 2024 కు సంబంధించి రూ. 37,216 .15 కోట్లు బడ్జెట్ అవసరమవుతుందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు సబ్సిడీ నిధులు రూ.13,000 కోట్ల వరకు అవసరమవుతాయన్నారు. డీఏపీ (డై అమోనియం ఫాస్ఫేట్ ) రిటైల్ ధరలు ఇప్పటిలాగే ఉంటాయని చెప్పారు. ఈ ఎరువులు 28 గ్రేడుల్లో రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# ఏప్రిల్ 1 తేదీ వరకు మాత్రమే చివరి రోజు కావడంతో ఆధార్ కేంద్రానికి భారీగా క్యూ కడుతున్న జనాలు




సత్యమేవ జయతే- కొండాపూర్

కొండాపూర్ మండల కేంద్రంలో ఈనెల 17వ తేదీన కొండాపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి FINO PAYMENTS BANK ముందు నిర్వహించినటువంటి ఆధార్ కేంద్రం ఏప్రిల్ ఒకటి తేదీ చివరి తేదీ కావడంతో ఆధార్ కేంద్రానికి జనాలు భారీ ఎత్తున క్యూ కడుతున్నారు. చిన్నపిల్లల ఆధార్ కార్డులు మొబైల్ నెంబర్ అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్లు ఫోటో అప్డేట్లు, ఫోన్ నెంబర్లు అప్డేట్లు వంటి అనేక రకాల సేవలు అందించడంతో ఇన్ని రోజులు మండల కేంద్రంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల ప్రజల ఆధార్ కార్డులలో ఉన్నటువంటి తప్పులను ఈ నెల 17వ తేదీ నుంచి ఏర్పాటు చేసిన క్యాంపులో చాలామంది తమ ఆధార్ కార్డుల లోని తప్పులను బ్యాంకులో సేవలు అందిస్తున్న ఆధారు కేంద్రం నందు సరిచేసుకుని సంబర పడుతున్నారు, ఎన్ని రోజులు సదాశివపేట సంగారెడ్డి పట్టణాలు తిరిగి నాకు కూడా అప్డేట్లు కావడం కాకపోవడంతో చాలా ఇబ్బంది పడ్డామని ఇక్కడ ఆదర్శవ కేంద్రం ఏర్పాటు చేయడం వలన చాలా మేలు జరిగిందని చాలామంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఎవరైనా కొండాపూర్ మండల కేంద్రంలో ఆధార్ అప్డేట్లు చేసుకోలేని వారు ఉంటే వెంటనే FINO PAYMENTS BANK నందు ఆధార్ సేవ కేంద్రంలో సమస్యలు పరిష్కరించుకోవాలని సంగారెడ్డి రీజినల్ మేనేజర్ రవీందర్ తెలిపారు.

FINO PAYMENTS BANK% కొండాపూర్ బ్రాంచ్ నందు గోల్డ్ లోన్లు వెహికల్ ఇన్సూరెన్స్ లు ప్రారంభం. ఆసక్తి ఉన్నవాళ్లు ఆర్థికంగా ఇబ్బందులతో సతమతమవుతున్న వారు తమ బ్యాంకులో గోల్డ్ లోన్లు కూడా ఇస్తున్నామని గోల్డ్ లోన్లు కావాలనుకునే వారు బ్రాంచ్ని సంప్రదించగలరని అదేవిధంగా కారు ఇన్సూరెన్స్ బైక్ ఇన్సూరెన్స్ లు కూడా చేస్తున్నామని బ్యాంకు నిర్వాహకుడు జే భాస్కర్ తెలిపారు. అదేవిధంగా FINO PAYMENTS BANK కొండాపూర్ బ్రాంచ్ నందు స్టూడెంట్ అకౌంట్లు 18 సంవత్సరాలు దాటిన వారికి కూడా అకౌంట్లు పాస్బుక్కులు ఏటీఎంలో కూడా ఇస్తున్నామని పీఎం కిసాన్ డబ్బులు రాని వాళ్ళు కూడా ఇందులో అకౌంట్ ఓపెన్ చేస్తే నెక్స్ట్ టైం నుంచి పీఎం కిసాన్ డబ్బులు కూడా ఈ బ్యాంకు బ్రాంచ్ నందు అకౌంట్ లో డబ్బులు పడతాయని బ్రాంచ్ నిర్వాహకుడు జె.భాస్కర్ తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. అకౌంట్లు లేని వారు కూడా నూతనంగా కొత్త అకౌంట్లు కూడా తీసుకోవాలని కోరారు.

## ప్రమాదం జరుగుతే తప్ప - పట్టించుకోరా విద్యుత్ శాఖ అధికారులు.



సత్యమేవ జయతే/హత్నూర:మండలంలోని వ్యవసాయ పొలాల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. చేయిపైకెత్తితే తగిలేంత ఎత్తులో తీగలు ఉండగా ప్రమాదం అంచునే రైతులు వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు.అయినా విద్యుత్ అధికారులు వాటిని సరిచేయడం లేదు. తీగలు సరిచేయాలని కరెంట్ లైన్ మెన్ సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. హత్నూర మండలం గుండ్లమాచనూర్ గ్రామ శివారు ప్రాంతాల్లోని ఓ వ్యవసాయ పొలాల్లో విధ్యుత్ తీగలు కిందకు వేలాడుతు రెండు తీగలు టచ్ అవుతుండడంతో రైతు ఉపాయంతో వాటర్ బాటిల్లను మధ్యలో వైరుకు తగిలేయడంతో కొద్దిగా దూరంగా ఉన్నాయి. ఇలాంటి ప్రమాదకరమైన కరెంటు తీగలతో ప్రమాదం సంభవిస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు ఏమరుపాటుగా ఎడ్లను అదిలించేందుకు చేయిపైకెత్తితే తీగలు తగలి విద్యుత్‌షాక్ తగిలే అవకాశాలు ఉన్నాయి. ఎలాంటి ప్రాణనష్టం జరగకముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించాలని పలువురు రైతులు కోరుతున్నారు. వేలాడుతున్న తీగలను సరిచేయాలని వేడుకుంటున్నారు.

## నవోదయకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక




మునిపల్లి : ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నవోదయ పరీక్షల ఫలితాల్లో మునిపల్లి మండలం తాటిపల్లి గ్రామం లో గల యునైటెడ్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు (మఠం శ్రీనిధి, పల్లె మనుతేజ్) నవోదయకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఈ స్కూల్ కరస్పాండెంట్ తాటిపల్లి మల్లేశం విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నంద్యాలలో కొట్టుకున్న హిజ్రాలు

### - బిక్షాటన విషయంలో హిజ్రాల వర్గాల మధ్య ఘర్షణ



సత్యమేవ జయతే - నంద్యాల నంద్యాల : నంద్యాలలో బిక్షాటన విషయంలో రూరల్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ల ముందే కారంపొడి చల్లుకొని, రాళ్లతో దాడులకు పాల్పడి వీరంగం సృష్టించిన హిజ్రాలు

బిక్షాటన విషయంలో పాణ్యం, నంద్యాలకు చెందిన హిజ్రాల వర్గాల మధ్య కొంతకాలంగా నడుస్తున్న వివాదం, నంద్యాలలో బిక్షాటన చేయడానికి పాణ్యం వర్గం ప్రయత్నిస్తుండగా, అడ్డుకుంటుంన్న నంద్యాల వర్గం

ఈ క్రమంలో రూరల్ పిఎస్ ముందు ఎదురుపడ్డ రెండు వర్గాలు, దీంతో ఇరువర్గీయులు ఒకరిపై ఒకరు కారంపొడి చల్లుకొని రాళ్లురువ్వుకొని బీభత్సం సృష్టించారు

దీంతో టూ టౌన్ రూరల్ పోలీసులు పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి వంద హిజ్రాలను అదుపులోకి తీసుకున్నారు.

## వికారాబాద్ లో వీది కుక్క దాడి..పట్టిచుకోని మున్సిపల్ అధికారులు.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. మోతిబాగ్ కాలనీలో బాలరాజ్ గౌడ్ అనే వ్యక్తిపై వీధి కుక్క దాడి తీవ్రగాయాలు అయ్యాయి విషయమే గతంలో కూడా మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడంలేదని వికారాబాద్ మునిసిపల్ ప్రజలు కోరుతున్నారు.

## ఎద్దేడ్చిన ఎవుసం.. రైతేడ్చిన రాజ్యం ఎప్పటికీ ముందుకుసాగదు

### రుణమాఫీ చేయడంలో లో రైతులను మోసం చేసిన కాంగ్రెస్

### రైతులపై బిఆర్ఎస్, కాంగ్రెస్ లకు చిత్తశుద్ధి లేదు

### ఎన్నికల హామీలు నెరవేర్చవరకు పోరాటం చేస్తాం

### బీజేపీ ఎమ్మెల్సీ చిన్నమ్మాలై అంజిరెడ్డి




సత్యమేవ జయతే:మెదక్ ఎద్దేడ్చిన ఎవుసం.. రైతేడ్చిన రాజ్యం ఎప్పటికీ ముందుకుసాగదని బీజేపీ ఎమ్మెల్సీ బీజేపీ ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమ్మాలై అంజిరెడ్డి విమర్శించారు.శుక్రవారం మెదక్ కలెక్టరేట్ ఎదుట బీజేపీ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరై అంజిరెడ్డి మాట్లాడారు.రుణమాఫీ చేయడంలో లో కాంగ్రెస్ సర్కార్ రైతులను మోసం చేసిందన్నారు.ఎన్నికల హామీలు నెరవేర్చడంలో రేవంత్ సర్కార్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు.

రైతులపై బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ అమలు చేస్తామని అన్నదాతలను మోసం చేసిందన్నారు.రైతులకు మాయ మాటలు చెప్పడంతో కాంగ్రెస్ కు మించినవాళ్ళు లేరన్నారు.రైతు కూలీలకు రూ 12వేలు వేస్తామని వేయలేదన్నారు.రూ 30వేల పైచిలుకు రైతు రుణమాఫీ చేసేదుంటే కేవలంరూ 20,650 కోట్లు మాత్రమే రైతు రుణమాఫీ చేసి చేతులెత్తేశరన్నారు.కాంగ్రెస్ సర్కార్ కరెంట్ సరిగ్గా ఇవ్వకపోవడంతో పంటలు ఎండుతున్నాయని, నిరంతర విద్యుత్ ఇచ్చి పంటలు కాపాడాలన్నారు.రైతుల మీద కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చిత్తశుద్ధి లేదన్నారు.అధికారంలోకి వస్తే నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరిలను తెరిపిస్తామని మోసం చేశారని, వెంటనే ఇచ్చిన మాట ప్రకారం తెరిపించాలని డిమాండ్ చేశారు.రైతు భరోసా ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు.15నెలల కాంగ్రెస్ పాలనలో 355మంది రైతులు ఆత్మహత్య లు చేసుకున్నారని ఆరోపించారు.రైతుల పక్షాన బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.తెలంగాణ లో అన్ని వర్గాలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందన్నారు.రైతులకు రూ 2లక్షల రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని డిమాండ్ చేశారు.రైతంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు.రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ కు చిత్తశుద్ధి లేదన్నారు.యాసంగి ధాన్యం కోనేందుకు రైతులకు పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు చేయాలన్నారు.గతంలో కొన్న ధాన్యం కు బోనస్ డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులను ఆదుకోకుంటే పెద్దఎత్తున పోరాటం చేస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మెదక్, సంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, గోదావరి అంజిరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కిసాన్ సెల్ అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, ఇంచార్జీ వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, ఏంఎల్ఎన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, వెలముల సిద్దిరాములు, రాగి రాములు, గడ్డం కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

### బేస్మెంట్ పూర్తి అయిన ఇండ్లకు చెల్లింపులు చేస్తాం

### హౌసింగ్ ఎండి వీ.పీ గౌతమ్



సత్యమేవ జయతే:మెదక్‌జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఎండి విపి గౌతమ్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలో మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, హౌసింగ్ పి.డి మాణిక్యం, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఈ. ఈ పి ఆర్ నరసింహులు, ఎల్ డి ఎం నరసింహమూర్తి, ,సంబంధిత ఎంపీడీవోలతో హౌసింగ్ ఎండి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో అధికారుల నుంచి జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి అన్ని వివరాలను పూర్తి స్థాయిలో అడిగి తెలుసుకొన్నారు. అనంతరం హౌసింగ్ ఎండి వి.పి గౌతమ్ మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన ఉన్నవారు కాబట్టి ఇందిరమ్మండ్ల లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ నుండి 500 స్క్వేర్ ఫీట్స్ వరకు ఇండ్లు నిర్మించుకోవచ్చునని, అదనంగా ఇంటి కొలతలతో తీసుకుని ఎక్కువ మొత్తంలో నిధులు ఉపయోగించి నిర్మించిన యెడల ఉపయోగముండదని

దీనివల్ల అప్పులు బారిన పడే అవకాశం ఉందని ఈ విషయాన్ని లబ్ధిదారులు గమనించాలన్నారు. గ్రామాలలో మేస్త్రీల ఇంటి నిర్మాణం, మెటీరియల్ తదితర విషయాల్లో సంబంధిత ఎంపీడీవోలు సలహాలు సూచనలు పాటించాలన్నారు. జిల్లాలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు నెలకొల్పాలని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా మెదక్ జిల్లాకు మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని జనవరి 26 రోజున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.మెదక్ జిల్లాలో 1242 ఇండ్లు మంజూరు కాగా వివిధ దశలలో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రక్రియ ఏమాత్రం పెండింగ్ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వెల్దుర్తి మండలం ధర్మారం క్షేత్రస్థాయి సందర్శన చేయడం జరిగిందని ఇందిర ఇండ్ల నిర్మాణ పురోగతిలో కొన్ని అంశాలను పరిశీలించడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం నాలుగు విడతల గా చెల్లింపులు చేస్తుందని మొదటి విడతగా బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఉగాది పండుగ అనంతరం మొదటి విడత నిధులు మంజూరు చేస్తామన్నారు.మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లు పై లబ్ధిదారులను అవగాహన కల్పించాలని ఇండ్ల పురోగతి వేగం పుంజుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎవరైనా ఉన్నట్లయితే ఉన్నతాధికార దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ లోటుపాట్లను సవరించుకొని చర్యలు చేపట్టవచ్చని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇంకా వివిధ దశలలో పెండింగ్ పనులు ఎన్ని ఉన్నాయనే పూర్తి వివరాలను ఆయా ఎంపీడీవోలను అడిగి తెలుసుకొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎంపీడీవోలతో సమావేశాలు నిర్వహించుకుని ఇందిరమ్మండ్ల నిర్మాణ ప్రక్రియ పురోగతి పై చర్యలు చేపడతామన్నారు. దారిద్యరేఖకు దిగువనున్న వారికి చేయూతని అందించే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



# ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై ఎందుకు ఇంత కక్ష....

**- రైతులతో కలిసి,బైక్ పై వెళ్ళి,ఎండిన పంట పొలాలను పరిశీలించిన జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు గారు**





సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాలకాంగ్రెస్ అసమర్ధ పాలనతోనే గద్వాల నియోజకవర్గంలో పంటలు ఎండిపోతున్నాయని,రైతులు నష్టపోయే పరిస్థితి వచ్చిందని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు, బాసు హనుమంతు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం గద్వాల మండలం కొత్తపల్లి గ్రామంలో ఎండిపోయిన వరి పంట పొలాలను బైక్ పై వెళ్ళి,పార్టీ నాయకులు,రైతులతో కలిసి,పరిశీలించారు... ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడుతో రైతులు తమ బాధను చెప్పుకొచ్చారు.. వరి పొలానికి అప్పు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టామని,నీళ్ళు లేక పంట మొత్తం ఎండిపోయిందని బోరున విలపించారు.... పంటలు ఎండిపోవడంతో తమ కుటుంబంలు అప్పుల్లో కోరుకుపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు....

- ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

కేసీఆర్ ప్రభుత్వంలో మండుటెండల్లో సాగునీటి కాలువలు జలాలతో కళకళలాడాయని,నేడు అవే కాలువలు నీళ్ళు లేక వెలవెలబోతున్నయని బాసు హనుమంతు నాయుడు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాలువలు ఎడారిగా మారాయని, నీరు లేకనే నియోజకవర్గంలో పొలాలు ఎండిపోతున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయని,పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క రోజు పంటలు ఎండిపోయిన సందర్భాలు లేవని అన్నారు. ప్రభుత్వానికి పాలనపై అవగాహన లేక ప్రాజెక్టుల ద్వారా నీళ్లు అందించలేకపోతుందని మండిపడ్డారు.. వెంటనే జిల్లా కలెక్టర్ గారు,ఎస్.ఇ.గారు స్పందించి,కాలువలకు నీరు వచ్చే విధంగా కృషిచేసి,మిగతా పంటను కాపాడాలని వారు కోరారు....

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మోనేష్,డి.శేఖర్ నాయుడు,వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీ రాములు,తిరుమలేష్,%+%. వెంకటేశ్వర్ రెడ్డి,ముని మౌర్య,చిన్న,%ు%. వెంకటేశ్వర్ రెడ్డి,వెంకటేష్,నరసింవాులు,కె.ఈశ్వరన్న,బెల్లం రమణ,ఆంజనేయులు,అనిల్, హనుమన్న,మహిళా రైతులు,చేన్నమ్మ, రాములమ్మ,మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు......

# నేటి యువతపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రత్మక నిర్ణయం తీసుకుంది

**నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రతి ఒక్కరూ అప్లై చేసుకోవాలి**

**- ఎస్సీ, కార్పొరేషన్**

**- ఎస్టీ,కార్పొరేషన్**

**- బీసీ,కార్పొరేషన్**

**-మైనారిటీ,కార్పొరేషన్**



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల : ఈసీ,కార్పొరేషన్ లా ద్వారా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో 6 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు చేపట్టింది ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోగలరు....

జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా చరిత్రక నిర్ణయాన్ని తీసుకున్న తెలంగాణ రాష్ట్ర గౌరవనీయులు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి మంత్రివర్గాలకు మరియు ఎమ్మెల్యేలకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తూ గత పది సంవత్సరాలుగా పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీల పైన మైనారిటీల పైన ఈసీలపైన ఎప్పుడు కూడా చరిత్రత్మక నిర్ణయం తీసుకోలేదు కానీ ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర ఆత్మగా నిర్ణయాన్ని తీసుకుంది ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీలకు, ఈసిలకు 6వేల కోట్లు రూపాయలు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశంగా కల్పిస్తుంది ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర ఆత్మక నిర్ణయం తీసుకున్నది కాబట్టి నిరుద్యోగ యువతీ యువకులకు తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనారిటీ ,ఈసీ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో 6 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోగలరు రాజీవ్ యువ వికాసం" కార్యక్రమాన్ని చేపట్టింది స్వయం ఉపాధి కింద అసలైన, అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ పథకం ప్రయోజనం చేకూరాలని స్పష్టం చేశారు. జూన్ 2 వ తేదీన 5 లక్షల మంది లబ్దిదారులను అవకాశం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈసీ, నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉద్దేశించిన 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమాన్ని శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారితో పాటు మంత్రివర్గ సహచరులు, ఆయా రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల సమక్షంలో ముఖ్యమంత్రి గారు ఈ పథకాన్ని ప్రారంభించారు అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, పథకం ప్రధాన ఉద్దేశాలను విడమరిచి చెప్పారు. "నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలి. పారదర్శకంగా ఉండాలి. అర్హులు, నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరాలి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈసీ వర్గాలకు ఉద్దేశించిన ఈ పథకం ముందు ముందు మరింత పటిష్టంగా అర్హులైన యువతీ యువకులను ఎంపిక చేయడానికి ప్రజా ప్రతినిధులు మండలాల వారిగా సమావేశాలు నిర్వహించుకోవాలి. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కల్పించవచ్చు అని ఈ పథకం ద్వారా అర్హత ఉన్న వారికి 50 వేల నుంచి 4 లక్షల వరకు సహాయం అందించవచ్చు. అని అన్నారు రాష్ట్రంలో 57 వేలకుపైగా ఉద్యోగాలు ఇవ్వడంలో ఎక్కడా చిన్న పొరపాటు జరక్కుండా పారదర్శకంగా భర్తీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం 22 వేల మంది టీచర్ల ప్రమోషన్లు, 30 వేల టీచర్ల బదిలీల్లో ఎక్కడా చిన్న ఆరోపణ రాకుండా చర్యలు తీసుకున్నది ప్రభుత్వం ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి జరగని బదిలీల ప్రక్రియను పూర్తి చేసింది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం...

# పుట్టగొడుగుల్లా దర్శనమిస్తున్న బెల్ట్ షాపులు.. ఏరులై పారుతున్న మద్యం



సత్యమేవ జయతే - జహీరాబాద్

జహీరాబాద్ : జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని గ్రామాల్లో మద్యం ఏరులై పారు తోంది. అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నది. నివాస గృహాలు, చిన్న చిన్న కిరాణా షాపుల్లోనూ కావలసినంత మద్యం దొరుకుతున్నది. వైన్, బార్ షాపుల్లో సమయం ప్రకారం మద్యం లభ్యమవుతుండగా బెల్టు షాపుల్లో 24 గంటలు అందుబాటులో ఉంటున్నది. ఎప్పుడంటే అప్పుడు.. ఏ బ్రాండ్ అంటే ఆ బ్రాండ్ ఇండ్లలోనే లభిస్తున్నది. కిలోమీటర్ల మేర దూరంలోని వైన్ షాపులకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఐదో, పదో ఎక్కువిస్తే ఇంటి పక్కనే మద్యం దొరుకుతున్నది. మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో వైన్ షాపుల నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో వైన్ షాపు పరిధిలో కనీసం 30 చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయి. తమ టార్గెట్లు చేరుకునేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్‌షాపుల నిర్వా హకులే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైన్‌షాపుల నుంచి ఎమ్మార్పీ ధరలకు కొనుగోలు చేస్తున్న బెల్టు షాపుల నిర్వాహకులు ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ. 20 అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల పరిధిలోనీ పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి. నిర్వాహకులు సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నా పట్టించుకొనేవారు లేరు. ఆహార పదార్థాలు తయారు చేస్తూ మందుబాబులకు అందజేస్తున్నారు. బెల్టు షాపుల మధ్య పోటీ పెరగడంతో కస్టమర్లను ఆకర్శించేందుకు ఇండ్లలోనే ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా బెల్టు షాపుల్లో చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లేట్, తదితర ఆహార పదార్థాలను వండి అందిస్తున్నారు.

**నిద్రావస్థలో అబ్కారీశాఖ..**

విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నా అబ్కారీశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించు కోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లిప్తతతో మద్యం కల్తీ కూడా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా బెల్టు షాపుల్లో మద్యం కల్తీ విపరీతంగా జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. కల్తీ మద్యం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. అయినా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. వైన్ షాపులు, బెల్టు షాపుల నుంచి మామూళ్లు అందుకుంటున్న అబ్కారీశాఖ అధికారులు మద్యంమత్తులో జోగుతున్నారనే బహిరంగ ప్రచారం జరుగుతోంది. జహీరాబాద్ నియోజకవర్గం లోని ఆయా మండలాల పరిధిలో కర్ణాటక చెందిన మద్యాన్ని తీసుకువచ్చి బెల్టు షాపుల్లో విక్రయిస్తున్నట్లు ఖరీదైన మందు బాటిళ్లలో కల్తీ చేసి విక్రయిస్తున్నట్లు సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకొని బెల్ట్ షాపులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

సత్యమేవజయతేబినారాయణఖేడ్శంకరంపేట్ మండల కేంద్రంలో ఈరోజు పవిత్ర రంజాన్ ను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు పండ్లను తినిపించి ఉపవాసం వీరమాంపజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు పండుగలు కలిసి మెలిసి సామరస్యంగా జరుపుకోవాలని అన్నారు అనంతరం ముస్లిం సోదరులు అందరూ ఎమ్మెల్యేనీ సన్మానించి ఇంత పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యేకి ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు కర్నె



శ్రీనివాస్ పిసిసి సభ్యులు, మధుసూదన్ మండల కాంగ్రెస్ అధ్యక్షుల, నారాగౌడ్ మాజీ సర్పంచ్, శంకరంపేట్ మండల




కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు మరియు నారాయణఖేడ్ నియోజకవర్గ ముస్లిం పెద్దలు మరియు యువకులు ముస్లిం సోదరులు ఎత్తున పాల్గొన్నారు

# సాయి శ్రీనివాస్ కుంటుంబానికి 25 లక్షలు ఎక్సగ్రసియ ఇవ్వాలి : ఆర్పిఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పిట్ట వర ప్రసాద్



సత్యమేవ జయతే - తెనాలి తెనాలి : స్థానిక నందుల పేటలో ఆర్పిఐ (ఎ) పర్జిల్లా అధ్యక్షులు పల్నాటి నాగరాజు ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్పిఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పిట్ట వర ప్రసాద్ మాట్లాడుతూ చింతకాయల సాయి శ్రీనివాస్ ని విజయవాడ స్టేషన్ నుండి ఫెబ్రవరి 1 నైట్1 గంటకి రైలులో ప్రయాణిస్తున్న సాయి శ్రీనివాస్ నీ మార్కెట్ మీదుఖ వెళ్తున్న సమయంలో అక్కడే కాపు కాచి వున్న గంజాయి బ్యాచ్ మెట్ల దగ్గర కూర్చొని వున్న శ్రీనివాస్ పొరపాటున జరగ ఫోన్ లాక్కుని , కొట్టి , బ్లడ్ తో కోసి అక్కడే బ్రిడ్జి కింద పడేసేరు అని వర ప్రసాద్ పేర్కొన్నారు.

మరి దేని మీద రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని , గంజాయిని రూపుమాపాలని అని , మరియు సాయి శ్రీనివాస్ కుటుంబానికి 25 లక్షల ప్రభుత్వం సాయం చేయాలని డిమాండ్ చేసేరు. అలాగే ఈ కుటుంబానికి న్యాయం చేసే విధంగా లాయర్లతో మాట్లాడి మరియు పోలీసులతో మాట్లాడి పనిచేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షులు పల్నాటి నాగరాజు ధన్యవాదాలు తెలి పుతున్నను అని పేర్కొన్నారు.

అనంతరం ఆర్పిఐ పార్టీ రాష్ట్ర జెనరల్ సెక్రెట్రారీ మత్తె బాబీ మాట్లాడుతూ రాష్ట్రానికి ముఖ్యమంత్రి లేకపోతే యల పని జరహదో అలాగే మరి సాయి శ్రీనివాస్ కుటుంబానికి కూడా అంతే అని అన్నారు.

తక్షణే రాష్ట్ర ప్రభుత్వం సాయం చేయాలని 25 లక్షల రూపాయలు ఎక్స్రటియా ఇవ్వాలని కోరారు. ఈ విషయాన్ని లోకేష్ గారి దృష్టికి తీసుకొని శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేస్తాం అని అన్నారు. అదే విధంగా సాయి శ్రీనివాస్ తల్లి సుజాత మాట్లాడుతూ నా కొడుకు నన్ను ట్రెయిన్ ఎక్కిచి అతను తెనాలి తిరిగి ప్రయాణం లో ఈ ప్రమాదం జరిగినది అని ... నాకు నా కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం సాయం చేయాలని ఆమె వాపోయారు....

ఈ కార్యక్రమంలో ఆర్పిఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పిట్ట వర ప్రసాద్, రాష్ట్ర జెనరల్ సెక్రెటరీ మత్తే బేబీ, వైస్ ప్రెసిడెంట్ నాగమల్లి రాజు, పార్టీ అధ్యక్షుడు పల్నాటి నాగరాజు, సిహెచ్. సుజాత , విజయలక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ కాలనీలో ప్రపంచ జల దినోత్సవం నీటి పొదుపు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్







సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో వరల్డ్ వాటర్ డే నీటిని వృధా చేయకూడదు అని అవగాహన కలిగించిన కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా జలమండలి ఆఫీస్ పెట్ డివిజన్ 15 ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల పునరుద్ధరణ ఇంకుడు గుంతల పై అవగాహన కార్యక్రమాలని హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డ్ జలమండలి ఆధ్వర్యంలో పది రోజులపాటు అవగాహన కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈరోజు నేతాజీ నగర్ కాలనీ యందు అవగాహన ర్యాలీ మరియు ఇంటింటి ప్రచారాన్ని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కాలనీ ప్రెసిడెంట్ రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు వారు పాల్గొని జల సంరక్షణే మన సంరక్షణ ఉపరితల , భూగర్భ జలాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మన అందరి పైన ఉంది ప్రతి ఒక్కరు కూడా నీటి సంరక్షణ భాగస్వాములు కావాలి నీటి సంరక్షణ అనేది మానవజాతి మనుగడ కోసం వాటర్ బోర్డు దాదాపు కొన్ని కోట్ల రూపాయల ఖర్చు చేసి గోదావరి కృష్ణ సింగూరు నుండి నగరానికి నీరు సరఫరా చేస్తున్నారు ఎంతో ఖర్చుతో ఈ కార్యక్రమాన్ని జల మండలి నిర్వహిస్తుంది కాబట్టి ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉంటూ నీటి వృధా చేయకుండా నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కే నరసింహ యాదవ్, కాలనీ వైస్ ప్రెసిడెంట్ రాయుడు, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, మణికంఠ, నరేష్ నాయక్, శంకర్ మార్వాడి, లక్ష్మణ్ నాయక్, వేణు మాధవ్, మహిళా సోదరీమణులు లక్ష్మమ్మ, జయమ్మ, కృష్ణవేణి, ఇందిరా బాయ్, కాలనీ పెద్దలు యువజన నాయకులు మహిళా సోదరులు మరియు కాలనీలోని ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ప్రజాహిత ఎన్జీవో హెడ్ కొండపల్లి జయశంకర్ మాట్లాడుతూ వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఐక్యరాజ్యసమితి వారు హిమనీ నదాలు కాపాడండి అనే థీమ్ ని తెలియజేస్తున్నారు పర్యావరణాన్ని కాపాడినప్పుడే మంచు దిబ్బలు కాపాడబడతాయి హీమనీ నదాలు కరిగిపోయాయి అంటే భూమిపైన నీటి సాంద్రత నీటి యొక్క లభ్యత తక్కువవుతుంది తద్వారా నీటి కరువు వచ్చే పరిస్థితులు ఏర్పడతాయి వాటర్ బోర్డ్ సిబ్బంది మరియు ప్రజాహిత సభ్యులు పవన్ కుమార్, ఆదర్శ్ , క్రాంతి ఎన్జీవో జయశంకర్ పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పి.గోవర్ధన్ రెడ్డి హ్యాట్రిక్ విజయం



సత్యమేవ జాయతే - కూకట్‌పల్లి
కూకట్‌పల్లి : కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పి.గోవర్ధన్ రెడ్డి మూడోసారి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించారు. గురువారం కూకట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్ లో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో పి.గోవర్ధన్ రెడ్డి సమీప ప్రత్యర్థి శ్రీనివాస్ రెడ్డి పై 96 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.
బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా కే. భీమయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎ.సుదర్శన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎస్. హర్షవర్ధన్ రెడ్డి, కోశాధికారిగా సైఫుల్ల షరీఫ్, లైబ్రరీ సెక్రటరీగా ఎం. లావణ్య, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా కే.సురేష్, మహిళా సెక్రటరీగా బీవీఎన్ఎల్ లత, కమిటీ సభ్యులుగా జే. అఖిలరావు, తన్నీరు శ్రీకాంత్, బి. అర్చన గౌడ్, జె.భాను ప్రసాద్, జె.కళ్యాణి, ఏం.పద్మావతి, యు.రామకృష్ణ లు విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ%ౌ% ఏడాది పదవీకాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని అన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి పాటు పడతామని, కోర్టు కాంప్లెక్స్‌లో సదుపాయాల కల్పన కృషి చేస్తామని తెలిపారు. నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన న్యాయవాదులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు అవ్వొద్దు : సినీనటుడు సుమన్



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరబాద్ : విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని సినీ నటుడు సుమన్ తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని హైదరాబాద్ టెక్నో స్కూల్ 14వ వార్షికోత్సవంలో పాల్గొని కరస్పాండెంట్ రఘురాం రెడ్డి, ప్రిన్సిపాల్ కవిత లక్ష్మీలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.
అనంతరం సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ.. విద్యార్థులు సన్మార్గంలో పయనించాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడితే బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని చెప్పారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని అన్నారు. ప్రాథమిక విద్యనే పునాది రాయి అని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని పేర్కొన్నారు.
అనంతరం రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని కోరారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని సూచించారు. హైదరాబాద్ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కవిత లక్ష్మి, రంగారెడ్డి జిల్లాలో గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల సంఘం అధ్యక్షుడు నారాయణరెడ్డి, కోశాధికారి మహేందర్ రావు, నోబుల్ హైస్కూల్ కరస్పాండెంట్ బైరు కొండల్ రెడ్డి , మహేందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో పర్యటించిన సీపీ సీవీ ఆనంద్





సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గురువారం అర్ధరాత్రి పాతబస్తీలో పర్యటించారు. రంజాన్ మాసంలో చివరి శుక్రవారం శబ్ ఏ కదర్ జగ్నే కీ రాత్‌ను పురస్కరించుకొని గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత పోలీస్ ఉన్నత అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా దుకాణాల వారితో సీవీ ఆనంద్ పలు అంశాలపై ముచ్చటించారు. చివరి శుక్రవారం పురస్కరించుకొని ప్రార్థనల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గత నెల 19న కూడా సైదాబాద్, సంతోశ్‌నగర్ తదితర ప్రాంతాల్లో సీవీ ఆనంద్ పర్యటించారు. శివరాత్రి, షబ్-ఎ-మెరాజ్ (జగ్నే కీ రాత్) పండుగలు ఒకే రోజు రావడంతో శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు ఇతర సీనియర్ అధికారులతో కలిసి విధులు నిర్వహించారు.

# మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ధర్నా..

సత్యమేవ జయతే - భద్రాచలం
భద్రాచలం : భద్రాచలం ప్రభుత్వ దవాఖాన వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకున్నది. భవనం కుప్పకూలిన ఘటనలో శిథిలాల కిందపడి చనిపోయిన మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కుల సంఘాలు, వామపక్ష, కుల సంఘా నాయకులు, తాపీమేస్త్రి ఉపేందర్ బంధువులు ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబాలకు రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాతే మృతదేహాలకు పోస్టుమార్టం చేయాలని ప్రభుత్వ దవాఖాన మార్చురీ ఎదుట ధర్నాకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు హాస్పిటల్‌కు చేరుకున్నారు. వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. శ్రీపతి సేవా ట్రస్టు పేరిట భద్రాచలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఆరు అంతస్థుల భవనం బుధవారం కూలిన ఘటన విషాదాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే. శిథిలాల కింద చిక్కుకుని తాపీమేస్త్రి ఉపేందర్, కార్మికుడు కామేశ్వర్‌రావు మృతిచెందారు. గురువారం శిథిలాల్లో చిక్కుకుపోయిన తాపీమేస్త్రి కామేశ్వర్‌రావును అధికారులు ప్రాణాలతో బయటకుతీశారు. కానీ అప్పటికే కాలు, చెయ్యి నుజ్జునుజ్జయి, తీవ్ర రక్తస్రావం జరిగిన కామేశ్వర్‌రావు దవాఖానకు తరలించిన వెంటనే ప్రాణాలు వదిలాడు. శుక్రవారం ఉదయం ఉపేందర్ మృతదేహాన్ని శిథిలాల కిందినుంచి రెస్క్యూ సిబ్బంది వెలికి తీసింది. పోస్టుమార్టం అనంతరం ఉపేందర్ డెడ్‌బాడీని ఆయన కుటుంబ సభ్యులకు అందజేయనున్నారు.



# టమాట డమాల్.. రైతులకు దక్కేది కిలోకి 2 నుంచి 6 మాత్రమే

సత్యమేవ జయతే - చేవెళ్ళ
చేవెళ్ళ : టమాట పంట రైతుల కంట కన్నీరు తెప్పిస్తోంది. దిగుబడి పెరిగి కష్టాలు తీరుతాయని ఆశించిన రైతులు మార్కెట్లో ధరలు చూసి ఆవేదన చెందుతున్నారు. దాదాపు ఏడెనిమిది నెలల నుంచి టమాట ధర పతనమై రైతుల జీవితాల్లో తీవ్ర అందోళనను కలిగిస్తున్నది. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. మార్కెట్లో రైతులకు కిలో రూ.2 నుంచి రూ.6 మించి పలకడం లేదు. ఈ ధరలతో లాభాల గురించి దేవుడెరుగు కనీసం పెట్టుబడులైన వాస్తే చాలని రైతులు బావిస్తున్నారు. ఆశించిన మేర ధరలు లేకపోవడంతో రైతులు పొలాలోనే వదిలి వేస్తున్నారు. మార్కెట్‌కు తీసుకొచ్చిన 25 కిలోల టమాట బాక్స్ ధర రూ.50 నుంచి 150 మాత్రమే పలుకుంది. ఈ ధరలతో తమకు గిట్టుబాటు ధర కూడా కావడం లేదని రైతులు దిగాలు చెందుతున్నారు. నష్టాలే తప్ప లాభాలు లేవని వాపోతున్నారు. టమాట ఎకరా సాగుకు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులకు రూ.70 నుంచి రూ.80 వేల వరకు రైతులు ఖర్చు చేస్తున్నా.. ప్రస్తుతం మార్కెట్లో కిలో రూ.2నుంచి రూ.6 వరకు ధర పలుకుతుండంతో రైతులకు నష్టాలే తప్ప లాభాలు లేవు. కనీసం 25 కిలోల టమాట బాక్స్ రూ.400 నుంచి రూ.500ల వరకు పలికితే రైతులకు పెట్టుబడితో పాటు లాభాలు వస్తాయి. కానీ చిల్లర వ్యాపారులు మాత్రం కిలో టమాట రూ.10 నుంచి రూ.20 అమ్ముతున్నారు. రైతులకు మాత్రం పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో వ్యవసాయం చేయడానికి వెనుకాడుతున్నారు. ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

టమాటకు ధరల లేక నష్టపోయిన రైతులు..
టమాట ధరలు మార్కెట్లో ఎప్పుడైతే పెరుగుతాయో అప్పుడే అకు కూరలతో పాటు ఇతర కూరగాయలకు మంచి డిమాండ్ ఉంటుందని మార్కెట్ ఏజెంట్ రాఘవేందర్‌గుప్తా అన్నారు. చేవెళ్ల వ్యవసాయ మార్కెట్‌లోకి ఎక్కువగా టమాటా రైతులు వస్తుంటారు.



ఏడు, ఎనిమిది నెలలుగా ధరలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఇప్పుడు ఉన్న ధరలతో రైతులకు నష్టాలే తప్ప లాభాలు రావని చెప్పారు.

పెట్టిన పెట్టుబడులు రాలేదు..
రెండు ఎకరాల పొలంలో టమాట సాగు చేశానని, కూలీ, రవాణా ఖర్చులు కూడా రాలేవని బందయ్య అనే రైతు వాపోయారు. మార్కెట్లోకి టమాటలు తీసుకొద్దమనుకుంటే రవాణా ఖర్చులు కూడా అధికమయ్యాయి. ధరలు పెరుగుతాయని చూసినా ప్రజయోజనం లేదు. పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదు. టమాట రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు.
రూ. లక్ష 40 వేల పెట్టుబడి పెట్టి రెండు ఎకరాల పొలంలో టమాట పంట సాగు చేశానని, పంటదిగుబడి బాగనే ఉంది కానీ ధర మాత్రం లేదని చెర్లగూడేనికి చెందిన వెంకటయ్య అనే రైతు అన్నారు. 25 కిలోల టమాట బాక్స్ రూ.50 నుంచి 150 పడుతుందని చెప్పారు. ఈ ధరకు టమాటలు తెంపితే కనీసం కూలీల ఖర్చులు కూడా మిగలక పోగా చేతి నుంచి డబ్బులు కటిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం టమాట రైతులను ఆదుకోవాడానికి శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

# నర్సాపూర్ కాంగ్రెస్‌లో లుకలుకలు.. సీనియర్ నేతపై కేసు పెట్టిన జూనియర్స్

సత్యమేవ జయతే - నర్సాపూర్
నర్సాపూర్ : నర్సాపూర్ కాంగ్రెస్‌లో జూనియర్స్ వర్సెస్ సీనియర్స్ మధ్య లుకలుకలు భగ్గుమంటున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పార్టీ గ్రామ అధ్యక్షుడిపై కొత్తగా కాంగ్రెస్‌లోకి వచ్చిన నాయకులు కేసు పెట్టి అరెస్ట్ చేయించారు. వివరాల్లోకి వెళితే.. నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామానికి చెందిన మధుగౌడ్‌ను నూతనంగా కాంగ్రెస్‌లోకి వచ్చిన కార్యకర్తలు అక్రమంగా అరెస్ట్ చేయించారు.
ఈ సందర్భంగా మధుగౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా చిన్నచింతకుంటలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో తన ఫొటో వేయలేదన్నారు. ఇదే విషయాన్ని పార్టీ మండల అధ్యక్షుడి దృష్టికి తీసుకుపోగా అదే గ్రామానికి చెందిన కొందరు కార్యకర్తలు ఫ్లెక్సీని చింపివేసి తనపై అక్రమంగా కేసు పెట్టారని మధుగౌడ్ ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీసులు తనను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లకుండా గ్రామ శివారులోకి తీసుకెళ్లి ఫ్లెక్సీ ఎందుకు చింపావని, వారి దగ్గర ఆధారాలు ఉన్నాయని తెలిపారు.



రాత్రి 8.30 గంటల సమయంలో పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లి రాత్రి 12 గంటలకు వదిలిపెట్టారని తెలిపారు. 15 ఏండ్లుగా కాంగ్రెస్‌లో పనిచేస్తున్నానని, ఫ్లెక్సీని ఎందుకు చింపుతానని ఆవేదన వ్యక్తం చేశాడు. సీనియర్ నాయకులపై ఇలాంటి అక్రమ కేసులు పెట్టకుండా చూడాలని కాంగ్రెస్ నియోజకవర్గ, రాష్ట్ర నాయకులను కోరారు. సొంత పార్టీ నేతలపైనే కేసులు పెట్టడం ఏమిటని పలువురు చర్చించుకున్నారు.

## నైట్ బీట్స్, పెట్రోలింగ్ సర్ప్రైజ్ చెక్.

### నైట్ బీట్స్, పెట్రోలింగ్ సర్ప్రైజ్ చెక్.

### జగ్నికా రాత్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పికెట్స్ ఏర్పాటు.

సత్యమేవజయతేబినారాయణఖేడ్గురువారం మధ్య రాత్రి సంగారెడ్డి పట్టణంలో పలు ప్రాంతాలను సందర్శించి, ప్రజలతో మాట్లాడిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్. జగ్నికా రాత్ సందర్భంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ఏర్పాటు చేసిన పికెట్స్, బీట్ లను జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్. గురువారం మధ్య రాత్రి సర్ప్రైజ్ చెక్ చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాలను సందర్శించిన జిల్లా ఎస్పీ ముస్లిం సోదారులతో మాట్లాడి, వారి ఆచార్య సాంప్రదాయాల గురించి తెలుసుకున్నారు. అన్ని మతాలకు చెందిన పండగలను కలిసి జరుపుకోవాలని, ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించి, మత సామరస్యాన్ని చాటాలని ఎస్పీ సూచించారు.
అనంతరం బీట్స్ పికెట్స్ ను చెక్ చేస్తూ.. విధి నిర్వాహణలో




సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి శాంతి భద్రతల సమస్యల తలెత్తడానికి అవకాశం ఉన్న వెంటనే సంభందిత అధికారులకు సమాచారం అందించాలని సూచిస్తూ.. త్వరగా స్పందించడం ద్వారా సమస్యను జటిలంకాకుండా నివారించవచ్చు అన్నారు. సంఘవిద్రోహ శక్తులు ఎవరైన జిల్లాలో శాంతి భద్రతలకు




విఘాతం కలిగిస్తే సహించేదిలేదని, అట్టి వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

# పది మంది వ్యక్తులకు హెచ్ఐవీ.. షేరింగ్ డ్రగ్ సిరంజ్‌ల ద్వారా వ్యాప్తి



సత్యమేవ జయతే - తిరువనంతపురం తిరువనంతపురం : పది మంది వ్యక్తులకు హెచ్ఐవీ సోకింది. డ్రగ్ వినియోగానికి వ్యతిరేకంగా చేపట్టిన ప్రచారంలో భాగంగా హెచ్ఐవీ టెస్ట్ నిర్వహించగా ఇది బయటపడింది. షేరింగ్ డ్రగ్ సిరంజ్‌ల ద్వారా హెచ్ఐవీ వ్యాపించినట్లు నిర్ధారణ అయ్యింది. కేరళలోని మలప్పురం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా కేరళ ప్రభుత్వం ప్రచారం చేపట్టింది. ఇందులో భాగంగా కేరళ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యలో వైద్య పరీక్షలు చేశారు. డ్రగ్స్ వినియోగించే వ్యక్తులు, సెక్స్ వర్కర్లతో సహా హై రిస్క్ గ్రూపుల వ్యక్తులకు స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహించారు. దీంతో పది మందికి హెచ్ఐవీ సోకినట్లు నిర్ధారణ అయ్యింది. కాగా, షేరింగ్ డ్రగ్ సిరంజ్‌ల ద్వారా పది మందికి హెచ్ఐవీ సోకినట్లు తెలిసిందని మలప్పురం జిల్లా వైద్యాధికారిణి ఆర్ రేణుక తెలిపారు. ఈ నేపథ్యంలో వారి కాంటాక్ట్‌లను గుర్తించి టెస్ట్ చేస్తున్నట్లు చెప్పారు. హైఐవీ పాజిటివ్‌గా వచ్చిన వారిలో కొందరు వలస కార్మికులు కూడా ఉన్నారని వెల్లడించారు. డ్రగ్స్ వాడే వారు ఈ వైరస్ బారిన పడటంతోపాటు వారి ద్వారా వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. దీని వల్ల హెచ్ఐవీ కేసులు పెరిగే అవకాశం ఉన్నదని హెచ్చరించారు.

# శ్రీ దుర్గా భవాని అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్ శంకరంపేట్ మండల కేంద్రంలో శ్రీ దుర్గా భవాని అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం ఎమ్మెల్యేగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి సన్మానించి ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితో పాటు మధుసూదన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నారా గౌడ్ మాజీ సర్పంచ్ శంకరంపేట్ మండల ముఖ్య నాయకులు, భక్తులు పాల్గొన్నారు

# రోజూ మొలకలను తింటే ఎన్ని అద్భుతాలు జరుగుతాయో తెలుసా..? షాకవ్వాల్సిందే..!

!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు ప్రస్తుతం మన జీవన విధానం పూర్తిగా యాంత్రికం అయిపోయింది. దీని వల్ల చాలా మంది అధిక బరువు బారిన పడుతున్నారు. దీన్ని తగ్గించుకునేందుకు అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. చాలా మందికి అందం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగిందనే చెప్పాలి. ఆరోగ్య సూత్రాలను పాటిస్తున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. అయితే వ్యాయామం చేయడం, ఇతర సూచనలు పాటించడం చేస్తుంటారు. కానీ పోషకాల విషయంలోనే సరైన ఆహారాన్ని తీసుకోరు. ఆరోగ్యం కోసం పోషకాలు కలిగి ఉండే ఆహారాలను తీసుకోవడం తప్పనిసరి. పోషకాల విషయానికి వస్తే మొలకల్లో ఉన్నన్ని పోషకాలు ఇతర ఏ ఆహారాల్లోనూ ఉండవనే చెప్పాలి. మొలకలను తినాలని చాలా మంది సూచిస్తుంటారు కూడా. పోషకాహార నిపుణులు కూడా ఇదే విషయం చెబుతుంటారు.

ఇలా తయారు చేయాలి..

శనగలు, పల్లీలు, మెంతులు, అవిసె గింజలు, బార్లీ గింజలు, పెసలు వంటి అనేక దినుసులు, గింజలు, విత్తనాలు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో పెసలను చాలా సులభంగా మొలకెత్తించి తినవచ్చు. ఒక రాత్రంతా పెసనలను నానబెట్టాలి. సుమారుగా 12 గంటల పాటు పెసలు నానిన తరువాత వాటిని తీసి ఒక శుభ్రమైన వస్త్రంలో వేసి మూటకట్టాలి. దీన్ని చీకటిగా ఉన్న ప్రదేశంలో పెట్టాలి. పొడి వాతావరణం ఉండాలి. ఇలా చేస్తే 1 నుంచి 2 రోజుల్లో మొలకలు వస్తాయి. ఇలా అన్ని రకాల గింజలను మొలకెత్తించి తినవచ్చు. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. మొలకలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తుంది.

నేరుగా తినకూడదు..

మొలకల్లో ఉండే ఫైబర్ బరువు తగ్గేందుకు కూడా సహాయ పడుతుంది. మొలకలను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. మొలకలతో వంటలు, సలాడ్స్ వంటివి చేసుకుని కూడా తినవచ్చు. మొలకలు తయారయ్యాక నేరుగా అలాగే తినకూడదు. ముందుగా వాటిని కాస్త కడగాలి. లేదంటే బ్యాక్టీరియా ఉంటుంది. ఇది నేరుగా మన శరీరంలోకి చేరుతుంది. ఆరోగ్య సమస్యలను కలగజేస్తుంది. మొలకలు తయారు అయ్యాక వాటిని కడిగి నీళ్లు లేకుండా చేసి పెనంపై కాస్త వేయించి తినాలి. లేదా అందులోనే కాస్త కారం,ఉప్పు చల్లి తినవచ్చు. మొలకల్లో విటమిన్లు ఎ, బి1, సి, బి6, కె ఉంటాయి. వీటితోపాటు క్యాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, మెగ్నీషియం, పొటాషియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి.

అనేక పోషకాలు..

మొలకల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఫోలేట్ కూడా అధికంగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు శరీర నిర్మాణానికి దోహదం చేస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మొలకలను తింటే విటమిన్ ఎ సమృద్ధిగా లభిస్తుంది. ఇది కంటి చూపును పెంచడంతోపాటు కంటి సమస్యలను తగ్గిస్తుంది. మొలకల్లో అనేక ఎంజైమ్స్ ఉంటాయి. ఇవి మన శరీరానికి శక్తి అందేలా చూస్తాయి. దీని వల్ల ఉదయం మొలకలను తింటే రోజంతా చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. ఎప్పుడూ నీరసం, అలసట అనేవి రావు. మొలకల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. నాన్ వెజ్ తినలేని వారికి మొలకలు ఒక వరం అనే చెప్పవచ్చు ఇవి శరీరానికి శక్తిని అందించడంతోపాటు కండరాల నిర్మాణానికి దోహదం చేస్తాయి. ఇలా మొలకలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# మీరు జుట్టుకు ఏ హెయిర్ ఆయిల్‌ను వాడుతున్నారు..? జుట్టు స్థితిని బట్టి ఎలాంటి ఆయిల్‌ను వాడితే మంచిది..?



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు శిరోజాల సంరక్షణకు ప్రస్తుతం అందరూ ప్రాధాన్యతను ఇస్తున్నారు. స్త్రీలే కాదు పురుషులు కూడా తమ కురులను అందంగా మార్చుకుంటున్నారు. అయితే అన్నీ బాగానే పాటిస్తుంటారు కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనే సరైన జాగ్రత్తలు తీసుకోరు. దీంతో జుట్టు సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. అలాగే ఈ ఆయిల్ వల్ల చర్మం కూడా జిడ్డుగా మారుతుంది. ఇక కొందరు ఎప్పుడు పడితే అప్పుడే హెయిర్ ఆయిల్‌ను అప్లై చేస్తుంటారు. కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. అప్పుడే శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. మన జుట్టుకు అన్ని ఆయిల్స్ సరిపోవు. ఎలాంటి హెయిర్ ఆయిల్ ఎవరికి మేలు చేస్తుంది.. అన్న వివరాలను తెలుసుకుని అప్పుడు ఆయిల్‌ను ఉపయోగించాలి. దీంతో మంచి ఫలితాలు రాబట్టవచ్చని బ్యూటిషియన్లు చెబుతున్నారు. ఇక ఎలాంటి ఆయిల్‌ను జుట్టుకు వాడితే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

కొబ్బరినూనె..

సాధారణంగా కొబ్బరినూనెను అధిక శాతం మంది జుట్టుకు వాడుతుంటారు. ఇది జుట్టు కుదుళ్ల లోపలికి కూడా వెళ్లగలదు. దీంతో శిరోజాలకు పోషణ లభిస్తుంది. కొబ్బరినూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. దీని వల్ల తలలో ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ కారణంగా చుండ్రు సమస్యతో బాధపడేవారు కొబ్బరినూనెను వాడితే మంచి ఫలితం ఉంటుంది. ఈ నూనెలో మన జుట్టుకు అవసరం అయ్యే ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. అలాగే విటమిన్లు ఇ, కెలతోపాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవన్నీ జుట్టుకు పోషణను అందిస్తాయి. కొబ్బరినూనెను జుట్టుకు వాడుతుంటే శిరోజాలు సుతి మెత్తగా మారుతాయి. శిరోజాల ఎదుగుదలకు కొబ్బరినూనె ఎంతో సహాయం చేస్తుంది.

జొజొబా ఆయిల్..

మార్కెట్‌లో మనకు జొజొబా ఆయిల్ కూడా లభిస్తుంది. జొజొబా అనే మొక్కకు చెందిన గింజల నుంచి ఈ నూనెను తీస్తారు. ఈ మొక్కలు అమెరికాలోని ఎడారుల్లో పెరుగుతాయి. ఈ విత్తనాలను డీర్ నట్స్‌అని కూడా పిలుస్తారు. అమెరికన్లు తమ జుట్టుకు ఎక్కువగా జొజొబా ఆయిల్‌ను ఉపయోగిస్తుంటారు. జుట్టు బాగా పొడిగా మారిన వారు, తరచూ తలంతా పొడిగా మారుతున్న వారు ఈ నూనెను వాడాలి. జిడ్డు చర్మం అయ్యే వారు ఈ నూనెను వాడకూడదు. ఇక శిరోజాల సంరక్షణకు ఆలివ్ ఆయిల్ కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది జుట్టును మంచి కండిషనింగ్‌లో ఉంచుతుంది. గ్రీకులు ఆలివ్ ఆయిల్‌ను అధికంగా ఉపయోగిస్తారు. జుట్టు బాగా పలుచగా ఉన్నవారు, జుట్టు బాగా రాలిపోతున్న వారు ఆలివ్ ఆయిల్‌ను వాడితే మేలు జరుగుతుంది. ఇది శిరోజాల పెరుగుదలకు కావల్సిన పోషణను అందిస్తుంది.

ఆముదం..

మన పెద్దలు ఎంతో పూర్వం కాలం నుంచి ఆముదాన్ని జుట్టుకు ఉపయోగిస్తున్నారు. దీని వాసన కారణంగా చాలా మంది దీన్ని జుట్టుకు ఉపయోగించరు. కానీ దీన్ని తలకు మర్దనా చేసి 2 గంటల పాటు ఉండి తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే శిరోజాలు నల్లగా మారుతాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా ఉంటుంది. ఆముదంతో ఇలా మసాజ్ చేస్తుంటే తలపై ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఆముదం జుట్టుకు పెట్టడం ఇష్టం లేని వారు ఇలా మసాజ్ చేస్తే చాలు. ఎంతో ప్రయోజనం పొందవచ్చు. అలాగే బాదం నూనె కూడా జుట్టుకు ఎంతో మేలు చేస్తుంది. ఇది జిడ్డు లేని నూనె. జిడ్డు చర్మం ఉన్నవారు ఈ నూనెను తలకు వాడాలి. ఇది జుట్టుకు అవసరం అయిన పోషకాలను అందిస్తుంది. ఈ ఆయిల్‌ల ఓలిక్ యాసిడ్, లినోలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి శిరోజాలను సంరక్షిస్తాయి. జుట్టును ఇన్‌ఫెక్షన్ నుంచి రక్షిస్తాయి. ఇలా జుట్టు రకం, చర్మాన్ని బట్టి ఎవరికి తగిన హెయిర్ ఆయిల్‌ను వారు వాడితే అన్ని రకాలుగా ప్రయోజనాలను పొందవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# "ముగ్గురు పిల్లలకు విషమిచ్చి చంపిన కన్నతల్లి?



సత్యమేవ జయతే- అమీన్పూర్

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో విషాదం చోటు చేసుకుంది, అనుమానాస్పద స్థితిలో ఒకే కుటుంబంలో ముగ్గురు చిన్నారులు మృతి చెందారు.హొ

సంగారెడ్డి జిల్లాహొఅమీన్ పూర్ లోని స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఓ మహిళ తన ముగ్గురు బిడ్డలకు గురువారం రాత్రి పెరుగన్నంలో విషం కలిపి తినిపించి అనంతరం తానూ తీసుకుంది. దీంతో ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. తల్లిని ఆసుపత్రికి తరలించగా ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

నిన్న రాత్రి రజిత అనే మహిళ తన ముగ్గురు పిల్లలు సాయికృష్ణ(12), మధుప్రియ(10), గౌతమ్ (8)లకు పెరుగన్నంలో విషం కలిపి పెట్టింది. ఆమె కూడా అదే ఆహారాన్ని తీసుకుంది.హొ

భర్త చెన్నయ్యకు మాత్రం పప్పు అన్నం పెట్టింది. పెరుగు అన్నం తిన్న ముగ్గురు పిల్లలు ఇంట్లోనే ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు పిల్లల మృతదే హాలను పోలీసులు స్వాధీ నం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రజిత పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కాగా, కుటుంబ గొడవల కారణం గానే రజిత ఈ అఘాయి త్యానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు."

# విలేకర్ పై దాడి చేసిన మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలి



సత్యమేవ జయతే జోగిపేట్ అక్రమ బియ్యం మాఫియా జోగిపేట సాక్షి,వి6 మీడియా విలేఖరుల పై దాడి చేయడం హేయమైన చర్య అని, ఈ దుర్ఘటన జర్నలిజంపై గొడ్డలి వేటని టి యూ డబ్ల్యూ జె (హెచ్ ) ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, తెంజు ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు యోగానంద రెడ్డి అన్నారు. గురువారం నాడు సంగారెడ్డి లోని డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి సత్తయ్య కు అందోల్ జర్నలిస్టుల పై జరిగిన హత్యాయత్నం చేసిన నిధులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆందోల్ జర్నలిస్టుల బృందంతో కలిసి వినతి పత్రం అందజేశారు.

గురువారం నాడు ఆందోల్ మండలం సంగుపేట శివారులో రేషన్ బియ్యాన్ని అక్రమంగా బులోరా వాహనంలో యదేచ్ఛగా తరలిస్తున్న దృశ్యాన్ని ఆందోల్ వి6 విలేఖరి అనిల్ చారి చిత్రీకరిస్తుండగా అక్కడికి బియ్యం మాఫియా గుండాలు దానిష్ పటేల్, ఎండి షకిల్, పుట్నాల ఆశం, ఇలియాస్ అనే వ్యక్తులు కార్లో వచ్చి అందులో ఉన్న లాఠీలతో కక్ష్య పూరితంగా ఇద్దరు విలేకరుల పై మూకుమ్మడి దాడి చేశారని,అందులో సాక్షి టివి విలేకరి జంగం శ్రీనివాస్ పై కర్రలతో విచక్షణారహితంగా కొట్టడంతో విలేకరి ఎడమ చెయ్యి విరిగిపోయిందని,మొఖం పై గాయాలు అయ్యాయి. ఈ విషయం ఎక్కడైనా చెబితే చంపేస్తామంటూ బెదిరిస్తూ గుండాయిజం చెలాయించారు.ఈ ఘటన పై బాధితులు జోగిపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ ఘటన పై జోగిపేట ఏస్.ఐ పాండు దర్యాప్తు చేపట్టారు.సాక్షి విలేకరి పై దాడికి పాల్పడ్డ నిందితుల పై కేసు నమోదు చేశారు.అనంతరం ఆందోల్ జర్నలిస్టులు స్పందిస్తూ ఈ ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి డిఎస్పీ సత్తయ్య గౌడ్ ను కలిసి ఫిర్యాదు చేశారు. కర్రలతో దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని విలేకరుల బృందం వినతిపత్రంలో డిమాండ్ చేశారు. దీనిపై డిఎస్పి సానుకూలంగా స్పందించి నిందితులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోగిపేట విలేకరులు పడిగేల భగత్, హెచ్ ప్రదీప్ గౌడ్, సంజీవ్ కుమార్, కాశీనాథ్, శివ రత్నం, అనిల్ చారి, దిగంబర్, సందీప్ కుమార్, రాజు, మధు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఆందోల్ మల్లేశం, దళిత సంఘాల నాయకులు జంగం మహేష్ మొగులయ్య కరుణాకర్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## కేటి దొడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణ రెడ్డి డిమాండ్



సత్యమేవ జయతే//జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం కొండాపురం గ్రామంలో మధ్యాహ్న భోజనం కార్మికులను పరిశీలించిన యువ నాయకులు గాజుల కృష్ణ

తదు అనంతరం మీడియాతో మాట్లాడుతూగద్వాల జిల్లా వ్యాప్తంగా నెలలు తరబడిగా పెండింగ్ ఉన్న గుడ్ల బిల్లులు మరియు వేతనాలు వెంటనే విడుదల చేయాలని గాజుల కృష్ణ డిమాండ్ చేశారు అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా పిల్లలకి ఇచ్చే మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీ పదివేల రూపాయలు వేతనాలు చెల్లించాలి కోరారు అదేవిధంగా ప్రతి స్కూలుకు గ్యాస్ సిలిండర్లు సబ్సిడీ ఇవ్వాలి కార్మికులకు ప్రమాద బీమా పి ఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కలిగించాలని మరియు ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

సత్యమేవ జయతే



## ఇఫ్తార్ విందులో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్
పట్టణంలోని చిగుళ్ళపల్లి గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్
రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా మహబూబ్ అలీఖాన్ నవాబ్ గారు ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు ముందుగా ప్రార్ధనలలో పాల్గొని అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపించి ఈరోజు ఉపవాస దీక్షను విరమింపచేసారు.
గ్యాక్ ట్రస్టీ గడ్డం అనన్య,మరియు వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి రమేష్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లింలు ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## కరాటే పోటీ లో తలబడిన స్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్ మంత్రి పొన్నం ప్రభాకర్..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా....గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న జాతీయ కరాటే పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
ఈ సందర్భంగా సరదాగా కరాటే పోటీలో తలబడిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు ,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వారు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే అధికారులు పాల్గొన్నారు

## సందీప్ మెడికల్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభించిన వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి రోడ్డులో గల సందీప్ మెడికల్ అండ్ క్లినిక్ నిర్వాహకులు కోటపల్లి సందీప్ కుమార్ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాటసారులకు, ప్రయాణికులకు దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. దీనికి వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 14 రోజుల పసికందుని బకెట్ నీళ్లలో వేసి చంపేసిన తల్లి



సత్యమేవ జయతే-హైదరాబాద్ - మైలార్‌దేవ్ పల్లి ఆలీ నగర్లో హృదయ విదారక ఘటన
పసికందుని బకెట్ నీళ్లలో వేసి చంపి ప్రమాదవశాత్తుగా క్రియేట్ చేసిన తల్లి
స్నానం చేసి వచ్చేసరికి బకెట్లో పసికందు పడిపోయిందని నాటకమాడిన తల్లి
తల్లే పసికందుని చంపినట్లుగా నిర్ధారించిన పోలీసులు
ఆర్థిక సమస్యలతోనే పసికందుని చంపినట్లుగా గుర్తించిన పోలీసులు భర్తకు రెండు కిడ్నీలు చెడిపోవడం.. కుటుంబ పోషణ భారంగా మారడంతో పసికందును హత్య చేసిన తల్లిపసికందు అనుమానాస్పద మృతి చేదించిన పోలీసులు
పసికందుది హత్యని తేల్చి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు:- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్



**పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు**

**-స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి**

**-నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి**

**-సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి**

సత్యమేవ జయతే- సంగారెడ్డిసంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ కేటాయించడం రాష్ట్రానికె ఆదర్శం.సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, డిఆర్డిఓ జ్యోతి తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.
దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.

నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.
కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

3 నెలలు ఫింఛన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు.

స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.
స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.
మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు.
సంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ కేటాయించడం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని, అదే మాదిరిగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో భూమి సేకరణ చేపట్టాలని అధికారులకు ఆయన తెలిపారు.మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హెూటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.
ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు.
జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్,
డి.ఈ.ఓ వెంకటేశ్వర్లు, అదనపు డిఆర్డిఓ జంగారెడ్డి, జి జి హెచ్ సూపరింటెండెంట్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక మంత్రి దామోదర్ రాజానర్సింహ




సత్యమేవ జయతే జోగిపేట్ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ, సైన్స్ %డ% టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...రంజాన్ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. జోగిపేట స్థానిక శ్రీరామ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.
రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు.
అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.
ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఆర్ డి ఓ పాండు, తహసీల్దార్ విష్ణు సాగర్,, ముస్లిం మైనారిటీ ప్రతినిధులు మీర్ గోరె ఆలీ, ముస్లిం మైనారిటీ సోదరులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ ఫీజులపై మండలిలో మరోసారి వాగ్వాదం..




సత్యమేవ జయతే-హైదరాబాద్ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులపై మండలిలో గురువారం కూడా చర్చ జరిగింది. బుధవారం జరిగిన చర్చకు కొనసాగింపుగా బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడారు.

ఫీజుల విషయంలో తీన్మార్ మల్లన్న తన పేరును ప్రస్తావించడంతోపాటు అడ్డగోలుగా ఫీజులు తీసుకుంటున్నారని అనడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. డిప్యూటీ చైర్మన్ మనుమడి అడ్మిషన్ కోసం ఓ ప్రీ ప్రైమరీ స్కూల్‌కి వెళ్తే రూ.3 లక్షలు అడిగారని సభలో స్వయంగా ఆయనే చెప్పారని ఏవీఎన్ రెడ్డి గుర్తు చేశారు. జీవో ఎంఎస్ నంబర్ 1 ప్రకారమే తమ విద్యాసంస్థలు నిర్వహిస్తున్నామన్నారు.
ఈ క్రమంలో తీన్మార్ మల్లన్న కలుగజేసుకుంటూ.. తన మాటలను రికార్డుల నుంచి తొలగించారని, మళ్లీ ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించాడు. సభ నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడుతుండడంతో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో 'యాక్షన్ తీసుకుంటే తీసుకోండి ఇబ్బంది లేదు' అని తీన్మార్ మల్లన్న వ్యాఖ్యానించారు.ఆగాఖాన్ విద్యా సంస్థలకు గత ప్రభుత్వం 100 ఎకరాలు కేటాయించిందని ఏవీఎన్ రెడ్డి తెలిపారు. తమ సొంత భవనాల్లోనే తాము విద్యాసంస్థలు నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ, ఏపీలో పనిచేస్తున్న ఉద్యోగుల స్పౌజ్ ట్రాన్స్‌ఫర్ల అంశాన్ని పరిశీలించాలని ఎమ్మెల్సీ కోదండరాం సభ దృష్టికి తెచ్చారు. కుటుంబాలు వేర్వేరు రాష్ట్రాల్లో ఉండాల్సి వస్తున్నదని, గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న నాటి నుంచీ సమస్య అలాగే ఉందన్నారు. అభ్యంతరాలను పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు.

## భార్యను చంపి.. సూట్కేసులో పెట్టిన భర్త బెంగళూరులో ఘోరం చోటుచేసుకుంది,,



సత్యమేవ జయతే -బెంగళూరు
మహారాష్ట్రకు చెందిన రాకేశ్ సంబేకర్ అనే వ్యక్తి తన భార్య (32) ను హత్య చేశాడు.

అనంతరం సూట్కేసులో కుక్కి పరారయ్యాడు. తానే చంపానని ఆమె తల్లిదండ్రులకు నిందితుడు ఫోన్లో చెప్పినట్లు సమాచారం.

వారి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని గాలించి పుణేలో పట్టుకున్నారు.

తమ మధ్య గొడవల సమయంలో భార్య తరచూ చేయిచేసుకుంటోందన్న కోపంతోనే భర్త ఈ ఘోరానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. లోకల్ టైమ్స్ న్యూస్ తెలంగాణ

# రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల ఆహ్వానం



సత్యమేవ జయతే జోగిపేట్ అక్రమ బియ్యం మాఫియా జోగిపేట సాక్షి,వి6 మీడియా విలేఖరుల పై దాడి చేయడం హేయమైన చర్య అని, ఈ దుర్ఘటన జర్నలిజంపై గొడ్డలి వేటని టి యూ డబ్ల్యూ జె (హెచ్ ) ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, తెంజు ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు యోగానంద రెడ్డి అన్నారు. గురువారం నాడు సంగారెడ్డి లోని డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి సత్తయ్య కు అందోల్ జర్నలిస్టుల పై జరిగిన హత్యాయత్నం చేసిన నిధులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆందోల్ జర్నలిస్టుల బృందంతో కలిసి వినతి పత్రం అందజేశారు.

గురువారం నాడు ఆందోల్ మండలం సంగుపేట శివారులో రేషన్ బియ్యాన్ని అక్రమంగా బులోరా వాహనంలో యదేచ్ఛగా తరలిస్తున్న దృశ్యాన్ని ఆందోల్ వి6 విలేఖరి అనిల్ చారి చిత్రీకరిస్తుండగా అక్కడికి బియ్యం మాఫియా గుండాలు దానిష్ పటేల్, ఎండి షకిల్, పుట్నాల ఆశం, ఇలియాస్ అనే వ్యక్తులు కార్లో వచ్చి అందులో ఉన్న లాఠీలతో కక్ష్య పూరితంగా ఇద్దరు విలేకరుల పై మూకుమ్మడి దాడి చేశారని,అందులో సాక్షి టివి విలేకరి జంగం శ్రీనివాస్ పై కర్రలతో విచక్షణారహితంగా కొట్టడంతో విలేకరి ఎడమ చెయ్యి విరిగిపోయిందని,మొఖం పై గాయాలు అయ్యాయి. ఈ విషయం ఎక్కడైనా చెబితే చంపేస్తామంటూ బెదిరిస్తూ గుండాయిజం చెలాయించారు.ఈ ఘటన పై బాధితులు జోగిపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ ఘటన పై జోగిపేట ఎస్.ఐ పాండు దర్యాప్తు చేపట్టారు.సాక్షి విలేకరి పై దాడికి పాల్పడ్డ నిందితుల పై కేసు నమోదు చేశారు.అనంతరం ఆందోల్ జర్నలిస్టులు స్పందిస్తూ ఈ ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి డిఎస్పీ సత్తయ్య గౌడ్ ను కలిసి ఫిర్యాదు చేశారు. కర్రలతో దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని విలేకరుల బృందం వినతిపత్రంలో డిమాండ్ చేశారు. దీనిపై డిఎస్పి సానుకూలంగా స్పందించి నిందితులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోగిపేట విలేకరులు పడిగేల భగత్, హెచ్ ప్రదీప్ గౌడ్, సంజీవ్ కుమార్, కాశీనాథ్, శివ రత్నం, అనిల్ చారి, దిగంబర్, సందీప్ కుమార్, రాజు, మధు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఆందోల్ మల్లేశం, దళిత సంఘాల నాయకులు జంగం మహేష్ మొగులయ్య కరుణాకర్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హత్యకేసులో చైనా టీనేజర్‌కు జీవితఖైదు విధించిన కోర్టు...అసలేం జరిగిందంటే..



చైనాలో క్లాస్‌మేట్ మరణానికి కారణమైన ఇద్దరు టీనేజర్లకు కోర్టు శిక్ష విధిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. వారిలో ఒకరికి జీవితఖైదు విధించింది.ఈ కేసులో నిందితుల అసలు పేర్లు కాకుండా ఇంటిపేర్లు మాత్రమే బయటకు వచ్చాయి.చైనాలోని హెబీ ప్రావిన్సుకు చెందిన జాంగ్, లీ అనే ఇద్దరు టీనేజర్లను ఈ కేసులో దోషులుగా పేర్కొన్నారు.మార్చిలో నేరం చేసినప్పుడు వారి వయస్సు 13 ఏళ్లుగా గుర్తించారు.తమ క్లాస్‌మేట్ వాంగ్‌ను చంపి, అతని డబ్బును పంచుకోవాలని వారిద్దరూ పథకం పన్నారు. వాంగ్‌ను పారలాంటి ఆయుధంతో దాడి చేసి చంపిన తర్వాత, పాడుబడిన ఒక కూరగాయల తోటలో అతడిని పాతిపెట్టారని సోమవారం కోర్టు వెల్లడించింది.ఈ ఘటనలో వారు చాలా క్రూరమైన పద్ధతులను అనుసరించారని, వారు నేరం చేసిన పరిస్థితులు చాలా నీచమైనవని కోర్టు వ్యాఖ్యానించింది.నిందితులిద్దరిలో ఒకరికి జీవిత ఖైదు, మరొకరికి 12 ఏళ్ల కారాగార శిక్ష విధిస్తున్నట్లు తీర్పు వెలువరించింది.ఈ కేసు మొదటిసారి వెలుగులోకి వచ్చినప్పుడు ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు పెల్లుబికాయి.తోటి విద్యార్థుల్లో ముగ్గురు చాలా కాలం పాటు వాంగ్‌ను వేధించారని మార్చిలో వాంగ్ కుటుంబీకులు, వారి లాయర్ ఆరోపించారు.జాంగ్, లీ అనే ఇద్దరి కారణంగా వాంగ్ ఇబ్బందులు ఎదుర్కొన్నారని కోర్టు వ్యాఖ్యానించింది.ఈ ఘటనకు సంబంధించి 'మా' అనే విద్యార్థి పేరు కూడా వినిపించింది. అయితే, అతనికి ఎలాంటి క్రిమినల్ శిక్ష విధించలేదు.మార్చి 3వ తేదీన వాంగ్‌ను స్కూటర్ మీద కూరగాయల తోటకు జాంగ్ తీసుకొచ్చారు. మరో స్కూటర్ మీద లీ, మా ఆ ప్రాంతానికి చేరుకున్నారు. వాంగ్‌ను చంపడానికి జాంగ్ రచించిన ప్లాన్ గురించి 'మా' అనే విద్యార్థికి 'లీ' చెప్పారు.నలుగురు ఆ తోటకు చేరుకోగానే జాంగ్ ఒక పారతో వాంగ్‌ను చావబాదడం మొదలుపెట్టారు. లీ అతనికి సహాయపడ్డారు. వారిద్దరు దాడి చేయడం చూసిన మా అక్కడి నుంచి పారిపోయారు.జాంగ్, లీ కలిసి బాధితుడిని పాతిపెట్టారు. తరువాత జాంగ్, వాంగ్ ఫోన్‌ను తెరిచి వీచాట్ అకౌంట్‌లోని డబ్బును తన అకౌంట్‌తో పాటు లీ అకౌంట్‌కు పంపించాడు. ఫోన్‌లోని సిమ్ కార్డు తీసేసి దాన్ని ధ్వంసం చేయాలని 'మా'కు చెప్పాడు.తర్వాత లీ, మా, జాంగ్‌లను పోలీసులు విచారించారు. మా, పోలీసులను ఘటనాస్థలానికి తీసుకెళ్లాడు.ఈ నేరంలో ప్రధాన దోషి జాంగ్ అని కోర్టు తేల్చింది. వాంగ్‌ను హత్య చేయడానికి ప్లాన్ చేసిన జాంగ్ మిగతా ఇద్దరిని ఇందులోకి లాగాడని, వాంగ్ మరణానికి అతనే మూల కారణమని కోర్టు స్పష్టం చేసింది.

అదే సమయంలో లీ కూడా ఈ నేరంలో పాల్గొని, డబ్బు తీసుకున్నాడని కోర్టు తెలిపింది.నేరాలకు పాల్పడిన మైనర్లకు వర్తించే 'కరెక్షన్ అండ్ ఎడ్యుకేషన్' పద్ధతిని 'మా' అనుసరించాలని అధికారులు చెప్పారు.సోమవారం కోర్టు ఈ టీనేజర్లకు విధించిన శిక్ష పట్ల సోషల్ మీడియాలో ప్రశంసలు వచ్చాయి. కొంతమంది మాత్రం ఈ శిక్షలు చాలా తేలికైనవని వ్యాఖ్యానిస్తున్నారు."12 ఏళ్ల జైలు శిక్ష పడిన వ్యక్తి, విడుదలై బయటకు వచ్చే సమయానికి యువకుడిగానే ఉంటాడు. అతను బయటకు వచ్చి సమాజం మీద ప్రతీకారంతో రగిలిపోవద్దని ఆశిస్తున్నా" అని వీబోలో ఒకరు వ్యాఖ్యానించారు.మరికొందరు వాంగ్ మరణానికి సంతాపం తెలిపారు."ఒక పేరెంట్‌గా ఆ పిల్లాడిని తలుచుకొని బాధపడుతున్నా" అని ఒకరు రాయగా, "ఇది చాలా బాధాకరం" అని మరొకరు వీబోలో రాశారు.

# యెమెన్‌లో మరణ శిక్ష పడిన భారతీయ నర్సు నిమిషప్రియను రక్షించవచ్చా, బ్లడ్ మనీ అంటే ఏమిటి?



నిమిష ప్రియ ఓ భారతీయ నర్సు. యెమెన్‌లో తన వ్యాపార భాగస్వామిని చంపారనే ఆరోపణలపై ఆ దేశ సుప్రీం జ్యూడిషియల్ కౌన్సిల్ ఆమెకు మరణ శిక్ష విధించింది.యెమెన్ అధ్యక్షుడు రషద్ ముహమ్మద్ అల్-అలిమి కూడా ఈ మరణ శిక్షకు ఆమోదం తెలిపారు. ఆమె మరణ శిక్షకు ఆమోదం తెలపడంతో కోచిలో నివసిస్తున్న నిమిష కుటుంబం ఆందోళన చెందుతోంది.బాధిత కుటుంబంతో చర్చలు జరిపి, నిమిషను క్షమించమని కోరే అవకాశం ఉందని ఆమె తరఫున న్యాయవాది అన్నారు. యెమెన్ షరియా చట్టాన్ని అనుసరించే దేశం.ఫొటో క్యాప్షన్,బాధిత కుటుంబానికి బ్లడ్ మనీ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని నిమిషప్రియ న్యాయవాది చెబుతున్నారు."షరియా చట్టాన్ని అనుసరించే దేశాల్లో ఒకవేళ బాధిత కుటుంబం నుంచి దోషులు క్షమాభిక్ష పొంది, ఆ కుటుంబానికి 'బ్లడ్ మనీ'(పరిహారం) చెల్లిస్తే, ఆయా ప్రభుత్వాలు మరణ శిక్షను రద్దు చేయచ్చు.బాధిత కుటుంబంతో సంప్రదింపులు జరిపి బ్లడ్ మనీని కుదిర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని నిమిష కుటుంబం తరఫున న్యాయవాది సుభాష్ చంద్రన్ అన్నారు."మేము బాధిత కుటుంబంతో చర్చలు జరపడం ముఖ్యం. కానీ, భారత ప్రభుత్వ సహకారం లేకుండా అది సాధ్యం కాదు. సొంతంగా భాదిత కుంటుంబాన్ని మేము ఆశ్రయించే అవకాశం లేదు" అని ఆయన అన్నారు.యెమెన్‌లో హూతీ రెబెల్స్ మధ్యలో అంతర్యుద్ధం మొదలైన అనంతరం, ఏప్రిల్ 2015లో రాజధాని సనాలో ఉన్న దౌత్య కార్యాలయాన్ని భారత ప్రభుత్వం అక్కడి నుంచి తరలించింది."మేం ఇప్పటికే 40,000 డాలర్లు (38 లక్షల రూపాయలు) చెల్లించాం. భాదిత కుంటుంబ తరఫు న్యాయవాదికి ఈ మొత్తాన్ని 2 విడతల్లో చెల్లించాం. మొదట 20,000 డాలర్లు (19 లక్షల రూపాయలు) ఆ తర్వాత, గత శుక్రవారమే మరో 20,000 డాలర్లు చెల్లించాం" అని నిమిష తరఫు న్యాయవాది చంద్రన్ అన్నారు."మొదటి సారి డబ్బును జిబౌటీలో ఇచ్చాం. ఆ తర్వాత, రాయబార కార్యాలయాన్ని సౌదీ అరేబియాలోని రియాద్‌కు మార్చారు. రెండోసారి డబ్బును అక్కడ చెల్లించాం" అని చెప్పారు.కానీ ఈ రోజు నిమిష ప్రియ తల్లి 57 ఏళ్ల ప్రేమ కుమారి తన కూతురు క్షమాభిక్ష పొంది తిరిగి తన దగ్గరకు రావాలని ఎదురు చూస్తున్నారు.యెమెన్‌కు వెళ్లిన మూడేళ్లకి, కోచికి తిరిగి వచ్చిన నిమిష, టామీ థామస్ అనే ఆటో డ్రైవర్‌ను పెళ్లాడారు. పెళ్లయిన తర్వాత థామస్ కూడా నిమిషతో కలిసి యెమెన్ వెళ్లారు. అక్కడ ఒక ఎలక్ట్రీషియన్‌కు అసిస్టెంట్‌గా పని చేశారు. అయితే 2012లో నిమిషకు ఒక కూతురు పుట్టాక, యెమెన్‌లో బిడ్డను పెంచడం కష్టమవుతుందని, థామస్ పాపతో కలిసి భారత్‌కు తిరిగి వచ్చేశారు.రెండేళ్ల తర్వాత, 2014లో ఒక బిజినెస్ పార్టనర్‌తో నిమిష సొంతంగా ఒక క్లినిక్‌ను ప్రారంభించారు. యెమెన్‌లో ఒక వ్యాపారాన్ని ప్రారంభించాలంటే స్థానికులు కచ్చితంగా భాగస్వామిగా ఉండాలి.నిమిషకు తలాల్ అబ్దో మాహ్ది అనే వ్యక్తి స్థానిక వ్యాపార భాగస్వామిగా ఉన్నారు.దిల్లీ హైకోర్టులో దాఖలైన పిటిషన్ ప్రకారం నిమిష కూతురి బాప్టిజం కోసం భారత్‌కు వచ్చినప్పుడు, మాహ్దిి కూడా ఆమెతో వచ్చారు. నిమిష ఇంటికి వెళ్ళినప్పుడు తన పెళ్లి ఫోటోలను మాహ్ది దొంగిలించారు. తరువాత నిమిషతో తనకి పెళ్లయినట్లు చిత్రీకరించారు.నిమిషను చిత్రహింసలు పెట్టి, క్లినిక్ ఆదాయం మొత్తం అక్రమంగా తీసేసుకునేవారనే ఆరోపణలు మాహ్ది మీద ఉన్నాయి."

అంతర్యుద్ధం మొదలైనప్పుడు, భారత ప్రభుత్వం యెమెన్‌కు రాకపోకలు నిలిపేసింది. అప్పటి నుంచి మాహ్ది ప్రవర్తనలో మార్పు రావడం మొదలైంది. నిమిష యెమెన్‌లో క్లినిక్ తెరిచేందుకు అక్కడక్కడ కొన్ని అప్పులు చేశారు. కాబట్టి ఆ దేశాన్ని విడిచి రాలేకపోయింది. కానీ, మాహ్ది మా ఇంటికి వచ్చినప్పుడు మా అందరితో మంచిగా కలిసిపోయాడు. ఆయనకి భార్య పిల్లలు ఉన్నారు" అని నిమిష భర్త థామస్ బీబీసీతో చెప్పారు.

మాహ్దికు హానికరమైన మోతాదులో మత్తు మందు ఇచ్చి, తన మృతదేహాన్ని ఛిద్రం చేశారన్న ఆరోపణలు ఎదుర్కొని, 2017లో నిమిష జైలుకు వెళ్లారు.నిమిష భర్త ఇప్పుడు కోచిలో ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నారు."మా అమ్మాయి డిసెంబర్ 27న 13వ పుట్టిన రోజు జరుపుకుంది. అమ్మతో మీరెవరైనా మాట్లాడారా? అని అడుగుతుంది. పాపకు రెండేళ్లు ఉన్నపటి నుంచి వాళ్ల అమ్మని చూడలేదు. చేయని నేరానికి అమ్మ జైలులో ఉందమ్మా అని చిన్నప్పుడు నచ్చచెప్పాం. నేను ఆటో నడుపుతున్నప్పుడు ఆమెను చూసుకునేవాళ్లు లేక పాపను హాస్టల్‌లో చేర్పించాం" అని థామస్ చెప్పారు. నిమిషతో పాప మాట్లాడుతుంది. అమ్మ ఎప్పుడు వస్తుంది అనేదే ఆమె మొదటి ప్రశ్న. వాళ్ళమ్మకి ఫోన్ చేయడం మరిచిపోతే నాపై కోప్పడుతుంది. తల్లి ప్రేమను నా కూతురు పొందలేకపోతోంది. పాపకి తల్లి ప్రేమ అవసరం" అని ఆయన అన్నారు."నిన్న మధ్యాహ్నమే నా భార్యతో మాట్లాడాను. కొద్దిసేపటి తరువాత సాయంత్రం, యెమెన్ అధ్యక్షుడు మరణ శిక్ష ఆమోదం తెలిపినట్లు వార్త తెలిసింది." అని చెప్పారు."నిమిష ఫోన్ చేసిన ప్రతిసారీ, పాప ఏం చేస్తుంది? ఎలా ఉంది? అని అడుగుతుంది. ఆమె జైలులో ఉంది. బయట పరిస్థితులేవీ ఆమెకు తెలియవు" అని థామస్ అన్నారు.బాధిత కుటుంబానికి ఇచ్చిన 'బ్లడ్ మనీ' 'సేవ్ నిమిష ఇంటర్నేషనల్ కౌన్సిల్' ద్వారా సమకూర్చినవి.యెమెన్ చట్టాల వల్ల థామస్ కానీ, సేవ్ నిమిష ఇంటర్నేషనల్ కౌన్సిల్ కానీ బాధిత కుటుంబాన్ని నేరుగా ఆశ్రయించలేవు."అంతర్యుద్ధం వల్ల బాధిత కుటుంబాన్ని కలుసుకోలేకపోయాం. అక్కడ చట్టం ప్రకారం, ఎవరిదైనా ప్రాణం పోతే, దోషికి మరణ శిక్ష తప్పదు

### పచ్చటి అడవిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం దారుణం

**- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

**- మండల వ్యాప్తంగా 52వ రోజు కొనసాగుతున్న నిరసనలు**

-




సత్యమేవ జయతే- గుమ్మడిదలపచ్చటి పొలాల వాతావరణంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం దారుణమని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి ప్యారా నగర్ వద్ద డంపింగ్ యార్డ్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా రైతులు, మండల ప్రజల నిరసనలు శుక్రవారానికి 52వ రోజుకు చేరుకున్నాయి. పచ్చని అడవిలో చెత్త వేస్తే పంటలు దెబ్బతిని, భూగర్భజలాలు కలుషితం అవుతాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "డంపింగ్ యార్డ్ వల్ల పర్యావరణ హాని జరుగుతుంది అన్నారు. పచ్చటి పొలాల మధ్యలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ సర్పంచులు నరసింహారెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి,సురభి నాగేందర్ గౌడ్, దోమడుగు బాల్ రెడ్డి, జగ్గారెడ్డి బాల్రెడ్డి, లక్ష్మీనారాయణ, గోపాల్, రమేష్, శంకర్

## పెట్టుబడిదారులకు అలెర్ట్.. ఆ స్కీమ్ నిలిపేస్తున్నట్లు కేంద్రం ప్రకటన..!



మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్ (జీఎంఎస్)ను నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇటీవల ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే బ్యాంకులు తమ స్వల్పకాలిక బంగారు డిపాజిట్ పథకాలను (1-3 సంవత్సరాలు) కొనసాగించవచ్చని పేర్కొంది. నవంబర్ 2024 వరకు జీఎంఎస్ కింద దాదాపు 31,164 కిలోగ్రాముల బంగారాన్ని సమీకరించారు.

దీర్ఘకాలంలో బంగారం దిగుమతిపై దేశం ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు ఉత్పాదక ప్రయోజనాల కోసం దాని వినియోగాన్ని సులభతరం చేయడానికి దేశంలోని గృహాలు, సంస్థల వద్ద ఉన్న బంగారాన్ని సమీకరించడం కోసం సెప్టెంబర్ 15, 2015న గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్‌ను ప్రకటించింది. సాధారణంగా జీఎంఎస్ 3 భాగాలను కలిగి ఉంటుంది. స్వల్పకాలిక బ్యాంక్ డిపాజిట్ (1-3 సంవత్సరాలు), మధ్యకాలిక ప్రభుత్వ డిపాజిట్ (5-7 సంవత్సరాలు), దీర్ఘకాలిక ప్రభుత్వ డిపాజిట్ (12-15 సంవత్సరాలు)గా విభజించారు.

గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్ పనితీరు, మారుతున్న మార్కెట్ పరిస్థితుల పరిశీలన ఆధారంగా మార్చి 26, 2025 నుంచి జీఎంఎస్‌కు సంబంధించిన మీడియం టర్మ్, లాంగ్ టర్మ్ గవర్నమెంట్ డిపాజిట్ భాగాలను నిలిపివేయాలని నిర్ణయించామని ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. జీఎంఎస్ కింద బ్యాంకులు అందించే స్వల్పకాలిక బ్యాంక్ డిపాజిట్లు ఆయా బ్యాంకుల అభీష్టానుసారం కొనసాగుతాయని పేర్కొంది. అయితే ఈ స్కీమ్ అమలు విషయంలో రిజర్వ్ బ్యాంక్‌ను సంబంధించిన వివరణాత్మక మార్గదర్శకాలు అనుసరించాల్సి ఉంటుంది. మార్చి 26, 2025 నుంచి జీఎంఎస్‌కు సంబంధించిన ఎంఎల్‌టీజీడీ భాగాల కింద నియమించబడిన కలెక్షన్ అండ్ ప్యూరిటీ టెస్టింగ్ సెంటర్ (సీపీటీసీ) లేదా జీఎంఎస్ మొబిలైజేషన్, కలెక్షన్ అండ్ టెస్టింగ్ ఏజెంట్ (జీఎంసీటీఏ) లేదా నియమించిన బ్యాంక్ శాఖల్లో టెండర్ చేసిన ఏవైనా బంగారు డిపాజిట్లు అంగీకరించమని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

అయితే ఎంఎల్‌టీజీడీ కింద ఉన్న డిపాజిట్లు జీఎంఎస్‌కు సంబంధించిన ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం రిడెంప్షన్ వరకు కొనసాగుతాయి. నవంబర్ 2024 వరకు మొత్తం 31,164 కిలోల బంగారంలో స్వల్పకాలిక బంగారు నిక్షేపాలు 7,509 కిలోలు, మధ్యకాలిక బంగారు నిక్షేపాలు 9,728 కిలోలు, దీర్ఘకాలిక బంగారు నిక్షేపాలు 13,926 కిలోలు ఉన్నాయి. జీఎంఎస్‌లో దాదాపు 5,693 మంది డిపాజిటర్లు పాల్గొన్నారు. జనవరి 1, 2024న 10 గ్రాములకు రూ.63,920గా ఉన్న బంగారం ధరలు ప్రస్తుతం 41.5 శాతం పెరిగి రూ.90,450కి చేరుకుంది.

## ఇక ఏం కొనేటట్టు లేదుగా.. భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు.. తులం ఎంత ఉందంటే..

బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు నాన్‌స్టాప్‌గా పెరుగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు రికార్డు స్థాయిలో 91వేల మార్క్ దాటగా వెండి లక్షా 15 వేల మార్కుకు చేరువైంది.బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు నాన్‌స్టాప్‌గా పెరుగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు రికార్డు స్థాయిలో 91వేల మార్క్ దాటగా వెండి లక్షా 15 వేల మార్కుకు చేరువైంది. అయితే.. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. గోల్డ్, సిల్వర్ ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయన్న విషయం తెలిసిందే.. ఒక్కోసారి ధరలు తగ్గితే.. మరికొన్నిసార్లు పెరుగుతూ వస్తుంటాయి.. అయితే.. తాజాగా.. బంగారం, వెండి ధరలు పెరిగాయి.. 29 మార్చి 2025 శనివారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.83,410, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.90,990 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,05,100 లుగా ఉంది. దేశీయంగా పది గ్రాముల బంగారంపై రూ.1100 మేర, వెండి కిలోపై దాదాపు రూ.3వేల మేర ధర పెరిగింది. అయితే.. ప్రాంతాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..

బంగారం ధరలు..

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.83,410, 24 క్యారెట్ల ధర రూ.90,990 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.83,410, 24 క్యారెట్ల ధర రూ.90,990గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.83,560, 24 క్యారెట్ల ధర రూ.91,140 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.83,410, 24 క్యారెట్ల ధర రూ.90,990 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.83,410, 24 క్యారెట్ల రేటు రూ.90,990 గా ఉంది.

## ఎడిటోరియల్

# న్యాయవ్యవస్థకు తీరని కళంకాలు




%న్యాయవ్యవస్థ లోని న్యాయమూర్తులంటే ధర్మరక్షకులు అన్న నమ్మకం ప్రజలకు ఉంటుంది. అయితే కొందరి న్యాయమూర్తుల తీరు వివాదాస్పదం కావడం న్యాయవ్యవస్థకే తీరని అప్రతిష్టలను తెచ్చిపెడుతుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మ నివాసంలో జరిగిన అగ్నిప్రమాదంలో కరెన్సీ నోట్ల కట్టలు కాలి ఉన్నాయని వార్తలు రావడం పెద్ద దుమారం రేపుతోంది. సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో కూడా ఈ వీడియో ఉండడం గమనార్హం. ఇదంతా అబద్ధమని, కొందరు పన్నిన కుట్ర అని సంబంధిత న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ సంజాయిషీ ఇస్తున్నారు. అయితే ఈ సంఘటనకు సంబంధించి కొన్ని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నెల 14 వ తేదీ అర్ధరాత్రిన వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరగ్గా కరెన్సీ కట్టలు కాలిపోవడం గురించి 21 వ తేదీ వరకు మీడియా బయటపెట్టే వరకు అధికారికంగా ఎందుకు వెల్లడించలేదో అర్థం కావడం లేదు. పోలీస్ విభాగం, అగ్నిమాపక అధికార యంత్రాంగం దీనిపై ఏం మాట్లాడడం లేదు.అసలు కరెన్సీ కట్టలు కాలిపోవడం గురించి చెప్పకుండా మరేదో కథనాలు వెల్లడిస్తున్నారు. ప్రాథమికంగా విచారణ చేపట్టిన ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా మాత్రం జడ్జి ఇంటి ఆవరణలో సగం కాలిన నోట్లు, ఇతర శిథిలాలను తర్వాత రోజు తొలగిస్తున్న దృశ్యాలను ఆధారాలతో సహా చీఫ్ జస్టిస్ డికె ఉపాధ్యాయకు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అంతర్గత విచారణ నిర్వహిస్తున్నామని సుప్రీం కోర్టు మొదట చెప్పింది. తరువాత విధులకు దూరంగా ఆయన ఉంటారని పేర్కొంది. ఆ తరువాత అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తున్నామని ప్రకటించింది. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ దీనికి అభ్యంతరం లేవదీస్తోంది. జస్టిస్‌వర్మను తమ కోర్టుకు బదిలీ చేయరాదని ఆందోళన చేస్తోంది. వర్మ నివాసంలో లెక్కలేనన్ని కరెన్సీ నోట్లు బయటపడిన నేపథ్యంలో వర్మ గతంలో ఇచ్చిన తీర్పులన్నీ మరోసారి విచారించాలన్న వాదన ఎక్కువగా తెరమీదకు వస్తోంది. కరెన్సీ కట్టల ఉదంతంపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఢిల్లీ పోలీసులను ఆదేశించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది.హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులపై ఎలాంటి నేర విచారణ జరపకూడదన్న 1991 నాటి సుప్రీం కోర్టు తీర్పును సవాల్ చేస్తూ అడ్వకేట్ మాథ్యూస్ నెడుంపారా తదితరులు కేసు వేశారు. ఈ తీర్పు న్యాయవ్యవస్థ జవాబుదారీ తనాన్ని ప్రశ్నార్థకం చేస్తోందని వారు పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులపై కేసు నమోదుకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ముందస్తు అనుమతి కావాలన్న నిబంధనను తొలగించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. జస్టిస్ వర్మ కరెన్సీ నోట్ల ఉదంతం పార్లమెంట్ ఉభయ సభల్లోనూ ప్రకంపనలు సృష్టించింది. ఈ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి. ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు ప్రాధానం ఇచ్చే న్యాయవ్యవస్థలో ఇలాంటి అవినీతి ఆరోపణలు ముసురుకోవడం ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది

# ఎక్కడికి పోతుందీ విలేఖరిత్వం? ఏదీ సంయమనం

గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రసంగానికి కృతజ్ఞతా తీర్మానం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసన సభలో రెండున్నర గంటల పాటు సుదీర్ఘంగా, వ్యూహాత్మకంగా, స్పష్టంగా సమాధానం ఇచ్చారు. ప్రధానంగా మీడియా బాధ్యతారాహిత్యంపై ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా, చర్చనీయాంశంగా మారాయి. సోషల్ మీడియా వృద్ధితో అసలు పాత్రికేయత అంటే ఏమిటనే ప్రశ్న తలెత్తిందన్నారు.నిబంధనలకు విరుద్ధంగా, అభ్యంతరకరమైన భాషను వాడుతున్న డిజిటల్ మీడియా ప్రవర్తనపై ఆయన విమర్శించలు చేశారు. మీడియా నియంత్రణకు అవసరమైన స్పష్టతపై చర్చ జరగాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.'మనతెలంగాణ' లాంటి సామాజిక స్పృహ కలిగిన పత్రికలు (ప్రస్తుతానికి ఇదొక్కటే!) ఈ అంశంమీద పలురంగ ప్రముఖుల అభిప్రాయాలను సేకరించి ప్రచురిస్తున్నది.
ఇద్దరు మహిళా యూట్యూబ్ జర్నలిస్టుల వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తూ, వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించా రు.అధికారాన్ని విమర్శించొచ్చుగానీ, వ్యక్తిగత దూషణలకు పాల్పడటం అనాగరికమన్నారు. ఆ ఇద్దరు మహిళల ప్రవర్తనను ఉద్దేశించి, వారి అసభ్యకరమైన కంటెంట్‌పై చర్య తీసుకున్న ప్రభుత్వం,ప్రభుత్వం మీద చేసే విమర్శల విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ పాటిస్తుందని, వ్యక్తిగత విమర్శలు చేస్తే అవసరమైన చర్య కూడా తీసుకుంటుందని సీఎం హెచ్చరించారు. మీడియా స్వేచ్ఛకు అనుగుణంగా విలేఖరుల తీరు బాధ్యతాయుతంగా ఉండాలని, వ్యక్తిగత దూషణలు సహించబోమని స్పష్టంగా తెలియజేశారు. చర్చల ద్వారా అసలు 'పాత్రికేయ వృత్తి' అంటే ఏమిటనే దానిపై శాసనసభలో స్పష్టత తీసుకురావాలని, అసలు-సిసలైన పాత్రికేయిల జాబితా రూపొందించాలనీ ముఖ్యమంత్రి సూచించారు.
శాసనసభలో ఈ సందర్భంగా 'ముసుగును తొలగించి, బట్టలు ఊడదీసి కొడతామని,ప్రజల ముందు ఊరేగిస్తాం' అని ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ఆందోళనకరంగా అనిపించాయి.శబ్దతీవ్రత ఆయనకు పూర్తిగా మద్దతు ఇస్తున్నవారికీ షాక్ ఇచ్చా యి. విమర్శించేవారికి చురకలంటించడం రాజకీయాల్లో కొత్తేమీ కాదు. కానీ వ్యక్తిగత స్థాయికి తగ్గి చేసిన విమర్శలకు బదులుగా న్యాయపరంగా ముందుకు వెళ్లాల్సింది. 'అంటురోగ కారకమైన దోమను చంపేందు కు ఇంటినే కాల్చేస్తారా?' అన్న చందంగా ఈ వ్యవహారం మారిపోయిందని విశ్లేషకుల భా వన.

దూషణలను ఖండించాల్సిన వ్యక్తే ఘాటైన భాషను ఉపయోగించటం ఎం తవరకు సమంజసమనే ప్రశ్న లేచింది. మీడియా బాధ్యతగా వ్యవహరించాలనే నిబద్ధత ఉంటే, అసెంబ్లీ, ప్రభుత్వాలకూ వాక్చాతుర్యంతో స్పందించే సంయమనం అవసరమేమిటో ఈ ఉదంతం ఆలోచింపజేస్తోంది. ఇదిలా వుండగా,రాజకీయ నాయకులే తాము చెప్పే మాటలకు గౌరవం కల్పించుకోకపోతే, మీడియాను బాధ్యతాయుతంగా ఉండమని ఎలా చెప్పగాలుగుతారనే ప్రశ్న కూడా




ఉత్పన్నమౌతున్నది.అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి 'స్ట్రెచర్ నుంచి మార్చురీకి పంపిస్తా' అన్న వ్యాఖ్యలు, అసలు రాజకీయ సంస్కృతి ఏమవుతోందన్న అనుమానాలను రేకెత్తిస్తున్నాయి.రాజకీయ మైదానమే ఒక కామెడీ స్టేజ్‌లా మారితే, మీడియా కూడా అంతే రీతిలో వ్యవహరించకతప్పదనే భావనకు దారితీసే ప్రమాదం వున్నది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దీనిని మీడియాపై దాడిగా అభివర్ణించగా, రేవంత్ రెడ్డి మాత్రం పాత్రికేయ ధర్మాన్ని నిర్వచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇరువురి అభిప్రాయాలు కూడా చర్చనీయాంశమే. సోషల్ మీడియా స్వేచ్ఛ ఏమిటి? మర్యాదారహితమైన వ్యాఖ్యలు చేసే జర్నలిస్టులను ఏ విధంగా నియంత్రించాలి? ఈ ప్రశ్నలు సామాజికంగా చర్చించాల్సినవే. ఈ ఉదంతం కేవలం మీడియా స్వేచ్ఛకే పరిమితం కాదు. శాసనసభ లాంటి పవిత్రమైన వేదికమీదరాజకీయనేతలు అనుసరించాల్సిన పార్లమెంటరీ భాషాప్రయోగాలను తామే పాటించకుంటే, మీడియాను సంయమనంగా ఉండమని చెప్పగలమా? అసలు రాజకీయ నాయకులే విమర్శలు ఆహ్వానించాలి, కానీ ప్రతిసారి ప్రతిస్పందన జుగుప్సాకరంగా ఎందుకు మారుతోంది? ఎందుకు మారాలి?ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే. అయితే, దూషణల స్థాయిని నిర్ణయించే బాధ్యత ఒక సమాజంగా అందరిమీదా ఉంది.
అందుకే, ప్రశ్న ఏమిటంటే, మీడియా సంయమనం పాటించాలా? లేదా రాజకీయ నాయకులే తమ భాషను మెరుగుపరచుకోవాలా? విమర్శించదలిచినప్పుడు సంయమనంతో, అక్షరసత్యంగా, న్యాయపరంగా స్పందించడం రాజకీయ పరిపక్వత. హద్దులు దాటి స్పందిస్తే, సమస్యను పరిష్కరించాల్సింది పోయి మరింత పెంచినట్టే. వాస్తవానికి, వాస్తవాలనుతర్కబద్ధతతో స్పందిస్తే చాలని అనేక సందర్భాల్లో స్పష్టమైంది. అదే విధంగా, పాత్రికేయులు కూడా తమ బాధ్యతను నిర్వర్తిస్తూ,హద్దులు దాటకూడదని అహర్నిశం గుర్తుచేసుకోవాలి. మితిమీరిన విమర్శలు కూడా నాశనానికే దారితీస్తాయని ఈ సంఘటన మనకు నేర్పే గుణపాఠం!

సుమారు రెండు దశాబ్దాల క్రితం, ప్రస్తుతం 'మనతెలంగాణ' దినపత్రిక సంపాదకుడుగా పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయుడు దేవులపల్లి అమర్, ప్రెస్ అకాడెమీ అధ్యక్షుడిగా వున్నప్పుడు, న్యూఢిల్లీ కేంద్రంగా డాక్టర్ ఎన్ భాస్కర్ రావు అధ్యక్షతన పనిచేస్తున్న ప్రముఖ మీడియా సంస్థ 'సెంటర్ ఫర్ మీడియా స్టడీస్'- ప్రెస్ అకాడెమీ సంయుక్తంగా నిర్వహించిన 'మీడియాకు లక్ష్మణరేఖ అవసరమా?' అన్న అంశం మీద నిర్వహించిన సదస్సులో దేశవ్యాప్త మీడియా దిగ్గజాలు పాల్గొని తమ విలువైన అభిప్రాయాలు వెల్లడించారు. వాటిని పుస్తక రూపంలో తెచ్చి అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డితో న్యూఢిల్లీలో ఆవిష్కరించడం జరిగింది. అక్షరలక్షలు చేసే ఆ ఉపన్యాసాల సారాన్ని వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా అన్వయించుకుని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ముందుకు సాగితే కొంత మేరకు పరిష్కార మార్గాన్ని కనుగొనవచ్చేమో! మీడియారంగ ప్రముఖులు ఈ దిశగా ఆలోచన చేయాలని విజ్ఞప్తి.
చివరగా ఒక్క మాట. 'కలం కూలీ' స్వర్గీయ జి కృష్ణ గారు తన 'విలేఖరి లోకం' (దేవులపల్లి అమర్ సంపాదకుడుగా వున్నప్పటి ప్రజాతంత్ర వారపత్రికలో ప్రచురించిన ఆయన వ్యాసాల సంకలనం) పుస్తకానికి 'అవ్యక్త కోలాహలం'శీర్షికన ముందు మాట రాస్తూ, 'నా విలేఖరిత్వం జారచోర భజనా? నా విలేఖరిత్వం దేశానికి సేవా? అని ప్రశ్నించుకుని, కోలాహలంగా నిలిచిన తన అనుభవాన్ని చెప్పుకోవడానికి అవకాశం ఇచ్చిన అమర్ కు ధన్యవాదాలు చెప్పాడు. కృష్ణ గారి మాటల్లో ఏమైనా సందేశం వున్నదా? వుంటే ఆస్వాదించాలని మనవి.

# తాబేలు కూడా నడుస్తుంది

తాబేలు కూడా నడుస్తుంది. కాకపోతే మనకు తొందర ఉంది గదానని అది తొందరగా నడవదు. దాని వేగం దానిది. రష్యాఉక్రెయిన్ యుద్ధం విషయమై కాల్పుల విరమణ చర్చలు ముందుకు సాగుతున్నాయి గాని, తాబేలు నడక వలె. ఇది కాల్పుల విరమణకే గాని యుద్ధ విరమణకు కాదు. కాల్పుల విరమణ అయినా సంపూర్ణ స్థాయిలో కాదు, పాక్షికంగా మాత్రమే. సమస్య ఏమంటే కాల్పుల విరమణ పాక్షికంగా కాక సంపూర్ణంగా జరగాలని, యుద్ధ విరమణ కూడా జరగాలని, ఇవన్నీ సత్వరమే జరిగిపోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చాలా ఆతృత పడుతున్నారు. కాని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అటువంటి తొందర పాటేమీ లేదు. ఆలస్యాలు జరిగినా పరవలేదుగాని, వీలైనంత వరకు అన్నీ తాను కోరుకున్నట్లు జరగాలన్నది ఆయన ఆలోచన లేదా వ్యూహం.
అమెరికా ప్రతినిధులు సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధులతో చర్చల తర్వాత ఈ నెల 25న చేసిన కాల్పుల విరమణ ప్రకటనలను పరిశీలించినపుడు, ఇదే పరిస్థితి కనిపిస్తుంది. చర్చలోకి వెళ్లేముందు, 25న జరిగిందేమిటో చూద్దాము. అమెరికా ప్రతినిధులు రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధులతో కలిసి కూర్చుని గాక, వారు వేర్వేరు గదుల్లో ఉండగా ఆగదుల మధ్య తిరుగుతూ విడివిడిగా మాట్లాడారు. ఈతరహా చర్చలను షటిల్ డిప్లమసీ అంటారు. ఆ విధమైన చర్చల అనంతరం, అంగీకారం కుదిరిన అంశాలపై సంయుక్త ప్రకటన వెలువడ గలదని మొదట భావించారు. కాని, అమెరికారష్యా కలిసి ఒక ప్రకటన, అమెరికాఉక్రెయిన్ కలిసి మరొకటి విడుదల చేసాయి. చర్చల సాఫీగా నడవటం లేదని దానితోనే అర్థమైంది. అదే సమయంలో అందుకు ఇతరత్రా తగు కారణాలున్నాయి.అవేమిటో తర్వాత చూద్దాము. ప్రకటనలలోని అంశాలు విషయానికి వస్తే, ఇంధన సదుపాయాలపై 11న, పుతిన్ 18న అంగీకరించడటం తెలిసిందే. అది ఇంకా అమలు కైతే రాలేదు గాని, ఆ ఒప్పందం నల్ల సముద్రంలోని నౌకా రవాణాకు కూడా వర్తించాలని జెలెన్‌స్కీ కోరగా ట్రంప్ ఆ విషయాన్ని ముందుకు తెచ్చారు. అందుకు రష్యా ఇపుడు అంగీకారం తెలిపింది. అనగా, పాక్షిక కాల్పుల విరమణలు ఇరుదేశాల లోని ఇంధన సదుపాయాలకు, నల్ల సముద్రంలో నౌకామార్గానికి వర్తిస్తాయన్న మాట. అట్లాగే నీటి ప్రాజెక్టులకు ఆ మేరకు రియాద్ చర్చలు ముందడుగు అవుతున్నాయి. కాని ఈ అంగీకారాలు ఇంకా సంపూర్ణం కాదు. ఎందుకంటే, విరమణ అమలు ఎప్పటి నుంచి? అమలును పర్యవేక్షించే యంత్రాంగం ఏమిటి? అన్న వివరాలు ఏ ప్రకటనలోనూ లేవు.తన వైపు నుంచి అమెరికా కూడా చెప్పలేదు. అమలు వెంటనే మొదలు కావా లి, అవుతుందని తర్వాత జెలెన్‌స్కీ ప్రకటించగా పుతిన్ ఈ నెల 18న ట్రంప్‌తో మాట్లాడిన తేదీని ఖరారు చేయాలని ర ష్యా అంటున్నది. ఒప్పంద పర్యవేక్షణకు యంత్రాంగం లేకు న్నా తాము ఉల్లంఘనలు జరిగినపుడు అమెరికా దృష్టికి తీసుకు వెళ్ల గలమని జెలెన్‌స్కీ అన్నారు. రష్యా వైపు నుంచి ఏ సూచనా లేదు. అమెరికా కూడా స్పందించవలసి ఉంది. దీనంతటిని బట్టి అర్థమయేదేమిటి? మొదటి అనుకున్న తాబేలు నడకపోలిక గుర్తుకు వస్తుంది. యుద్ధంలో తీవ్రంగా నష్టపోతున్న జెలెన్‌స్కీ కి అన్నీ త్వరగా జరిగిపోవాలని ఉంది. పై చేయిగా ఉన్న పుతిన్, వీలైనన్ని సాధించుకుంటూ ఆ పని చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ట్రంప్‌కు తొందర అయితే ఉంది గాని, పుతిన్ తొందర పెట్టే స్థితిలో లేరు. ఈ పరిస్థితులన్నీ ఈ మార్చి 25 నాటి ప్రకటనలు వివరాలలోనూ కనిపిస్తాయి. ముందుగా ఇంధన సదుపాయాలపై దాడుల విషయం చూద్దాము. యుద్ధం మొదలైన మూడేళ్ల కాలంలో ఉక్రెయిన్ విద్యుత్ సదుపాయాలలో దాదాపు 80 శాతాన్ని రష్యా ధ్వంసం చేసిందన్నది ఒక అంచనా, వాటిని ఎప్పటికపుడు యూరప్ సహాయంతో బాగు చేయించుకుంటున్నారు గాని, అయినా ఆ



వ్యవస్థ మాత్రం భారీగా నష్టపోయిన స్థితిలోనే ఉన్నది. ఈ దాడులు ఆగాలన్నది మార్చి 11,18 తేదీల నాటి సంభాషణలలోని అంశం. అందుకు ఇపుడు లిఖిత రూపం వచ్చింది. కాని ఇందులో ఒక మెలిక ఉంది. రష్యా దాడుల తమ ఇంధన వసతులతో పాటు ఇతర మౌలిక సదుపాయ నిర్మాణాలపై కూడా ఆగ గలవనే నిర్వచనాన్ని జెలెన్‌స్కీ ఇవ్వగా, ఇతర నిర్మాణాలకు వర్తించదని రష్యా స్పష్టం చేసిం ది. అందుకు జెలెన్‌స్కీ ఏమీ చేయలేక పోయారు. ట్రంప్ మౌనంగా ఉండి పోయారు. ఆ అంశాన్ని ఇపుడు రియాద్‌లో ముందుకు తెచ్చేందుకు ఉక్రెయిన్ ప్రయత్నించింది. కాని ఆ ప్రస్తావన ప్రకటనలలో లేదు, రష్యా నుంచి లేదు, అమెరికా నుంచి లేదు. అనగా, విద్యుత్తు తో నిమిత్తం లేని ఇతర రంగాల నిర్మాణాలపై దాడుల సాగవచ్చునన్న మాట.గమనించదగినదేమంటే, రష్యా ఈ వెసులుబాటును ఉంచుకుంటూనే ఇదే ఒప్పందంలో తన కోసం ఒకటి సాధించుకుంది. ఇటీవల ఉక్రెయిన్ రష్యాకు చెందిన చమురు సదుపాయాలపై కొన్ని డ్రోన్ దాడులు జరిపి నష్ట పరిచింది. ఆ దాడులను కొనసాగిస్తామన్నది. వాటిని రష్యా పూర్తిగా నిలువరించలేకపోతున్నది. రష్యా ఆదాయం గణనీయంగా చమురు రంగం నుంచి లభిస్తున్నందున దానిని దెబ్బ తీసినట్లయితే రష్యా యుద్ధయంత్రాంగం కుంటుపడ గలదన్నది ఉక్రెయిన్ అంచనా. అదెట్లున్నా, ఉక్రెయిన్ విద్యుత్ వ్యవస్థపై దాడుల నిలిపి వేతకు ప్రతిగా తమ చమురు ఇంధన వ్యవస్థపై ఎదురుదాడులు నిలిచేందుకు పుతిన్ ఈ ఒప్పందంతో ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దాడుల నిలిపివేత ఇంధన మౌలిక సదుపాయాలు, చమురు శుద్ధి కర్మాగారాలు, గ్యాస్ పైప్‌లైన్లు, ఇంధన నిలువ సదుపాయాలకు వర్తించాలన్నది రష్యా షరతు. మొత్తానికి ఇది అమలుకు రావటం రెండు దేశాలకూ ఉపయోగకరం అవుతుంది. ఒప్పందం అమలు వ్యవస్థలను అమెరికా త్వరలోనే సిద్ధం చేయవచ్చు.
ండవ అంశం నల్ల సముద్రంలోనూ కాల్పుల విరమణ. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య గల ఆ సముద్రం నౌకా రవాణాకు ఉభయులకూ కీలకమైనది. అయితే ఆ సముద్రంలో గల క్రిమియా 2014 నుంచి రష్యా అధీనంలో ఉంది. రష్యా యుద్ధ నౌకలున్నాయి. అందువల్ల ఆ సముద్రం మీదుగా ధాన్యం తదితరాల రవాణాను ఉక్రెయిన్ స్వేచ్ఛగా చేయలేకపోతున్నది. ఉక్రెయిన్ రేవులను, నౌకలను రష్యా ఎప్పుడైనా దిగ్బంధం చేయగలదు. అయితే, ఉక్రెయిన్ నౌకలలో ఆయుధ రవాణా జరగకుండా తనిఖీలు చేసి అనుమతించేందుకు ఐక్యరాజ్యసమితి వత్తిడితో రష్యా 2022లో ఉక్రెయిన్‌తో ఒప్పందానికి రాగా, అది మరుసటి సంవత్సరం విఫల మైంది. అదే ఒప్పందాన్ని ఇపుడు పునరుద్ధరించనున్నారు. తిరిగి అదే షరతులతో. విశేషమేమంటే తనవైపు నుంచి అ రాయితీని కల్పిస్తున్న రష్యా, ఇంధన వనరులపై దాడి విషయంలో వలెనే ఇందులోనూ తనకు కావలసింది రాబట్టుకుంటున్నది. అది, ప్రస్తుత యుద్ధం దరిమిలా తమపై అమెరికా విధించిన ఆర్థిక ఆంక్షలు కొన్ని ఎత్తి వేయటం అంతర్జాతీయ మార్కెట్లులో తమ ధాన్యం విక్రయానికి వీలు. అందుకోసం తమ వ్యవసాయ సంబంధిత బ్యాంకులు, బీమా కంపెనీలు, ఇతర కంపెనీలు, రేవుల నౌకలు మొదలైన వాటిపై ఆంక్షల రద్దు. అట్లాగే, స్విఫ్ట్ వ్యవస్థ ద్వారా అంతర్జాతీయంగా నిధుల బదిలీకి మళ్లీ అవకాశం ఉండటం. అయితే, స్విఫ్ట్‌కు సంబంధించి యూరోపియన్ యూనియన్ ఆమోదం కూడా అవసరం. అది ట్రంప్ సాధించగలదే అయినా ఎంత సమయం పడుతుందో తెలియదు. గుర్తించవలసిందేమంటే, ఇదంతా జరిగితే గాని కాల్పుల విరమణ ముందుకు సాగబోదని రష్యా స్పష్టం చేసింది. ఈ రెండూ గాక యుద్ధ ఖైదీల విడుదల వంటి సాధారణ అంశాలు కొన్నున్నాయి.ఇంత చేసీ ఇది తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం. కేవలం నెలరోజుల కోసం. ఈ కాలంలో పెద్ద ఉల్లంఘనలు లేనట్లయితే పొడిగింపులు ఉంటాయి. ఈ సమయాన్ని వినియోగించుకుని దీర్ఘకాలిక కాల్పుల విరమణ ఒప్పందానికి మూడు వైపుల నుంచి ప్రతిపాదనలు తయారవుతాయి. అం దుకు ముఖ్యంగా రష్యా, ఉక్రెయిన్ షరతులేమిటో స్థూలంగా ప్రచారంలోకి వచ్చినవే. చర్చలు నేరుగా జరిగినపుడు నిర్దిష్ట రూపంలో ముందుకు వస్తాయి. అవి ఎప్పటికి ఏ విధంగా తేలితుంది ఒప్పందం జరిగేదీ ఎవరూ చెప్పలేరు.

# దయామయుడు

**విక్రమార్క చక్రవర్తి అనంతరం ఆయన కుమారుడు కీర్తికేతుడు రాజ్యానికి వచ్చాడు. తండ్రిలా కాకుండా దయాహీనుడై ప్రజలపై ఎన్నో పన్నులు విధించాడు. తన కొడుకైన విజయ భాస్కరుడు పేదలకు దానధర్మాలు చేయడం తట్టుకోలేక కొడుకుతోపాటు భార్యకు కూడా మరణశిక్ష విధించాడు కీర్తికేతుడు. అదృష్టవశాత్తూ మరణం నుంచి తప్పించుకున్న విజయభాస్కరుడు.. దొంగలు ఓ ఆడపిల్లను కాళికాదేవికి బలివ్వడానికి తీసుకురావడం చూశాడు. వెంటనే, ఆ విగ్రహాన్ని నరికేయడానికి కత్తి ఎత్తాడు. "మాతా! నువ్వు మూడులోకాలకూ పూజ్యురాలవు. అటువంటి నిన్ను నేను రక్షించడమేమిటి? నువ్వే మమ్మల్ని చల్లగా చూడాలి. ఇకనుంచి బలులు స్వీకరించనని మాటిచ్చావు. నాకంతే చాలు" అంటూ అమ్మవారికి నమస్కరించాడు విజయభాస్కరుడు. పక్కనే కట్టిపడేసి ఉన్న అమ్మాయిని తీసుకుని అక్కడినుంచి బయటికి వచ్చేశాడు. కొడుకు తీసుకువచ్చిన అమ్మాయితో అనునయంగా మాట్లాడి వివరాలు రాబట్టింది మహారాణి చారుమతీదేవి. ఆ అమ్మాయి పేరు కలభాషిణి. చంద్రగుప్త మహారాజు కూతురు. వాళ్లది చంద్రప్రస్థ నగరం అని తెలుసుకుని, ఆమెను తన తల్లిదండ్రులకు అప్పగించాలనే సంకల్పంతో.. తల్లీ కొడుకులిద్దరూ చంద్రప్రస్థానికి బయల్దేరారు. కొద్దిరోజుల ప్రయాణం తరువాత ఒకనాటి సాయంత్రం వేళకు నగరానికి కొద్దిదూరంలోని ఒక గ్రామానికి చేరుకున్నారు.**




అక్కడ ఒక నిరుపేద బ్రాహ్మణుని ఇంట్లో ఆ రాత్రికి వాళ్లు ముగ్గురూ బస చేశారు. భోజనాలయ్యాక మాటలమధ్యలో ఆ బ్రాహ్మణ దంపతుల దీనగాథ విని, విజయభాస్కరుడు నిలువునా కరిగిపోయాడు. కానీ, వాళ్లకు ఎలా సాయం చేయాలో తోచలేదు.

మరునాడు వీధి అరుగుమీద కూర్చుని ఉండగా విజయభాస్కరునికి ఒక దండోరా వినిపించింది.

"అందరూ వినండహో.. పదిరోజుల కిందట కోటలో దొంగలు పడ్డారు. సొమ్ముతోపాటు యువరాణి వారిని కూడా ఎత్తుకుపోయారు. యువరాణిని తెచ్చి అప్పగించిన వారికి అర్ధరాజ్యంతోపాటుగా, ఆమెనిచ్చి పెళ్లి చేస్తామని రాజుగారు ప్రకటించారహో!"..

అది విన్న విజయభాస్కరుడు ఓ నిర్ణయానికి వచ్చి.. "చాటింపు విన్నారు కదా! ఆ అమ్మాయే యువరాణి కలభాషిణి. ఆమెను తీసుకువెళ్లి రాజుగారికి అప్పగించమని మీ అబ్బాయితో చెప్పండి. మీకు అర్ధరాజ్యం దక్కుతుంది. మీ దారిద్ర్యం తొలగిపోతుంది" అన్నాడు విజయభాస్కరుడు.. ఆ ఇంటి యజమానితో.అతడి మంచిమనసుకు తన కృతజ్ఞత ఎలా చెప్పాలో తెలియక రెండు చేతులూ జోడించాడు బ్రాహ్మణుడు. తన కుమారుడైన నిగమశర్మను పిలిచి, సంగతి సందర్భాలు వివరించి చెప్పాడు. విజయభాస్కరుడు ఇచ్చిన కత్తిని చేతబట్టుకుని, యువరాణిని తీసుకుని కోటకు వెళ్లాడు నిగమశర్మ.

మహారాజుకు యువరాణిని అప్పగించాడు. ఆయన ఆనందం పట్టలేక నిగమశర్మను కౌగిలించుకుని..

"అయ్యా! మీరెవరు? మా అమ్మాయిని మీరెక్కడ చూశారు?! దొంగలేమయ్యారు?! వాళ్లు దోచుకున్న సొమ్ములు దొరికాయా?" అని ప్రశ్నించాడు."మహారాజా! మాది ఈ పట్టణమే! ఇటీవల నేను ఉత్తరదేశ యాత్రలు చేసి, అడవి మార్గం నుంచి తిరిగి వస్తున్నాను. ఓ పదిమంది దొంగలు ఈ అమ్మాయిని ఎత్తుకుని వెళుతుంటే నా కత్తితో ఎదిరించాను. దెబ్బకు వాళ్లు పారిపోయారు" అని సమాధానం ఇచ్చాడు నిగమశర్మ.

"బ్రాహ్మణుల్లా ఉన్నారు. మీకు సాము చేయడం తెలుసా? కదురు తిప్పగలరా?!" అడిగాడు మహారాజు.

"జంధ్యాలు వడుకుతాను కనుక, కదురు తిప్పగలను. సాము గరిడీలు తెలియవు" అని అమాయకంగా చెప్పాడు నిగమశర్మ.

అతడివంక జాలిగా చూసి.. "జంధ్యాలు వడికే కదురు కాదు స్వామీ! కత్తితో కదురు తిప్పగలరా!? ఏదీ ఆ కత్తి ఓసారిలా ఇవ్వండి" అని అడిగి తీసుకున్నాడు చంద్రగుప్తుడు.

దానిపై 'విక్రమార్క చక్రవర్తి' అన్న పేరు చూసిన తరువాత, ఏదో మోసం జరుగుతున్నదనే అనుమానం అతనిలో బలపడింది. ఆలోచనలో పడ్డాడు.

ఇంతలో నిగమశర్మ కొద్దిగా హడావుడి చేస్తూ.. "మీ కుమార్తెను తెచ్చి ఇచ్చినవారికి అర్ధరాజ్యం, ఆమెనిచ్చి వివాహం జరిపిస్తామన్నారు. తొందరగా పెళ్లి ముహూర్తం పెట్టించండి" అన్నాడు దర్పంగా.

మహారాజు అతడి తీరుకు చిరాకుపడ్డాడు.

"ప్రస్తుతానికి ఈ వెయ్యి వరహాలూ పట్టుకుపో! పెళ్లి సంగతి తరువాత చూద్దాం" అని అతణ్ని పంపించి వేశాడు. కుమార్తె వద్దకు వెళ్లి..

"నిన్ను కాపాడిన వాళ్లెవరమ్మా? ఇప్పుడు వచ్చిన అబ్బాయేనా?!" అని ఆరా తీశాడు."కాదు నాన్నగారూ!" అంటూ ఆమె జరిగినదంతా పూసగుచ్చినట్లు వివరించింది.వెంటనే సైన్యాన్ని వెంటబెట్టుకుని నిగమశర్మ ఇంటికి వెళ్లాడు చంద్రగుప్తుడు. అక్కడ విజయభాస్కరుణ్ని చూస్తూనే.. 'నా కూతురు చెప్పిన వీరుడు ఇతడే అయి ఉంటాడు' అని ఊహించగలిగాడు. కానీ, నిగమశర్మ కుటుంబానికి సాయం చేయాలని తీర్మానించుకున్నందువల్ల, విజయ భాస్కరుడు తన ఉనికిని దాచిపెట్టాడు.తానో బాటసారిని మాత్రమేనని చెప్పాడు. చేసేది లేక చంద్రగుప్తుడు తిరిగి వెళ్లిపోయాడు. విజయభాస్కరుడు వెంటనే తల్లిని తీసుకుని అక్కడినుంచి నిష్క్రమించాడు.కొన్నిరోజుల ప్రయాణం తరువాత చిత్రకూటమనే అగ్రహారానికి చేరుకున్నాడు. అక్కడ ధనవంతుల ఇళ్లన్నీ విడిచిపెట్టి ఒకానొక పేదగృహాన్ని ఎంపిక చేసుకున్నాడు. గుమ్మం ముందు నిలబడి ఇంట్లో వారిని పిలిచాడు.

యజమానురాలు బయటికి వచ్చింది.

"అమ్మా! మేము పరదేశీయులం. ఈమె మా తల్లి. చాలాదూరం నడిచి రావడం వల్ల అలిసిపోయింది. ఈ పూటకు మీ ఇంట్లో ఆతిథ్యం ఇవ్వగలరా?" అని అడిగాడు విజయభాస్కరుడు.

అందుకామె.. "ఎంతమాట.. రండినాయనా!" అని ఆహ్వానించింది.

చారుమతి లోపలికి వెళ్లింది. విజయభాస్కరుడు స్నానానికి బయల్దేరుతుండగా.. ఆ ఇల్లాలు తన ఆఖరు కొడుకైన గుణసాగరుడిని తోడు పంపించింది. స్నానం చేస్తున్నంతసేపూ గుణసాగరుడు చెప్పిన మాటల్లో విజయ భాస్కరునికి కొన్ని సంగతులు తెలిశాయి.

ఒకప్పుడు విక్రమార్క మహారాజు దేశాటన చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఒక విప్రుని ఇంట్లో బసచేశాడు. ఆయన చేసిన ఉపచారాలకు సంతోషించి, ఈ అగ్రహారాన్ని రాసిచ్చాడు. క్రమంగా అగ్రహారం పెరిగి పెద్దదైంది. ఇక్కడివారంతా మహాపండితులు, ధనవంతులయ్యారు. ఒక్క గుణసాగరుని కుటుంబమే ఆర్థికంగా వెనుకబడింది. అతనికి ఏడుగురు అన్నలున్నారు. వారంతా కొద్దోగొప్పో చదువుకున్నారు. సంపాదన కోసం దేశాటన చేస్తున్నారు. ఇతనికి మాత్రం చదువు అబ్బలేదు.. ఇంతవరకూ విషయాలన్నీ చెప్పిన తరువాత.. "అన్నా! నన్నూ మీతోపాటు రానివ్వండి. ఏదో పని చేసుకుని బతుకుతాను" అని కోరాడు గుణసాగరుడు.

ఆ మాటలు విని విజయభాస్కరునికి చాలా జాలివేసింది. కానీ, తనకే ఏ దిక్కూ లేనప్పుడు మరొకరిని ఎలా పోషించగలడు?! అందుకనే మిన్నకుండిపోయాడు. భోజనాదికాలు పూర్తయిన చాలాసేపటికి ఆ ఇంటి యజమాని దేవభట్టు వచ్చాడు. ఆయన్ని చూస్తూనే..

"ఇంత ఆలస్యం చేశారేం?!" అని అడిగిది భార్య.

అందుకు దేవభట్టు.. "ఈవేళ ఒక విశేషం చూశాను. నేను రాజవీధిలో ఒక అంగడిలో కూర్చుని ఉండగా భటులు కొందరు ఒక బంగారు విగ్రహాన్ని బండిపై పెట్టి చాటింపు వేసుకుంటూ తీసుకువెళ్లారు. ఆ వింత పూర్తిగా చూసి వచ్చేసరికి ఆలస్యం అయింది" అని ఆగాడు దేవభట్టు. "బంగారు విగ్రహాన్ని ఊరేగిస్తూ చాటింపు వేశారా.. ఏమని?!" ఆసక్తికొద్దీ అడిగింది ఇల్లాలు. అందుకు దేవశర్మ.. "ఆ సంగతి చెప్పాలంటే నీకు మొదటినుంచి కథంతా వివరంగా చెప్పాలి" అంటూ చెప్పడం మొదలు పెట్టాడు. అక్కడికి కొద్దిదూరంలో రత్నకూటమనే నగరం ఉంది. దానిని చంద్రావలోకుడనే రాజు పాలిస్తున్నాడు. ఆయనకు అనేకమంది భార్యలున్నారు. కానీ, వాళ్లలో ఏ ఒక్కరూ ఆయన మనసును గెలుచుకోలేదు. దాంతో చింతాక్రాంతుడై ఉన్న రాజు ఒకరోజు వేటకు వెళ్లారు. అడవి పందిని వేటాడుతూ దారితప్పి తన సైన్యం నుంచి దూరంగా విడిపోయాడు. ఆ కారడవిలో ఒక సుందర తటాకం ఒడ్డున వనకన్యలాంటి ఒక సుందరీమణిని చూశాడు. ఆమె దేవలోక అప్సరస అయిన మేనక కూతురు. పేరు ఇందీవరప్రభ. ఆమెను చూడగానే చంద్రావలోకుడు ప్రేమలో పడ్డాడు. కానీ, ఆమె అభ్యంతరం చెప్పింది. తన పెంపుడు తండ్రి అయిన దేవవ్రతుని అనుమతి లేనిదే పెళ్లాడలేనని చెప్పింది. అప్పుడు చంద్రావలోకుడు ఆ సిద్ధుణ్ని వెతుక్కుంటూ వెళ్లాడు. రాజులోని వినయగుణాన్ని చూసి, సిద్ధుడు మెచ్చుకున్నాడు."రాజా! క్షత్రియులకు ఆయుధం పట్టడం ధర్మమే! కానీ వాటితో మూగజీవాలను హింసించకూడదు. ఇకనుంచి వేటాడటాన్ని విడిచిపెట్టు" అన్నాడు సిద్ధుడు.రాజు అందుకు అంగీకరించాడు. సిద్ధుడు ఏం కావాలో కోరుకోమనగా, ఇందీవర ప్రభను కోరుకున్నాడు రాజు. అలా వాళ్లిద్దరికీ పాణిగ్రహణం జరిగింది. కొత్తభార్యతో కలిసి రాజధానికి తిరిగివస్తూ చంద్రావలోకుడు అడవిమార్గంలోని ఓ మర్రిచెట్టుకింద తన తొలిరేయిని గడిపాడు. ఆ మర్రిచెట్టు జ్వాలాముఖుడనే బ్రహ్మరాక్షసుడిది. రాత్రంతా ఎక్కడెక్కడో సంచరించి, తెల్లవారబోతున్నదనగా తన నివాసానికి చేరుకున్న జ్వాలాముఖుడు.. ఆ జంటను చూసి ఆగ్రహోదగ్రుడయ్యాడు. "ఎవడురా నువ్వు? నా చెట్టుకిందికి రావడానికి దేవతలు సైతం భయపడతారు. అటువంటి చోటికి నువ్వు రావడమే కాకుండా, స్త్రీతో రమించి నా ప్రదేశాన్ని అపవిత్రం చేశావు. ఇప్పుడే నిన్ను కబళిస్తాను" అని హుంకరిస్తూ ముందుకు రాబోయాడు.చంద్రావలోకుడు గజగజ వణుకుతూ.. "మహాత్మా! నీ ఇంటికి అతిథులుగా వచ్చినవారిని నువ్వే భక్షించడం ధర్మం కాదు. నేను నీ శరణుజొచ్చుతున్నాను. నన్ను రక్షించు" అని వేడుకున్నాడు.దాంతో బ్రహ్మరాక్షసుడి మనసు కరిగింది. "సరే.. నిన్ను విడిచిపెట్టేస్తాను. కానీ, ఒక పక్షం రోజులలోపు నాకో పదహారేళ్ల బ్రాహ్మణ కుమారుణ్ని బలిగా సమర్పించాలి. అతడి కాళ్లను తల్లి, చేతులను తండ్రి పట్టుకుని ఉండగా నువ్వు నీ కత్తితో తల నరికి నాకు రక్తతర్పణం చేయాలి. చెప్పిన గడువు లోపల ఈ షరతు పూర్తి చేయలేకపోయావో ఎక్కడ దాక్కున్నా నిన్ను పట్టి నీ రక్తం పీల్చి తీరుతాను" అని హెచ్చరించాడు.చంద్రావలోకుడు బతుకుజీవుడా అనుకుంటూ రాజధానికి తిరిగి వచ్చాడు. జరిగింది మంత్రులకు చెప్పాడు. "నా ప్రాణాలకోసం వేరొకరిని బలిపెట్టడమా?! అయినా కన్నకొడుకుని చంపుతుంటే దగ్గరుండి సహకరించే కఠినాత్ములు ఎక్కడైనా ఉంటారా?!" అన్నాడు చంద్రావలోకుడు విచారంగా.అందుకు మంత్రులు బాగా ఆలోచించి అతనికో ఉపాయం చెప్పారు. దానిప్రకారం చంద్రావలోకుని ఎత్తుకు సరిపడే బంగారు విగ్రహాన్ని పోతపోయించారు. దాని చేతిలో ఒక దానపత్రాన్ని ఉంచారు.'బ్రహ్మరాక్షసునికి ఎవరైతే తమ కుమారుణ్ని బలివ్వడానికి సహకరిస్తారో, వారికి ఆ బంగారు విగ్రహం కానుకగా ఇవ్వబడుతుంది' అని అందులో రాసి ఉంచారు.అని కథంతా చెప్పిన తరువాత.. "ఈవేళ ఆ విగ్రహం మన ఊరు వచ్చింది. దాన్ని చూస్తే నాకో మంచి ఊహ తోచింది. మనింట్లో పనికిమాలిన వాడొకడున్నాడు కదా! వాణ్ని బలిచ్చి, బంగారు విగ్రహం పొందితే మన దరిద్రం అంతా వదిలిపోతుంది" అన్నాడు దేవభట్టు.

"ఎవరా పనికిమాలినవాడు?!" అని అడిగిందామె.

"ఇంకెవరూ.. గుణసాగరుడే!" అన్నాడు దేవభట్టు.

ఆ మాట వింటూనే అరుగుమీద విజయభాస్కరునితోపాటు కూర్చుని అంతసేపూ తల్లిదండ్రుల మాటలు వింటున్న గుణసాగరుని గుండెలు అదిరిపోయాయి.

## శెంబు లింగాన్ని శెంబు ఏదిరా అని అడిగితే దాచిపెట్టిన బంగారాన్ని దొంగోల్లకు సూపెట్టిండు



ఎన్కట ఒక ఊర్లె శెంబులింగం అనే ఎడ్డోడు ఉంటుండె. ఆనికేం దెల్వది. అంత పిసపిస.. నసనస. ఊర్లె అందరికి ఆడు టైంపాస్. ఈళ్ల ఊరు అడివికి పక్కన్నే ఉంటుండె.

ఎప్పటికి దొంగల భయం ఉంటుండె. అట్లనే ఒకపారి బందిపోటోల్లు ఊరు మీద వడుతండ్లని మత్లావు దెలిశింది. ఊరోల్లంత ఆల్లతాన ఉన్న బంగారం, నగలు, నాణాలు అన్ని ముల్లెలు గట్టి సావిడి కాడున్న గడ్డివాము కింద పొక్క దవ్వి అండ్ల దాశివెట్టిండ్లు. ఓనాడు రాత్రి అనుకున్నట్టె దొంగల గుంపచ్చి ఊరుమీద వడ్డది. ఇల్లిల్లు దేవులాడిండ్లు. ఏద్దొరికితె అది ముల్లె గట్టుకున్నరు.

ఎవ్వల దగ్గర ఎండి బంగారం గనవడకుంటె.. ముచ్చట ముందే దెలిశిందేమోనని ఒక్కొక్కన్ని గొట్టుకుంట అడుగవట్టిండ్లు.

శెంబులింగం దగ్గరికి రాంగనే ఆడెట్లనో అనిపిచ్చిండు. ఆని పిసపిస సూపులు, బట్టలు జూశి జరంత గమ్మతి జేద్దామని.. "నీ పేరేంది?" అంట అడిగిండొకడు. ఎంటనే.. "శెంబులింగం" అంట గట్టిగ జెప్పిండు.. ఇనంగనే అందరు పుసుక్కున నవ్విండ్లు. ఇంకింత మజాక్ జేద్దామని ఇంకోడు.. "శెంబులింగం.. గిలాసలింగం ఏందిరా?! నువ్వు శెంబులింగమైతే మరి నీ శెంబు ఏదిరా?" అంట అడిగిండు.

పేరువెట్టి 'శెంబు.. గింబు' అనంగనే మనోనికి మస్తు రేషమచ్చింది. ఎంటనే.. "నా శెంబా..! అందరు ఆల్ల బంగారం ఏడ దాశిపెట్టిండ్లో నేను గూడ నా శెంబును అన్నే దాశివెట్టిన" అంట జెప్పిండు. అసలు ముచ్చట ఎరుకయ్యేటాలకు, దొంగలు గడ్డివామి కింద దాశివెట్టిన ముల్లేమూటా అంత సదుర్కపోయిండ్లు. ఊరోల్లంత నెత్తినోరు గొట్టుకుంట.. "ఓరి పిస్సోడా! నువ్వు జెయ్యవట్టే మా ముల్లెలన్ని పోయినయ్" అంట తిట్టవట్టిండ్లు. మనోడు తక్వ తిన్నడా.. "మీ ముల్లెలే పోయినట్టు ఏడుత్తాండ్లు.. నా శెంబు గూడ పోయింది" అంట లబోదిబోమన్నడు.

## బాబోయ్.. బొంబాయి టైలర్!



మా పాతింటి నుంచి ఊరి పెద్ద చెరువుకు వెళ్లే దారిలో వరమ్మ ఇల్లు ఉండేది. వరమ్మ నడివయసు దాటిన ఇల్లాలు. ఎవరి కులం ఏమిటో తెలుసుకోవాలన్న ఆసక్తీ, తెలుసుకునేనైపుణ్యమూ మాకు అప్పటికీ, ఇప్పటికీ లేవు.

అప్పట్లో ఎవరినైనా కులం పేరుతోనే గుర్తించేవారు, పిలిచేవారు. అదికూడా వాళ్ల వృత్తిని బట్టే ఉండేదనుకుంటా. ఉదాహరణకు అవుసలోళ్లు, శాలోళ్లు, చాకలోళ్లు, కుమ్మరోళ్లు, కమ్మరోళ్లు, వడ్లోళ్లు, కోమట్లు, బామండ్లు.. ఇలా బాహాటంగానే మాట్లాడుకునేవారు. మా ఇంటికి కూడా.. 'గా కర్ణాల ఇంటికి బొయ్యి కల్యమాకు అడుక్కరాపో!' అనో.. 'సల్ల పొయ్యిమను పో!' అనో తమ పిల్లల్ని పంపేవారు. ఆ విధంగానే వరమ్మను ఎప్పుడూ మేర వరమ్మ అనేవాళ్లందరూ. వరమ్మ వాళ్లింట్లో ఓ పాత కుట్టుమిషిన్ ఉండేది. దాని ముందు ఓ చెక్క స్టూల్ మీద కూర్చుని బట్టలు కుడుతూ ఉండేది. పాత తెలుపు – నలుపు సినిమాల్లో తల్లులందరూ అలా కుట్టుమిషిన్లు తొక్కి.. బట్టలు కుట్టి.. తమ కొడుకుల్ని డాక్టర్ లేదా ఐఏఎస్ చదివించడమూ, కూతుళ్ల పెళ్లి చేయడమూ చూశాను. కొన్నిసార్లయితే చెట్టంత కొడుకు వచ్చి.. 'అమ్మా! నేను బియ్యే ప్యాసయ్యానమ్మా!' అని తల్లి నోట్లో స్వీట్ పెట్టబోతుంటే ఆ తల్లి వద్దని గుక్కెడు రక్తం కక్కుకుని చనిపోవడం.. 'ఎంత పని చేశావమ్మా!' అంటూ ఆ కొడుకు నోట్లో పిడికిలి కుక్కుకుని ఏడవడం కూడా చూశాను. ఆ చివరి విషయం నాకు నచ్చకపోయినా.. కుట్టుమిషిన్ అంటే నాకు చాలా క్రేజ్, గౌరవం ఉండేవి. అంత గొప్పదైన ఆ మిషిన్ ఎప్పుడైనా ఓసారి తొక్కాలని అనుకునేదాన్ని. కానీ, ఆ అవకాశం దొరికేది కాదు. మా నానమ్మ ఏ టైలర్‌నీ మెచ్చేది కాదు. ఎవరు కుట్టినా ఆ బ్లౌజ్‌కి రిపేర్ ఉండాల్సిందే! కొన్నిసార్లు తనే మళ్లీ రిపేర్ చేసుకునేది. లేకపోతే వరమ్మకు ఇచ్చేది. అలా ఇచ్చినవి తీసుకురమ్మని మమ్మల్ని పంపేది.

అదేమిటో గానీ మేము ఎప్పుడు వరమ్మ ఇంటికి వెళ్లినా.. ఆ మిషిన్ రిపేర్‌లోనే ఉండేది. బెల్ట్ తెగిపోవడమో, బాబిన్‌లో దారం చిక్కుపడటమో లేదా మిషన్ హార్డ్‌గా తిరుగుతున్నదని నూనె వేసి ఉంచడమో.. జరిగేది.

"బిడ్డా! మీరెందుకు ఒచ్చిన్రు? నేను తీస్కొచ్చి ఇస్త తియ్యి" అనేది వరమ్మ.. ఒక కంటి అద్దంలోంచి చూస్తూ. ఆ రోజుల్లో దారిద్ర్యం ఏ స్థాయిలో ఉండేదో వరమ్మను చూస్తే తెలిసేది. ఆమె కళ్లద్దాల్లో ఒక అద్దమే బాగుండేది. ఇంకో అద్దం పగిలి గీతలు పడి ఉండేది. ఫ్రేమ్ కూడా ఒక పక్క మొత్తం విరిగిపోవడంతో, దానికి ఒక సన్నని పొడవాటి బట్టపేలిక కట్టి చెవి చుట్టూ చుట్టుకుని ఉండేది. "అయ్యో! గంత పాడయింది. ఇంకోటి కొనుక్కోక పోయినవా?!" అని మేము అడిగితే.. "పైసల్ గావొద్దామ్మా?!" అనేది. మేము నిస్సహాయులం అయ్యేవాళ్లం. వాళ్లది చాలా చిన్న ఇల్లు. గోడలకు దేవుళ్ల పటాలూ, క్యాలెండర్లూ, దూలాలకు ఫొటోఫ్రేములూ వేళ్లాడుతూ ఉండేవి. అందులో ఒక ఫొటో మమ్మల్ని చాలా భయపెట్టేది. అది వాళ్ల పెద్ద కూతురిది. పక్కూరి సంబంధమే అని పెళ్లి చేస్తే.. వాళ్లు చిత్రహింసలు పెట్టేవాళ్లట. చివరికి ఆమె ఉరేసుకుని చనిపోయిందట. విషాదం ఏమిటంటే.. అప్పటివరకూ ఆమె ఒక్క ఫొటో కూడా దిగలేదట. శవ పంచనామా సమయంలో వచ్చిన ఫొటోగ్రాఫర్‌ను బతిమిలాడి.. కొన్ని డబ్బులిచ్చి ఆమెది ఒక ఫొటో తీయించి ఫ్రేమ్ కట్టించి పెట్టుకున్నారట. మెడలో ఉరితాడుతో, బయటికి పొడుచుకు వచ్చిన నాలుకతో.. భయంకరంగా ఉండేది.

ఆమె రెండో కూతురు కూడా చాలామంచిది. కానీ పెళ్లయినా వీళ్లింట్లోనే ఉండేది. కుట్టు మిషిన్ మహత్యమో ఏమో గానీ.. తరువాతి ఇద్దరు మగపిల్లల్నీ, ఇద్దరు ఆడపిల్లల్నీ బాగానే చదివించింది వరమ్మ. ఆడ పిల్లలిద్దరూ గవర్నమెంట్ టీచర్లయ్యారు. మగవాళ్లలో పెద్దాయన బొంబాయి వెళ్లి టైలర్ అయ్యాడు. అప్పట్లో బాంబే టైలర్స్ అంటే చాలా క్రేజ్ ఉండేది. ఓసారి మా నాన్న మా పుట్టిన రోజుల గౌన్ల కోసం అప్పుడే కొత్తగా వస్తున్న మంచి ప్రింటెడ్ సింథటిక్ బట్ట తెచ్చాడు. ఆ టైంలో ఈ బాంబే టైలర్ ఎందుకో వచ్చాడు. "నేను బ్రహ్మాండంగా కుడతా!" అని మా అమ్మను కన్విన్స్ చేసి తీసుకెళ్లాడు. మాకు ప్రతిరోజూ ఆ ఫ్రాకులు వేసుకున్నట్టు కలలే! పొద్దున లేవగానే వాళ్లింటికి పరిగెత్తడం.. "ఇవాళ శనివారం, నిన్న అమాశ.. కొత్తబట్టలు కుట్టొద్దు" అంటూ కారణాలు చెప్పి, అతడు పని మొదలుపెట్టకపోవడం.. చూసి నిరాశపడటం జరిగేది. చివరికి అక్క పుట్టినరోజు రేపనగా మొత్తానికి రెండు గౌన్లు కుట్టి తెచ్చాడు. అవి చూసి మేము నీరుగారి పోయాం. అక్క బాగా సన్నం, పొడవు. తనకేమో గౌను పొట్టిగా కుట్టి నడుమూ, చేతులూ కూడా కరెక్టుగా సరిపడేంతగా ఇంక ఏమాత్రం పెంచడానికి వీల్లేనట్టు కుట్టాడు. నేను కొంచెం బొద్దు. నాకు సరిపడేలాగానే కుట్టి.. చేతులు మాత్రం ఒకటి పొడవూ, ఒకటి పొట్టీ.. ఇలా కుట్టాడు. ఒకరిది ఒకరం ఎక్స్‌చేంజ్ చేసుకోలేని పరిస్థితి. మేము గునుస్తుంటే అమ్మ.. "పోనీలే! నేను సరిజేస్త తియ్యండి" అని మమ్మల్ని ఓదార్చింది. అమ్మ జాకెట్లు అమ్మే చేతితో కుట్టుకునేది. "ఇంతకూ బొంబాయిల నువ్ ఏం జేస్తవయ్యా?!" అని నాన్న అడిగితే.. "అక్కడ బట్టలు అందిస్త! మడుతబెడ్త. అయిన భీ రోజు జూస్త గద! మంచిగనే కుడ్త గనీ, గీడ మా అమ్మ మిషిని మంచిగలేదు" అన్నాడట. అట్లా అయ్యింది మా బొంబాయి టైలర్ పని.

# బెంగళూరుకు తొలి విజయం









చెన్నైని చెన్నైలో ఓడించాలని 17 ఏండ్లుగా సుదీర్ఘ పోరాటం చేస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కల ఎట్టకేలకు నెరవేరింది. ఐపీఎల్ మొదటి (2008) సీజన్ తర్వాత బెంగళూరు.. చెన్నై సూపర్ కింగ్స్‌ను చిదంబరం స్టేడియంలో తొలిసారి మట్టికరిపించింది.
చెన్నైని చెన్నైలో ఓడించాలని 17 ఏండ్లుగా సుదీర్ఘ పోరాటం చేస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కల ఎట్టకేలకు నెరవేరింది. ఐపీఎల్ మొదటి (2008) సీజన్ తర్వాత బెంగళూరు.. చెన్నై సూపర్ కింగ్స్‌ను చిదంబరం స్టేడియంలో తొలిసారి మట్టికరిపించింది.
శుక్రవారం చెపాక్ వేదికగా చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాట్‌తో ఆ తర్వాత బంతితో సమిష్టిగా రాణించిన ఆర్‌సీబీ.. ఈ సీజన్‌లో రెండో విజయాన్ని నమోదుచేసింది.
చెన్నై: ఐపీఎల్-18ను గెలుపుతో ఆరంభించిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) రెండో మ్యాచ్‌లోనూ అదరగొట్టింది. శుక్రవారం చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)తో జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు.. 50 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ.. 20 ఓవర్లలో 196/7 పరుగుల భారీ స్కోరు చేసింది. రజత్ పాటిదార్ (32 బంతుల్లో 51, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగగా ఫిల్ సాల్ట్ (16 బంతుల్లో 32, 5 ఫోర్లు, 1 సిక్స్) మెరుపులు మెరిపించాడు. భారీ ఛేదనలో చెన్నై.. బ్యాటింగ్ వైఫల్యంతో 20 ఓవర్లలో 146/8కే పరిమితమైంది. రచిన్ రవీంద్ర (41) ఒక్కడే ఫర్వాలేదనిపించాడు. రజత్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.
మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరుకు ఓపెనర్లు సాల్ట్, కోహ్లీ (30 బంతుల్లో 31, 2 ఫోర్లు, 1 సిక్స్) మెరుగైన ఆరంభమే అందించారు. సాల్ట్.. ఖలీల్ తొలి ఓవర్లోనే బ్యాక్ టు బ్యాక్ బౌండరీలతో ఖాతా తెరిచాడు. అశ్విన్ రెండో ఓవర్లో 6, 4, 4తో 16 పరుగులు పిండుకున్నాడు. అయితే ఐదో ఓవర్లో బౌలింగ్ మార్పుగా వచ్చిన నూర్.. చెన్నైకి తొలి బ్రేక్‌నిచ్చాడు. వికెట్ల వెనుక ధోనీ మరోమారు మాయ చేయడంతో సాల్ట్ స్టంపౌట్ అయ్యాడు. మూడో స్థానంలో వచ్చిన పడిక్కల్ (14 బంతుల్లో 27, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) ఉన్నంతసేపు మెరుపులు మెరిపించాడు. అయితే అశ్విన్ 8వ ఓవర్లో వేసిన ఆఫ్ బ్రేక్ బంతిని ఎక్స్‌ట్రా కవర్స్ మీదుగా ఆడబోయిన పడిక్కల్.. గైక్వాడ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. రెండో స్పెల్‌లో బంతినందుకున్న నూర్.. 13వ ఓవర్లో రెండో బంతికి కోహ్లీని ఔట్ చేశాడు. పడిక్కల్ స్థానంలో వచ్చిన సారథి పాటిదార్ మరోసారి ఆర్‌సీబీ ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. సీఎస్‌కే ఫీల్డర్లు మూడు క్యాచ్‌లు నేలపాలు చేయడంతో బతికిపోయిన అతడు.. లివింగ్‌స్టన్ (10), జితేశ్ (12) విఫలమైనా అతడు బెంగళూరు స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. రజత్ ఔట్ అయినా ఆఖర్లో టిమ్ డేవిడ్.. కరన్ వేసిన చివరి ఓవర్లో హ్యాట్రిక్ సిక్సర్లు బాదాడు.
బెంగళూరు ఇన్నింగ్స్‌కు పూర్తి విరుద్ధంగా చెనై బ్యాటింగ్ సాగింది. హెజిల్‌వుడ్ రెండో ఓవర్లో రాహుల్ త్రిపాఠి (5)తో పాటు కెప్టెన్ రుతురాజ్‌ను డకౌట్ చేశాడు. భువీ వేసిన ఐదో ఓవర్లో హుడా (4).. జితేశ్ క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు. పవర్ ప్లే ముగిసేసరికి చెన్నై స్కోరు 30/3. స్పిన్నర్ల రాకతో చెన్నై పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టైంది. క్రీజులో రచిన్, దూబే ఉన్నప్పటికీ 12 ఓవర్లకు ఆ జట్టు స్కోరు 75/4గానే ఉంది. ఇక 13వ ఓవర్లో యశ్ దయాల్.. తొలి బంతికి రచిన్‌ను, ఐదో బంతికి దూబేను క్లీన్‌బౌల్డ్ చేయడంతో చెన్నై ఆశలు ఆవిరయ్యాయి. ఆఖర్లో ధోనీ (15 బంతుల్లో 26 నాటౌట్, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) క్రీజులోకి వచ్చి మెరుపులు మెరిపించడమొక్కటే చెన్నై అభిమానులకు ఊరట!

సంక్షిప్త స్కోర్లు
బెంగళూరు 20 ఓవర్లలో 196/7 (రజత్ 51, సాల్ట్ 32, నూర్ 3/36, పతిరాన 2/36)బీ
చెన్నై: 20 ఓవర్లలో 146/8 (రచిన్ 41, ధోనీ 30 నాటౌట్, హేజిల్‌వుడ్ 3/21, దయాల్

## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| బెంగళూరు | 2 | 2 | 0 | 4 | 2.13 |
| లక్నో | 2 | 1 | 1 | 2 | 0.96 |
| పంజాబ్ | 1 | 1 | 0 | 2 | 0.55 |
| చెన్నై | 2 | 1 | 1 | 2 | 0.49 |
| ఢిల్లీ | 1 | 1 | 0 | 2 | 0.37 |
| హైదరాబాద్ | 2 | 1 | 1 | 2 | -0.12 |
| కోల్‌కతా | 2 | 1 | 1 | 2 | -0.30 |
| ముంబై | 1 | 0 | 1 | 0 | -0.49 |
| గుజరాత్ | 1 | 0 | 1 | 0 | -0.55 |
| రాజస్థాన్ | 2 | 0 | 2 | 0 | -1.88 |

నోట్: జ-జట్లు, మ్యా-మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

సత్యమేవ జయతే



# అనిర్వచనీయమైన అనుభూతిని పంచే

# పాపికొండల విహారయాత్ర మళ్లీ మొదలు: పూర్తి వివరాలివే!





అందమైన పాపికొండల మధ్య బోటు ప్రయాణం ఓ అనిర్వచనీయమైన అనుభూతిని మిగిలిస్తుంది. చుట్టూ ఎత్తయిన పర్వతాలు, మధ్యలో పరవళు తొక్కే గోదారిపై బోటులో షికారు చేయడం..జీవితాంతం గుర్తుండిపోయేలా చిరస్మరణీయమైన తీపి గుర్తులను అందిస్తుంది. తూర్పు కనుమల్లోని దట్టమైన అడవులతో నిండిన పాపికొండల మధ్య బోటు ప్రయాణం చేయడానికి ఉవ్విళ్లూరుతుంటారు ప్రకృతి ప్రేమికులు. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల మధ్య సుమారు 40 కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ పాపికొండల బోటు ప్రయాణాన్ని ఏపీ ప్రభుత్వం పునరుద్ధరించింది. రాజమహేంద్రవరం నుంచి రాజమహేంద్రవరం నుంచి పాపికొండల విహార యాత్ర మొదలవుతుంది. దేవిపట్నం మండలంలోని పోశమ్మగండి గుడి వరకు రోడ్డు మార్గంలో సాగుతుంది. అక్కడినుండి లాంచిల్లో పూడిపల్లి, సిరివాక, కొల్లూరు మీదుగా పేరంటాలపల్లి ఈశ్వరాలయం వరకు సాగుతుంది. ఈ యాత్రలో గోదావరి చాలా తక్కువ వెడల్పుతో ప్రవహిస్తుంటుంది. దేవీపట్నం మండలంలోని కచ్చులూరు వద్ద లాంచీ ప్రమాదానికి గురి కావడం, సుమారు 50 మందికి పైగా ప్రయాణకులు జలసమాధి కావడంతో దీన్ని నిలిపివేసింది ప్రభుత్వం. ఆ తరువాత కరోనా వైరస్ పరిస్థితులు తలెత్తడంతో దీని పునరుద్ధరణలో జాప్యం చోటు చేసుకుంది. ఏపీలో ముందస్తు ఎన్నికలు – తేల్చేసిన సజ్జల..!!

11 బోట్లు అందుబాటులో.. మొత్తంగా పాపికొండల విహార యాత్ర కోసం ఏపీ ప్రభుత్వం 11 బోట్లకు అనుమతి ఇచ్చింది. వాటిలో రెండు పర్యాటక సంస్థ ఆధీనంలో నడిచేవి. మిగిలిన తొమ్మిది లాంచీలను ప్రైవేటు ఆపరేటర్లు నడిపిస్తున్నారు. 2019లో సంభవించిన బోటు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం అనేక కట్టుదిట్టమైన చర్యలను చేపట్టింది. పర్యాటకులు వాటిని తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. లైఫ్ జాకెట్ ధరించాలి. కరోనా వైరస్ ప్రొటోకాల్స్‌ను పాటించాలి. ఇదివరకటి నిబంధనలతో పోల్చితే.. ఈ సారి అనేక మార్పులు చేశారు అధికారులు. గత అనుభవాల నేపథ్యంలో– ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అమరావతిపై హైకోర్టులో మరో ట్విస్ట్? జగన్ సర్కార్ ముందు కీలక ప్రశ్న..! టికెట్ ధర.. పాపికొండల విహార యాత్రకు అధికారులు 1,250 రూపాయలను టికెట్ ధరగా నిర్ధారించారు. ఒక్కో పర్యాటకుడి రానుపోను ఛార్జీలు, నివాసం, భోజన వసతిని ఇందులోనే వసూలు చేస్తారు. ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా టికెట్లను బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా టికెట్ బుకింగ్ సౌకర్యం ఏపీ పర్యాటక సంస్థకు చెందిన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.

ఈ వెబ్‌సైట్ అడ్రస్.. ఆఫ్‌లైన్ ద్వారా టికెట్లను పర్యాటక కేంద్రాల కౌంటర్ల ద్వారా కొనుగోలు చేయవచ్చు. తిరుమలలో అత్యాధునిక టెక్నాలజీతో పటిష్టమైన ఆక్టోపస్ పోలీసు దళం ! పైలెట్ బోటు ఏర్పాటు.. ఎప్పుడూ లేనివిధంగా ఈ సారి కొత్తగా పైలెట్ బోటును ఏర్పాటు చేశారు అధికారులు. పైలెట్ బోటు ముందుగా వెళ్తుంది. పర్యాటకుల లాంచీలు దాన్ని అనుసరించాల్సి ఉంటుంది. పర్యాటకుల రక్షణ కోసం అయిదు చోట్ల కంట్రోల్‌రూమ్‌లను అందుబాటుకి తీసుకొచ్చింది. రెవెన్యూ, పోలీసు, పర్యాటక, జలవనరుల శాఖ సిబ్బంది ఈ కంట్రోల్ రూమ్‌లల్లో అందుబాటులో ఉంటారు. వాటి పర్యవేక్షణ బాధ్యతను స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌కు అప్పగించారు.

పైలెట్ బోటులో.. పర్యాటకుల బోట్లకు చుక్కానిలా ఉండే పైలెట్ బోటులో గజ ఈతగాళ్లతో కూడిన రెస్క్యూ టీమ్ అందుబాటులో ఉంటుంది. ఏదైనా అనుకోని ప్రమాదం ఎదురైతే.. పర్యాటకులను తక్షణమే కాపాడటానికి అవసరమైన తాళ్లు, అదనపు లైఫ్ జాకెట్లు, ఆక్సిజన్ వంటివి అందుబాటులో ఉంటాయి. తొలుత ఈ రెస్క్యూ టీమ్‌తో కూడిన పైలెట్ బోటు బయలుదేరాలి. దాన్ని పర్యాటకుల బోట్లు అనుసరించాల్సి ఉంటుంది. చివరన ఎస్కార్ట్ బోటులో శాటిలైట్ ఫోన్ కూడా అందుబాటులో ఉంటుంది. పైలెట్, ఎస్కార్ట్ బోటు లేనిదే పర్యాటకుల లాంచీలను తీసుకెళ్లడం నిషేధం.

# నదిలో హైలెస్సో హైలెస్సా.. సోమశిల నుంచి

# శ్రీశైలం వరకు బోటు షికారు.. సూపర్ అంటే సూపర్..

**సోమశిలనుంచి శ్రీశైలం పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నదిఅందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు.సోమశిల పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నది అందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు .నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.**





నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.

శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల – శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల – శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.



శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.

పర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.దపర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.

సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది.సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది.7/ 9

సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి.

# పర్యాటకులూ! బ్యాక్ ప్యాక్ సర్దుకోండి.. సియాచిన్ గ్లేసియర్ పిలుస్తోంది!

సియాచిన్ గ్లేసియర్. పర్యాటకులు, పర్వాతారోహల స్వర్గధామం. ఎవరెస్ట్






శిఖరాన్ని అధిరోహించినా సరే.. సియాచిన్ గ్లేసియర్ అంచులను ముద్దాడాలని కలలు కంటుంటారు. ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధ భూమిగా దీన్ని పరిగణిస్తుంటారు. ఒకవైపు చైనా, మరోవైపు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) మధ్య ఉండే ఓ చిన్న ప్రదేశం ఇది. వ్యూహాత్మకంగా భారత సైన్యానికి అత్యంత కీలకమైనది కూడా. కార్గిల్ యుద్ధ సమయంలో సియాచన్ గ్లేసియర్ పాత్ర చాలా ఉంది. ఆకాశాన్నంటే హిమాలయ పర్వత పంక్తుల మధ్య ఉండే ఈ ప్రాంతంలో కొద్దిరోజుల కిందటే సుమారు 130 టన్నుల చెత్తను ఏరివేశారు జవాన్లు. ఎంత అందమైనదో..అంతే ప్రమాదకరమైనది.. ఎంత అందమైనదో.. అంతే ప్రమాదకరమైనది కూడా. ఎందుకంటే– తరచూ ఇక్కడ మంచు తుఫాన్లు సంభవిస్తుంటాయి. గంటకోసారి వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటుంటాయి. ఏదో మట్టి పెళ్లల తరహాలో మంచు చరియలు విరిగి పడుతుంటాయి. దీన్నే అవలాంచ్ అంటుంటారు. అలాంటి సియాచిన్ గ్లేసియర్.. పర్వతారోహకులు, సాహస యాత్రికులు, పర్యాటకులకు రారమ్మని పిలుస్తోంది. సియాచిన్ గ్లేసియర్ లో పర్యాటకులకు అనుమతి ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని కల్పించడానికి ఉద్దేశించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడం, ఆ రాష్ట్రాన్ని రెండుగా విభజించి కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించిన తరువాత.. అభివృద్ధిపై దృష్టి సారించింది కేంద్ర ప్రభుత్వం. పారిశ్రామికంగా, మౌలిక సదుపాయాల కల్పన పరంగా పెద్దగా సౌకర్యాలు లేని జమ్మూ కాశ్మీర్ కు పర్యాటక రంగం ఒక్కటే ప్రధాన ఆదాయ వనరు. అందుకే– ఆ రంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే.. సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించడానికి పర్యాటకులకు అనుమతి ఇచ్చిందని అంటున్నారు.ఆ ఘనత కేసీఆర్‌దే: సిరిసిల్లలో మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు లడక్ కు పర్యాటకుల తాకిడి.. సియాచిన్ గ్లేసియర్ ప్రాంతాన్ని పర్యాటకుల సందర్శన కోసం తెరవడం వల్ల లడక్ భారీగా లబ్ది పొందుతుంది. ఈ ప్రాంతానికి చేరుకోవాలంటే లడక్ గుండా రాకపోకలను సాగించాల్సి ఉంటుంది. ఫలితంగా– అక్కడ రోడ్లు, హొటళ్లు, పర్యాటక రంగానితో ముడిపడి ఉన్న మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి ఎత్తయిన కుమార్ పోస్ట్ వరకూ వెళ్లడానికి కేంద్రం ప్రభుత్వం పర్యాటకులకు అనుమతి ఇచ్చింది. ఎప్పటి నుంచో సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించాలని భావిస్తోన్న పర్యాటకులకు ఈ నిర్ణయం ఓ వరంలా మారింది. ఏపీలో ముందస్తు ఎన్నికలు – తేల్చేసిన సజ్జల..!! ఎంపిక చేసిన జర్నలిస్టులు, కొందరు కూలీలకు మాత్రమే ఇప్పటిదాకా ఛాన్స్ ఇప్పటిదాకా సియాచిన్ గ్లేసియర్ ను స్థానికులు కూడా సందర్శించలేదంటే ఆశ్చర్యం వేస్తుంది. లడక్ గానీ, చుట్టు పక్కల గ్రామాల వారు గానీ సియాచిన్ ప్రాంతాన్ని సందర్శించలేదు. కారణం– ఆర్మీ. రెండు వివాదాస్పద దేశాలతో సరిహద్దులను పంచుకుంటున్న ప్రాంతం కావడం వల్ల ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలో ఉంచుకుంది సైన్యం. సాధారణ ప్రజలకు కూడా ఇక్కడికి రాకపోకలు కల్పించే అవకాశం ఇవ్వలేదు. సైన్యానికి అవసరమైన సామాగ్రిని చేరవేయడానికి ఎంపిక చేసిన కొందరు కూలీలు, ఆర్మీ సన్నాహకాలను కవర్ చేయడానికి కొందరు జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఇక ఎవ్వరైనా సియాచిన్ ను సందర్శించడానికి అవకాశం ఏర్పడింది.